ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 13, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- IV నంబరు -- 4

శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 23

## THURSDAY, THE 13TH MARCH, 2008

12 L.A. XIII S. VOL-- IV No. - 4

23 - Phalgun, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పదమూడవ సమావేశము : ఇరవై రెండవరోజు)**

**గురువారము, మార్చి 13, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము

4. ప్రభుత్వ బిల్లు

2008, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాలపై పన్ను విధింపు (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

6. ప్రభుత్వ తీర్మానము

తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

7. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)(అనుబంధము -1)

-----------------

# సభాకార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

MR. SPEAKER : Adjournment Motions for the day :

1. Adjournment Motion given notice of by Dr. Nagam Janardhan Reddy garu and others regarding the alleged irregularities in construction of projects with huge amounts in the name of 'Jala Yagnam' leading to the benefits to the Contractors and not fulfilling the interests of the farmers is disallowed.

2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the discussion on Irrigation projects including leakage of Devadula project and also alleged corruption in Yellampalli project is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the alleged misappropriation of crores of rupees of public money in the construction of projects with the collusion of officers and contractors and also leakage of pipe lines of Devadula and Yellampalli projects is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi saab and others regarding demolition of Omer Farooq Masjid to make Runway for the International Airport at Shamshabad is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding the implementation of 3% reservations in education and employment and to increase budget and pensions to the disabled persons and also to take measures to stop the indefinite strike of the disabled persons is disallowed.

6. Adjournment Motion given notice of by Sri Komireedi Ramulu garu regarding the construction of reservoir at Dabba village to solve the drinking water problem in all villages of Metpally Constituency is disallowed.

7. Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah regarding the need to bring a legislation on comprehensive land reforms to provide protection and rights to poor people who are cultivating the land and also to provide employment and food security to them is disallowed.

గౌరవ సభ్యులకు ఒక చిన్న సూచన. మీరు ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ల గురించి గౌరవ ఫ్లోర్ లీడర్స్ ఒకసారి ఆలోచించండి. స్పెసిఫిక్‌గా కొన్ని ఆరోపణలపైన, సభ వాయిదా వేసి డిస్కస్ చేయాలని ఎడ్జర్నమెంట్ మోషన్స్ ఇచ్చారు. కాని ఒక్కసారి ఈ రోజు అజండా చూడండి. ఈ రోజు అజండాలో ఆ అంశంపై ప్రశ్న వుంది. దానిపై వివరంగా చర్చిద్దాము. ఇరిగేషన్ డిమాండ్స్ మూవ్ అయి వున్నాయి. మీరు ఆమోదిస్తేనే ప్రభుత్వానికి ఆ డబ్బు వస్తుంది.

ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అనేది ఈ సభలో ఈ రోజు చర్చించే అవకాశం లేనపుడు, ఇమ్మీడియట్ అక్కరెన్స్ – అంటే నిన్న కాని, మొన్న కాని జరిగిన సంఘటన అయి వుండి, అత్యంత ప్రాధాన్యత కలిగి వున్న సమస్యను గురించి ఇస్తారు.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఇది ఇంపార్టెంటే, నేను కాదనడంలేదు. దానిని చర్చించే స్కోప్ వుంది. అయితే ఏ విధంగా చర్చించాలి, ఎప్పుడు ప్రసంగించాలి అనేది ప్రశ్నోత్తరాల సమయం తరువాత చర్చిద్దాము.

( తిరిగి అంతరాయం )

మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. కిషన్‌రెడ్డి గారూ, వికలాంగుల సమస్య కూడా ఈ రోజు అజండాలో వుంది.

( తిరిగి అంతరాయం )

అది నా అజండా కాదు. మనం అంతా కూర్చుని చర్చించుకున్న తరువాత, మీ అందరి అభిప్రాయాలతో తయారు చేసిన అజండా. ఇందులో ఇరిగేషన్ వుంది, వికలాంగులకు సంబంధించిన ఇష్యూ వుంది, మైనారిటీ వెల్ఫేర్ వుంది.

( తిరిగి తీవ్ర అంతరాయం )

మీరు ఇచ్చిన ప్రతి ఒక్క ఎడ్జర్నమెంట్ మోషన్‌లో వున్న అంశాల గురించి ఈ రోజు ప్రశ్నోత్తరాల తరువాత చర్చించే అవకాశం వుంది.

*( ఈ దశలో దేవాదుల ఇరిగేషన్ ప్రాజక్టు గురించి పెద్ద పెద్ద ప్లకార్డులను తెలుగుదేశం సభ్యులు తమ స్థానాలలో నిలుచుని అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు )*

There has to be a level of tolerance. చిన్న చిన్న ప్లకార్డులు పోయి, 70 ఎంఎం సైజులో బ్యానర్ తీసుకువస్తే ఎట్లా ?

( తిరిగి అంతరాయం )

మీ డిస్‌ప్లెజర్‌ను, మీ నిరసనను చర్చల ద్వారా తెలుపవచ్చు కాని మీ యాక్షన్ ద్వారా కాదు. You show it through debate, through discussion and through disagreement. That is how you conclude on any issue. That is the way you register your displeasure. Kindly appreciate the suggestions what I am making and let the House move forward.

( ఈ దశలో ఎంఐఎం సభ్యులు వెల్‌లోకి వచ్చారు )

MR. SPEAKER : Owaisi Sab, Minorities Welfare is also there.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA) : Speaker Sir, yesterday the Hon'ble Minister for Minorities Welfare should have told about the reconstruction of Omer Farooq Masjid which was demolished to make Runway for the International Airport at Shamshabad.

MR. SPEAKER : Owaisi sab, Sufficient discussion has taken place on this issue yesterday. Minister has told that he will have a meeting with you. I will fix up the time with the Minister for that meeting. All the issues can be resolved in that meeting.

SRI AKBARUDDIN OWAISI: Sir, the Masjid has been totally demolished but nothing was said about its reconstruction. After the demolition of the Babri Masjid, the Congress had to remain out of power for nine years, but the Congress has not learnt a lesson.

MR. SPEAKER: Owaisi sab, yesterday the Hon'ble Minister while replying to an answer, told about a lot of incidents. Sometimes there occurs some difference in the words used by him. Hence he will have a meeting with you to sort out your issues.

SRI AKBARUDDIN OWAISI: Sir, let the Minister assure that the Masjid will be reconstructed at the same spot. He has not told anything about its reconstruction. What is the action proposed to be taken against those responsible for the demolition of the Masjid? The Minister should clarify whether the Government will reconstruct the Masjid at the same spot or not.

MR.SPEAKER: If you come on with such kind of things, then I will have to cut off the Television also. This is not good. These things cannot be allowed. మీకు మాట్లాడడానికి అవకాశం వుంది. Janardhan Reddy garu, I request the Hon'ble Members to please be seated. You can avail that option. Let the sanctity of the House be maintained. When you have a scope for discussion………

( ప్రతిపక్ష సభ్యులచే తిరిగి తీవ్ర అంతరాయం )

మీరు ఈ రోజే మాట్లాడడానికి అవకాశం వున్న తరువాత ఇంత ఆవేదన అవసరం లేదు. మీరు అజండా చూసుకుని హౌజ్‌కు రావాలి. మీరు వేసిన ప్రశ్న దానిపైనే వుంది. ఆ తరువాత ఇరిగేషన్ డిమాండ్స్ మూవ్ అయి వున్నాయి కాబట్టి వాటి మీద మీరు చర్చించవచ్చు. ఇరిగేషన్ చర్చ వద్దు కాని అల్లరి కావాలంటే కుదరదు. మీకు అవకాశం వచ్చినపుడు మీ నిరసనను తెలియజేయండి, ఇంకా ఏమి చెప్పాలనుకుంటున్నారో అది చెప్పండి.

(ఎఐఎంఐఎం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Owaisi sab, the Hon'ble Minister has given an assurance in the House that he will call a meeting with you.

SRI AKBARUDDIN OWAISI: Sir, let the Hon'ble Minister tell in the House that the Masjid will be reconstructed at the same place.

ఉ.8.40

MR. SPEAKER : Owaisi sab, you please listen to me for a minute. I am not going on the issue. Minister sab is going to give a reply today immediately after completion of the debate. You willget reply on the same issue. Minister has also assured that he will have a meeting with you.

SRI AKBARUDDIN OWAISI : Sir, let the Minister assure the House that the Masjid will be reconstructed. There ends the matter.

MR. SPEAKER : Hon'ble Members, please go back to your seats. Owaisi sab, on the matter, let me reiterate once again. There were lot of issues which had come up during that question. You wanted a specific thing. The Minister said he will convene a meeting on that aspect. If you want the matter to be raised in the House, you can speak today itself on the Minorities Welfare. All the matters such as Wakf etc. will come up therein. Minister will definitely reply on it.

SRI AKBARUDDIN OWAISI : Sir, let the Minister assure that Omer Farooq Masjid at the International Airport, Shamshabad, will be reconstructed. After the demolition of the Babri Masjid, the Congress had to remain out of power for nine long years. Today they are committing the same mistake. Is this a secular government or a communal one?

MR. SPEAKER : Owaisi sab, when there was pandemonium in the House, the Minister might have said a few words having a different meaning. Definitely, the Minister will call a meeting.

The House is adjourned for 15 minutes.
(The House then adjourned at 8.43 am for 15 minutes)

(The House reassembled at 9.07 A.M. after short break )

(The Hon'ble Speaker in the Chair)

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, let the Minister give an assurance that the demolished Masjid would be reconstructed at its original place. It is almost four years. Let him tell about its reconstruction. Minister has said that the Masjid was demolished. Now let him tell that it would be rebuilt. After the demolition of the Babri Masjid, now why this incident has taken place?

(INTERRUPTIONS)

MR.SPEAKER: Mr.Pasha Quadri, you lease go back to your seat. All of you, please be seated. Minister Sab, you have already told that you will have a meeting. Would you like to add something?

SRI MOHD. ALI SHABBIR: Speaker Sir, yesterday, you have instructed me about the possible communication regarding wakf properties. Already a meeting was convened with the Revenue Minister wherein both the stands of Wakf Board and Revenue were discussed.

جناب محمد علی شبیر: اسپیکر صاحب! کل تلگودیشم پارٹی والوں نے اوقافی جائیدادوں کے تحفظ کے سلسلہ میں بات کی۔ ہم نے کہا کہ ہم نے صرف ایک ہی اوقافی جائیداد کو اوپن آکشن میں دیا ہے، باقی چار ہزار ایکڑ جس میں ایرپورٹ۔۔۔

جناب اکبرالدین اویسی: مسجد کی دوبارہ اسی مقام پر تعمیر کے بارے میں کہیے۔

جناب اسپیکر صاحب: اویسی صاحب! اس کے بارے میں منسٹر صاحب ایک میٹنگ بلائیں گے۔

جناب محمد علی شبیر: اسپیکر صاحب! ہماری حکومت یہ چاہتی ہے کہ جس طرح سے بیگم پیٹ ایرپورٹ پر ایک خوبصورت مسجد ہے، اسی طریقہ سے شمس آباد ایرپورٹ پر بھی ایک بہترین، عالی شان مسجد ہو، اور اس مسجد کو بنانے سے پہلے ہم چاہتے ہیں کہ علماء کرام اور مشائخین حضرات کی رائے اور مشورہ کے بعد وہاں پر ایک خوبصورت، عالی شان مسجد بنائی جائے گی۔

جناب اکبرالدین اویسی: مسجد عمر فاروق جو شہید کی گئی، اس کی اسی مقام پر دوبارہ تعمیر کے بارے میں بولئے۔

جناب محمد علی شبیر: میں اسی مسجد کے بارے میں بول رہا ہوں۔ اس مسجد کو وہاں پر تعمیر کیا جائے گا۔ دوسرے یہ کہ شمس آباد ایرپورٹ پر حج ٹرمنل کے لئے بھی حکومتِ ہند اور ایرپورٹ اتھارٹی نے accept کر لیا ہے، اس کو بھی ہم بنانے کا پورا تیقن دے رہے ہیں۔

جناب اکبرلدین اویسی: اسپیکر صاحب! منسٹر صاحب مسجد دوبارہ اسی مقام پر تعمیر کرنے کا تیقن نہیں دے رہے ہیں۔

جناب محمد شبیر علی: مسجد تعمیر کی جائے گی۔ علماء اور مشائخین سے مشورہ کے بعد وہاں پر ایک عالی شان، خوبصورت مسجد بنائی جائے گی۔

MR.SPEAKER: Question No. 181(8835) has been postponed at the request of the Member.

ఉ. 9.10

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, Minister is saying that a grand mosque would be constructed. I want to know whether the demolished Masjid would be reconstructed at its original place or not? Let him tell about the demolished Masjid.

MR.SPEAKER: Owaisi sab, Minister has already told about what you intend. Please co-operate. That's enough.

SRI AKBARUDDIN OWAISI: Sir, if a new Masjid is proposed to be constructed at some other place, Government expenditure is not required. We can construct it with our own expenditure.

MR.SPEAKER: Owaisi Sab, what you intended, Minister has told about it. That's enough.

SRI AKBARUDDIN OWAISI: Sir, the Masjid was demolished. What has the Minister told about it? Let him assure that it would be reconstructed at the same place.

MR.SPEAKER: That's what the Minister has said. Minister sab, what has you told?

SRI AKBARUDDIN OWAISI: Sir, let the Minister tell about the demolished Masjid.

MR.SPEAKER: Owaisi Sab, you kindly go by the spirit of what the Minister is saying.

جناب محمد علی شبیر: اسپیکر صاحب! آپ سب جانتے ہیں کہ یکم فبروری 2004ء کو کانگریس کی سرکارنہیں تھی بلکہ تلگودیشم پارٹی کی سرکار تھی۔ اس دور کے اندر -/92,000 روپئے کا چیک ایرپورٹ اتھارٹی نے دیا، یہ سب کومعلوم ہے۔ لیکن اب اس مسجد کے بارے میں،تلگودیشم کے period میں ووٹ بھی تلگودیشم کا تھا،سرکار بھی تلگودیشم کی تھی،اس وقت یہ معاملہ ہوا۔ لیکن اب حکومت یہ چاہتی ہے کہ علماء کرام اور مشائخین سے مل کر وہاں ایک عالی شان،خوبصورت مسجد دوبارہ بنائی جائے گی۔

جناب اکبرالدین اویسی: دوبارہ تعمیر کرتے بولو۔ اسپیکر صاحب! منسٹر صاحب سیدھی بات نہیں کررہے ہیں۔ جو مسجد شہید کی گئی،اسی سابقہ مقام پر اس کو دوبارہ تعمیر کرتے بولو۔

جناب اسپیکر: اویسی صاحب! آپ سنئے۔ منسٹر صاحب! آپ بتائیے۔

جناب اکبرلدین اویسی: سابقہ مقام پر دوبارہ تعمیر کریں گے،اتنی بات بول دیجئے۔

جناب اسپیکر صاحب: منسٹر صاحب! آپ پھر ایک بار کچھ کہنا چاہیں گے؟ آپ لوگ ایک منٹ خاموش بیٹھے تو بتائیں گے منسٹر صاحب۔ معزز ممبرس! پہلے آپ اپنی سیٹ پر چلے جائیے۔ You please go back to your seats. آپ کی سیٹ پر جائیے۔ منسٹر صاحب کو کہنے دیجئے۔ Yes Minister garu, anything else to add?

جناب محمد علی شبیر: اسپیکر صاحب! میں نے بالکل صاف صاف الفاظ میں کہا کہ علماء کرام سے،مشائخین سے،وہاں پر ان کے رائے و مشورہ کی بنیاد پر،اس کے بعد،ایک عالیشان،اچھی،بہترین مسجد۔۔۔دوبارہ کہنے کے لئے بول رہے ہیں۔۔۔دوبارہ،چوبارہ ہم کو کوئی اعتراض نہیں ہے،لیکن جو غلطی تلگودیشم کی حکومت میں انہوں نے کی تھی،ہم مسجد تعمیر کریں گے۔

جناب اکبرالدین اویسی: سابقہ مقام پر دوبارہ تعمیر کریں گے بولئے۔

جناب اسپیکر صاحب: Keshav garu, what is that you want to say?

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! مائک ہم کو بھی دیجئے۔ آپ ہم کو مائک بھی نہیں دیتے۔

శ్రీ పి. కేశవ్ ః  అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ,  అదేదో తప్పు తెలుగుదేశం పార్టీ పీరియడ్‌లో జరిగిందని అంటున్నారు.   భూమి తెలుగుదేశం పార్టీ పీరియడ్‌లో ఇస్తే , వీళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్ పనులు చేపట్టి, వాళ్ల అనుచరులు సబ్‌కాంట్రాక్టులు చేస్తూ కూలగొడితే దాన్ని తెలుగుదేశం పార్టీ పీరియడ్‌లో చేసినట్లుగా మాట్లాడుతున్నారు.   దీనికి మంత్రిగారు క్షమాపణలు చెప్పాలి సార్.

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! منسٹر صاحب نے اسی مقام پر مسجد کی دوبارہ تعمیر کی بات ہی نہیں کی۔

جناب اسپیکر صاحب: آپ سنئے منسٹر صاحب نے کیا بتایا؟

جناب اکبرالدین اویسی: منسٹر صاحب نے وہ زمانے میں تلگودیشم والوں نے کیا کیا، یہ زمانے میں کانگریس نے کیا کیا، صرف اتنا ہی بتایا۔ سابقہ مقام پر دوبارہ مسجد تعمیر کرنے کا تیقن ہی نہیں دیا۔ کسی اور مقام پر کوئی نئی مسجد ہم بھی بنا سکتے ہیں، حکومت کو بنا کر دینے کی کیا ضرورت ہے؟ جس مقام پر مسجد شہید کی گئی، اس مقام پر دوبارہ تعمیر کی بات کیجئے۔

جناب اسپیکر صاحب: آپ لوگ منسٹر صاحب کی بات نہیں سمجھے؟ آپ سمجھ گئے، لیکن پھر بھی نہیں سمجھے ویسا کریں تو میں کیا سمجھاؤں؟
What he has said? He said that it would be built.

جناب اکبرالدین اویسی: جو مسجد شہید ہوئی، اس مقام پر اس کو دوبارہ بنا رہے ہیں، بول دیجئے۔

جناب اسپیکر صاحب: غفور صاحب! کیا آپ نہیں سمجھے منسٹر صاحب کی بات؟

جناب ایم اے غفور: میں اچھی طرح سمجھ گیا صاحب۔ ہم لوگ کہہ رہے ہیں کہ جہاں وہ مسجد شہید کی گئی ہے، وہاں اس کو دوبارہ تعمیر کریں۔

جناب اسپیکر صاحب: منسٹر صاحب! ایک sentence میں بول دیجئے۔ آپ لوگ خاموش سنئے۔ پہلے ایک بات سنئے۔ منسٹر صاحب! Please, I have to close the matter.

جناب محمد علی شبیر: اسپیکر صاحب! آپ کا حکم ہے، میں already بتا چکا ہوں کہ علماءکرام اور مشائخین سے، مسجد تعمیر کے بارے میں انہوں نے کہا کہ دوبارہ بناؤ، تو بیشک اگر وہاں پر جو مسجد کے بارے میں کہہ رہے ہیں دوبارہ بنانے کے لئے، ان کے مشورے کے بنیاد پر ،ان سے صلاح لے کر ایک اچھی خوبصورت، عالیشان مسجد دوبارہ بنائیں گے۔ ہوگیا؟

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## అరకు, పాడేరు వద్ద అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు

ప్రశ్న నెం.182(9377)

సర్వశ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), జి. శ్రీనివాసరావు (చోడవరం) సిహెచ్. బాబు రమేష్,(ఎల్లవరం) కె. సుబ్బారాయుడు (నర్సాపూర్), కె. మోహన్‌రావు (పాతపట్నం), దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ), జి. దేముడు(చింతపల్లి), చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి), పి. వెంకటరెడ్డి (మునుగోడు), ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ) – గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) విశాఖపట్నం జిల్లా ప్రకటిత ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరులలో అల్యూమినియం కంపెనీని స్థాపించేందుకు ప్రైవేటు రంగంలో జిందాల్ కంపెనీకి, రస్ ఆల్‌ఖైమా అనే దుబాయి కంపెనీకి అనుమతిని ఇచ్చారనే విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఖనిజ సంపద పోవడమే గాకుండా, గిరిజన హక్కు ఉల్లంఘన కుడా జరుగుతున్నదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) ప్రైవేటు రంగం క్రింద సదరు కంపెనీని స్థాపించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకుంటుందా? సదరు కంపెనీని ప్రభుత్వ రంగంలో స్థాపించడం వల్ల గిరిజనుల ప్రయోజనాలను కాపాడే విషయాన్ని పరిశీలిస్తుందా?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి( శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి )ః**

అ) లేదండీ

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి . కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః సార్, వికలాంగులైన మనుష్యులు చనిపోతున్నారు. పరిస్థితి అర్థం చేసుకోవాలి సార్.

మిస్టర్ స్పీకర్ ః ఈరోజు రిప్లై ఉంటుంది. ప్రశ్నోత్తరాల తర్వాత అదే అంశంపై చర్చ వుంది. బయట పరిస్థితి కాదు, లోపలి పరిస్థితి కూడా చెప్పాను. ఈరోజు ప్రశ్నోత్తరాల తర్వాత వికలాంగుల సంక్షేమం, వారి సమస్యలపై సభలో మాట్లాడే అవకాశం వుంది, అప్పుడు మీరు మాట్లాడండి. దయచేసి కూర్చోండి. బయటి పరిస్థితి కాదు, ఇక్కడి పరిస్థితి కూడా ఏమి చేయాలో ఆలోచించాలి కదా ! బయట జరిగే విషయానికి సంబంధించి మీరు ఇక్కడ ప్రస్తావించడానికి మీకు అవకాశం కల్పిస్తున్నాను. ప్రశ్నోత్తరాల తర్వాత టేకప్ చేయబోతున్నాం, దయచేసి కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః మంత్రిగారిని ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి సార్.

MR. SPEAKER : Kishan Reddy garu, if you take suggestions from the Chair seriously, I can keep talking. నేను చెప్పేది చెబుతుంటాను, మీరు చేసేది చేస్తామంటే it doesn't make any sense. మీకు మాట్లాడే అవకాశం ఉంటుంది. మీరు మాట్లాడండి, మీ అనుమతితోటే బడ్జెటు పాస్ అవుతుంది.

MR. SPEAKER : By 10.00 a.m., I am closing Question Hour and taking up Demands. బాగా మాట్లాడాలని అంటున్నారు కదా, పూర్తి అవకాశం ఇస్తున్నాను మాట్లాడండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి : పది గంటలకే క్లోజ్ చేస్తామంటే ఎలా సార్, కనీసం జీరో అవరైనా టేకప్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : మీరు రోజూ వాయిదా తీర్మానాలు ఇస్తున్నారు కదా, పది గంటల నుంచి ఎంత చర్చి స్తారో చర్చించండి, పూర్తి సమయం ఉంటుంది, మాట్లాడండి. Please, co-operate.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. కారణమేమంటే, ఏజన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనుల తాలూకు హక్కుల ఉల్లంఘనపై ప్రశ్న వేయడం జరిగింది. అలాగే మైదాన ప్రాంతంలో వున్న పేద రైతుల తాలూకు భూములను సేకరించడం జరిగింది. ఆ విషయంపై కూడా నేను ప్రశ్న వేయడం జరిగింది. మంత్రిగారు సరైన సమాధానం చెబుతారని ఆశించాను. కాని వారి సమాధానంలో లేదండీ, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పారు. మంత్రిగారిని ఈ సందర్భంగా అడుగుతున్నాను, ఈ హౌస్‌లోనైనా సరే ఈ ఒప్పందాల గురించి చెప్పాలి, ఆ ప్రైవేటు వ్యక్తులెవరు, ఆ కంపెనీలు ఏమిటి? ఈ ఒప్పందాల గురించి చెప్పవలసిన అవసరం ఎంతైనా వుంది. మాజిల్లా మంత్రి కొణతాల రామకృష్ణగారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ' సర్వే నిజమే, ఇక్కడ అల్యూమినియం ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సర్వే జరుగు తోందని' వారు స్టేట్‌మెంటు ఇవ్వడం జరిగింది. అదే విధంగా 'బాక్సైట్ ఒప్పందం కూడా నిజమే, రైతులకు అన్యాయం జరగనీయం ' అని కూడా కొణతాల రామకృష్ణ గారు చెప్పారు. ఇండస్ట్రీస్ సెక్రటరీ లక్ష్మీగారు విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు లెటర్ రాస్తూ – ఆల్‌ఖైమా ఇండస్ట్రీ కోసం భూములను సేకరించడం కోసం ముఖ్యమంత్రిగారి సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది, అందుచేత ఆ 14 గ్రామాలలో రిజిస్ట్రే షన్స్ ఆపుజేయండని ఆమె స్వయంగా లెటర్ రాసి జాయింట్ కలెక్టర్‌కు పంపించారు. భూములు కోల్పోయిన రైతులకు చెక్కులు ఇస్తున్న సందర్భంలో , చాలా అన్యాయం జరిగిందని చెప్పి సిపిఐ, సిపియం కార్యకర్తలు అడ్డు పడితే, వారి మీద దౌర్జన్యం చేయడమే కాకుండా జైళ్లలో పెడుతున్నారు. ఇంత కార్యక్రమం జరుగుతుంటే ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అని మంత్రిగారు ఏవిధంగా సమాధానం చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

ఏజన్సీ ప్రాంతంలో బాక్సైట్ త్రవ్వకం కోసం జిందాల్ కంపెనీతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం వాస్త వమా కాదా? గిరిజన సంఘాలకుగానీ, గిరిజన నాయకులకు గానీ, గిరిజనులకు గానీ, గిరిజన ఎంఎల్ఏలకు గానీ తెలియకుండా, వారి అంగీకారం తీసుకోకుండా ఇక్కడ జిందాల్ కంపెనీతో ఒప్పందం చేసుకోవడం వాస్తవం కాదా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. బాక్సైట్ త్రవ్వకాల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన ఫారెస్ట్ క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వచ్చాయా లేదా? వాటి వివరాలు కూడా సభకు తెలి యజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మరొక ముఖ్యమైన విషయమేమంటే, ట్రైబల్ ఎమ్మెల్యేలు ఎవ రైతే ఉన్నారో వారందరూ సభ్యులుగా రాజ్యాంగపరంగా స్టేటులో ఒక ట్రైబల్ అడ్వయిజరీ బోర్డు ఉంటుంది.

ఉ. 9.20

అది రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కు. ఆ ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో ఒక అంగీకారానికి వచ్చినతరువాత బాక్సైట్ తవ్వకాలు మొదలు పెట్టాలి. ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో ఈ విషయాన్ని చర్చించాలి. ఆ కమిటిలో వాళ్ల అంగీకారం తెలియజేశారా? ఈ బాక్సైట్ ద్వారా వచ్చే ఖనిజాన్ని శుద్ధి చెయ్యడం కోసం నా నర్సీపట్నం నియోజకవర్గంలో రెండు వేల ఎకరాల భూమిని రైతుల దగ్గర నుండి తీసుకున్న విషయం వాస్తవమా కదా? వాళ్లు చిన్న కారు, సన్నకారు రైతులు. వాళ్లు భూమి ఇవ్వడానికి అంగీకారం తెలియజేశారా? ఏ కంపెనీ వారితో మీరు ఒప్పందం కుదుర్చుకున్నారు, ఆ కంపెనీ ఎవరిదో వాళ్ల పేర్లు తెలియజేయవలసిన అవసరం ఉంది. ఏ.పి.యం.డి.సి ద్వారా తవ్వకాలు స్టార్ట్ చేస్తామని చెప్పారు. తవ్వినటువంటి ఖనిజాన్ని జిందాల్ కంపెనీకి ఇస్తామని ప్రభుత్వం యం.ఓ.యులో సైన్ చేసింది. ఏ.పి.యం.డి.సి తాలుకా వాటా ఎంత? ఏ బేసిస్ మీద వాటాలు ఫిక్స్ చేశారు? ఆ ఒప్పందాల పత్రాలు సభ ముందు పెట్టవలసిన అవసరం ఉంది. మీరు ఓపెన్ టెండర్ కాల్ ఫర్ చేశారా? ఓపెన్ టెండర్ కాల్ ఫర్ చెయ్యకుండా యం.ఓ.యు కుదుర్చుకోవడంలో ప్రభుత్వానికి ఉన్న ఇంట్రస్ట్ ఏమిటో తెలియజెయ్యాలని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (చింతపల్లి): అధ్యక్షా, బాక్సైట్ తవ్వకాల గురించి విశాఖపట్నంలోని మూడు ఏజెన్సీ గ్రామాల గిరిజనులను కంపెనీ వారు ఖాళీ చేయించారు. అడవిని నమ్ముకున్న గిరిజనులను అక్కడి నుండి ఖాళీ చేయించారు. ప్రభుత్వం జిందాల్ కంపెనీతో అక్రమంగా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ బాక్సైట్ తవ్వకాలు మాకొద్దని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాళ్లందరినీ ఖాళీ చేయించడానికి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తుంది. రాజీవ్ గాంధి గారు మొన్న ఒరిస్సా వెళ్లినప్పుడు గిరిజనులకు బాసటగా నేనున్నానని చెప్పారు. ఇక్కడ ప్రభుత్వం ఏమో గిరిజనుల నడ్డి విరుస్తుంది.

శ్రీమతి పి. సబిత: అధ్యక్షా, సభ్యులు " విశాఖపట్టణం జిల్లాలో నోటిఫైడు ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరులలో అల్యూమినియం కంపెనీని ఏర్పాటు చేయడానికి ప్రైవేటు రంగానికి చెందిన కంపెనీలకు అనుమతి మంజూరు చేసిన విషయం వాస్తవమేనా " అని అడిగారు, దానికి లేదు అని చెప్పాను. అలాగే ఖనిజ సంపద తరలిపోవడమే కాకుండా గిరిజనుల హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్న విషయం కూడా వాస్తమేనా అని అడిగారు, అది వాస్తవం కాదని చెప్పాను. క్వశ్చన్ కి కరెక్ట్‌గా ఆన్సర్ చెప్పాను. గౌరవసభ్యులు ప్రశ్న ఒకటి వేశారు, ఇక్కడ ఇంకొకటి అడుగుతున్నారు. గిరిజన చట్టాలకు లోబడే ఈ ప్రభుత్వం బాక్సైట్ మైనింగ్ చేస్తుంది. ఈ ప్రాంతం అంతా నోటిఫైడ్ ట్రైబల్ ఉన్నందున ఏ.పి. ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్ట్ 1959ని అనుసరించి గిరిజనులకు, ప్రభుత్వ రంగ సంస్థలకు మైనింగ్ లీజ్‌కి ఇచ్చే అవకాశం ఉంది. గిరిజనుల హక్కులను కాపాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టం తెచ్చింది. ఈ చట్టన్ని అనుసరంచి మైనింగ్ కేటాయింపులలో గిరిజన ప్రాంతాలలో గిరిజనేతరులకు మంజూరు చెయ్యకూడదని చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని గుర్తుపెట్టుకొని ఏ.పి.యం.డి.సికి అలాట్ చెయ్యడం జరిగింది. ఏ కంపెనీలతో ఒప్పందాలు, ఎక్కడెక్కడ, ఏ విధంగా కుదుర్చుకున్నారని సభ్యులు అడిగారు. దాదాపు 4740 ఎకరాల విస్తీర్ణంతో ....... విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలోని ప్రాంతాలలో ఏ.పి.యం.డి.సి 20 దరఖాస్తులు పెట్టడం జరిగింది. దానిని అనుసరించి, ఏ.పి. యం.డి.సికి మైనింగ్ లీజును అలాట్ చెయ్యడం జరిగింది.

అధ్యక్షా, ఏ.పి. యం.డి.సి రెండు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. జిందాల్ సౌత్ వెస్ట్ హోల్డింగ్ కంపెని ఒకటి. రస్ అల్ ఖైమా మరొకటి. మూడవది నాల్కో. ఈ మూడు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. మైనింగ్ లీజు మాత్రం ఏ.పి.యం.డి.సి సంస్థ పేరు మీదే ఉంటుంది. మైనింగ్ చేసేది కూడా ఏ.పి.యం.డి.సి సంస్థే! ఈ కంపెనీలతో ఒప్పందం చేసుకుంటున్నట్లు చాలా క్లియర్‌గా చెప్పాము. మైనింగ్ ఏ.పి.యం.డి.సినే చేస్తుంది, మినరల్ మాత్రం ఈ కంపెనీలకు సరఫరా చేస్తామని ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. వీళ్లు ఏదైతే ప్లాంట్ ఏర్పాటు చెయ్యాలనుకున్నారో అదీ మైదాన ప్రాంతంలోనే ఏర్పాటు చెయ్యాలని ఒప్పందం పెట్టుకోవడం జరిగింది. పరిశ్రమలు నెలకొల్పు ప్రాంతం పేరు అధ్యక్షా. మైనింగ్ లీజు పేరు. విజనయనగరం జిల్లాలో ఎస్. కోట మండలం, బొడ్డవారి పాలెం, ముసిడిపల్లె, చినగండిపల్లి గ్రామాలలో దాదాపు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు జిందాల్ కంపెనీ వారికి ఇవ్వడం జరిగింది. ఇది కాక, 200 ఎకరాల పట్టా భూమిని రైతులను ఒప్పించి వారి అంగీకారంతో తీసుకోవడం జరిగింది.

అధ్యక్షా, ముఖ్యంగా ఈ వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములలో ఎవరైతే వ్యవసాయం చేసుకుంటున్నారో, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ క్రింద, భూములు కోల్పోయిన వారికి ఉద్యోగం ఇప్పించేటట్లు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అదే కాకుండా, భూముల హక్కులు పొందిన నాటి నుండి ఉద్యోగం ఇచ్చే గ్యాప్ పీరియడ్‌లో కనీస వేతనం ఇవ్వడానికి కూడా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎప్పుడైతే భూములు తీసుకుంటారో అప్పటి నుండి కంపెనీ ఏర్పాటు చేసే వరకూ, వాళ్లకు ఉద్యోగం ఇచ్చే ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇళ్లు కట్టించడం, ఇళ్లు తీసుకోని వారికి ఒక లక్షా యాభై వేల రూపాయల అమౌంట్, ఉద్యోగం అక్కరలేదు అన్న వారికి మూడు లక్షల రూపాయల రొక్కం రూపంలో ఇస్తున్నారు. కంపెనీ తరపున అసైన్డ్ ల్యాండ్స్ పోగొట్టుకున్న వారికి, ఎకరానికి రెండు లక్షల రూపాయలు కంపెనీలో షేర్స్ ఇస్తున్నారు, అది కాకుండా కాంపెన్సేషన్ నిమిత్తం రెండు లక్షల అయిదు వందల రూపాయలు నగదుగా ఇస్తున్నారు. ఇది జిందాల్ వాళ్లు, వాళ్ల కంపెనీ ఏర్పాటు చేసుకునే దగ్గర, అక్కడ ల్యాండ్ పోతున్న వారికి ఇస్తున్న ప్యాకేజ్. ఇది కాకుండా రెండవ సంస్థ ఏదైతే ఉందో, వాళ్లు మాకు ల్యాండ్ కావాలని అన్నారు. ల్యాండ్ అక్విజిషన్ చేసే అవకాశం మాకు లేదు కాబట్టి ఏ.పి.ఐ.ఐ.సి కి అప్లై చేసుకోమని చెప్పడం జరిగింది. వాళ్లు ఏ.పి.ఐ.ఐ.సికి అప్లై చేసుకున్నట్లు మా దృష్టిలో ఉంది, అక్కడ కంపెనీ ఏర్పాటు చేయడానికి. ఏ.పి.ఐ.ఐ.సి అక్వైర్ చేస్తుందో, జి. కొండూరు, రాచపల్లి, బీమబోయినపల్లి గ్రామాలలో ఇండస్ట్రియల్ పార్క్ గురించి ల్యాండ్ అక్వైర్ చేస్తున్నారు. ఆ ఏరియాలో మాకు, అల్యూమినియం కంపెనీ పెట్టుకోడానికి ల్యాండ్ కావాలని వీళ్లు ఏ.పి.ఐ.ఐ.సికి దరఖాస్తు పెట్టారు. మూడవది నాల్కో. దాదాపు ఒకొక్క కంపెనీ తొమ్మిది వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతున్నారు. ఈ మూడు కంపెనీలు 27 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో మూడు ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నారు. దీని వల్ల ఇరవై వేల మందికి ఉపాధి కలగడానికి అవకాశం ఉంది. దీంట్లో చాలా క్లియర్‌గా ఉంది. గిరిజనుల చట్టాలకు అనుకూలంగా, గిరిజనులకు నష్టం వాటిల్లకుండా, ఆ చట్టాన్ని గౌరవిస్తూ, సమతా జడ్జిమెంట్ ఏదైతే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందో దానికి అనుకూలంగా మైనింగ్ లీజ్ ఏ.పి.యం.డి.సినే చేస్తుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.30

శ్రీ జి.దేముడుః అధ్యక్షా, ప్రశ్న రాసేటపుడు మేం జాగ్రత్తగానే రాశాం. ట్రాన్స్‌లేషన్ సమయంలో ఏమి జరిగిందో తెలియదు. బాక్సైట్ ఖనిజం ఉన్న ప్రాంతం నా నియోజకవర్గంలో ఉంది. ఆ ఖనిజాన్ని వెలికితీయడంవల్ల విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లోని దాదాపు 24 నదులు కనుమరుగైపోయే

ప్రమాదముందని వాతావరణ శాస్త్రవేత్తలు చెప్పిన మాట వాస్తవమా? కాదా? ఏజెన్సీ ప్రాంతంలోని బాక్సైట్ ఖనిజాన్ని కేవలం ప్రైవేట్ కంపెనీలకు ప్రయోజనం చేకూర్చడానికి వెలికి తీస్తున్నారు. కోరాపుట్‌లో, సీలేరులో ప్రభుత్వం డ్యాంలు కూడా కట్టినపుడు గిరిజనులు నిర్వాసితులైనారు. వారిని అక్కడనుంచి తరిమివేశారు కానీ వారికి ఆ సంస్థల్లో ఉద్యోగాలు ఇవ్వలేదు. అక్కడ నిర్వాసితులైన గిరిజనులకు అమరజీవి మేకా సూరిబాబుగారు భారత కమ్యూనిస్టు పార్టీ తరపున పోరాడి నిర్వాసితులైన గిరిజనులకు ఖాళీ భూములను చింతపల్లి ఏరియాలో ఇప్పించారు. అది వాస్తవమా? కాదా? మంత్రిగారు సమాధానం చెప్పాలి. ప్రైవేట్ కంపెనీలకు ఆ ఖనిజ సంపదను ఇస్తే ఆ కంపెనీలవారు నిర్వాసితులైన గిరిజనులకు ఉద్యోగావకాశాలు ఇస్తారా?

ఇప్పటికే ఒరిస్సాలో గనుల త్రవ్వకాలకోసం జరుపుతున్న పేలుళ్లవలన ఏనుగులు ఒరిస్సా అడవులనుంచి శ్రీకాకుళం, విజయనగం జిల్లాలలోకి వస్తూ, పంటలను నాశనంచేస్తూ, ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి. అలాగే అరకు తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో గనులు తవ్వితే అక్కడున్న అడవిదున్నలు కూడా కొండలు దిగి కిందకు వస్తాయి. అప్పుడు పరిస్థితులెలా ఉంటాయో ప్రభుత్వం ఊహించిందా? విశాఖ ఏజెన్సీ ప్రాంతం అంతా పోలీసుల కస్టడీలో ఉంచుకున్నారా? లేదా? అక్కడున్న ఖనిజాన్ని వెలికితీసేందుకు నాలుగు రోడ్లు వేస్తున్నరా? లేదా? చట్టప్రకారం గ్రామసభలు నిర్వహించవలసియున్నా, ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో పెట్టవలసియున్నా ఆ విధంగా పెట్టారా అని అడుగుతున్నాను. అఖిలపక్ష కమిటీని వేయమని మేం కోరితే వేస్తామని జిల్లా మంత్రిగారు చెప్పారు. ఆవిధంగా హామీ ఇచ్చి అఖిలపక్షాన్ని ఇంతవరకు ఎందుకు వేయలేదు? ఈ ప్రశ్నలన్నింటికీ మంత్రిగారు సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, బాక్సైట్ వెలికితీతకు కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలగురించి, ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల గురించి మేం ప్రశ్న వేస్తే మంత్రిగారు మాట్లాడుతూ ప్యాకేజీల గురించి చెబుతున్నారు. అసలు మీరు అనుమతులెలా ఇచ్చారు? అక్కడ గ్రామసభలు నిర్వహించారా? ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో చర్చ జరిగిందా? మీరు ఎట్లా అనుమతులిచ్చారు? బాక్సైట్ ఖనిజాన్ని వెలికితీయడానికి కేంద్ర ప్రభుత్వం అటవీ క్లియరెన్స్ ఇచ్చిందా? అలాగే పర్యావరణ క్లియరెన్స్ ఇచ్చారా? మంత్రిగారు మాట్లాడుతూ, ఏపీఎండీసీద్వారా మైనింగ్ చేస్తామన్నారు. మైనింగ్‌ద్వారా వెలికితీసిన ముడి ఖనిజాన్ని ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. అందులో ఏ రేటుకు ఖనిజాన్ని సరఫరా చేయాలని ఒప్పందం చేసుకున్నారనే వివరాలు చెప్పాలి. ప్రభుత్వం రేటు ఫిక్స్ చేసుకున్నందువలన ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా పోతుంది. కావున మంత్రిగారు ఈ విషయాలన్నింటికీ సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ధర్మశ్రీ (మాడుగుల)ః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, జిందాల్, నెల్కో, రస్ ఆల్‌ఖైమా కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు చెప్పారు. దానివలన ఆ ప్రాంతంలోని గిరిజన ప్రజలకు ఎంతమందికి ఉద్యోగాలు దొరకుతాయి? అక్కడ కంపెనీలు స్థాపించినందువలన గిరిజనుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడానికి చర్యలు తీసుకున్నారా? గిరిజన ప్రాంతాల్లో స్థాపించనున్న కంపెనీలు ఎంత మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి? పర్యావరణ పరిరక్షణకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? నష్టపోతున్న గిరిజనులలో ఎంతమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారనే విషయంలో వివరణ ఇవ్వాలి. బాక్సైట్ ఖనిజాన్ని వెలికితీయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చిందా? లేదా? ఆ విషయం కూడా చెప్పాలని కోరుతున్నాను.

(సీపీఐ సభ్యులనుంచి అంతరాయం)

గత ప్రభుత్వ హయాంలోనే బాక్సైట్ ఖనిజాన్ని వెలికితీసేందుకు దుబాయ్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. అది వాస్తవమేనా? ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజనులను కాపాడడంకోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 1/70 చట్టానికి ఇది వ్యతిరేకంగా ఉందా? లేదా? ఈ చట్టాన్ని ప్రొటెక్ట్ చేయడానికి ఈ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా అనే విషయాలు వివరించవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తూ, చట్ట సవరణ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని పత్రికలో వచ్చింది. ఆ విషయంలో కూడా మంత్రిగారు వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్)ః అధ్యక్షా, బాక్సైట్ ఖనిజం వెలికితీతకు వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్నప్పుడు మిత్రులు అయ్యన్నపాత్రుడు గారు పిలిస్తే నేను కూడా అక్కడకి వెళ్లి పరిస్థితిని స్వయంగా చూశాను. ఇది ఒక క్లాసిక్ ఎగ్జాంపుల్. అక్కడున్న ఖనిజ సంపదను దోపిడీ చేయడానికి ప్రభుత్వం ఏ విధంగా చేస్తుందో వివరించడానికి రెండు నిమిషాల సమయం కేటాయించవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో గిరిజనులు తప్ప ఇతరులెవరూ చేసుకోవడానికి వీలులేదని చెప్పారు. ఆ అడ్డంకిని అధిగమించేందుకు ఏపీఎండీసీని పిక్చర్‌లోకి తెచ్చారు. ఏపీఎండీసీ ప్రభుత్వ రంగ సంస్థ కావున ఆ పనిచేయవచ్చు అని ఏపీఎండీసీకి లైసెన్స్ ఇచ్చారు. అందులో ఏమి కండిషన్ పెట్టారంటే వారు ఏర్పాటుచేసుకొనే సంస్థలకు అనగా జిందాల్ కంపెనీకి, రస్ ఆల్‌ఖైమా కంపెనీలకు మాత్రమే ఆ వెలికితీసిన ఖనిజాన్ని సరఫరా చేయాలి. ఇతరులకు ఒక తట్టెడు మట్టి కూడా అమ్మడానికి వీలు లేదు. They are nothing but. ఆ కంపెనీవారు సబ్ కాంట్రాక్టులు చేసుకొన్నవారికి నూరు శాతం సరఫరా చేయాలి. లైసెన్స్ మాత్రం ఏపీఎండీసీ పేరుమీద ఉంటుంది తప్ప ఆ ఖనిజాన్ని బయట ఎవరికీ అమ్ముకోవడానికి వీలు లేదు. ఆ విధంగా నిబంధనలు పెట్టారు. ప్రభుత్వంలోని పెద్దలకు సంబంధించిన వ్యక్తులు దుబాయ్ కంపెనీతో ఒప్పందం చేసుకొని దుబాయ్ కంపెనీతో పార్టనర్‌షిప్‌లు ఏర్పాటుచేసుకొని వారిద్వారా కంపెనీ స్థాపించారు. అక్కడున్న ఖనిజ సంపద అనగా బాక్సైట్ అంతా వారికే చెందాలి. పేరుకు దుబాయ్ కంపెనీ, కానీ దానిద్వారా ప్రయోజనం పొందేవారు వీరి బంధువర్గీయులు. వీరంతా ఎవరు? అసలు రస్ ఆల్‌ఖైమా కంపెనీ ఎవరిది? ఆ కంపెనీలో భాగస్వాములు ఎవరు? మన రాష్ట్రానికి సంబంధించి ఆ కంపెనీలో ఉన్న★★ * ఆ విషయాలు మీరైనా చెప్పండి. లేకపోతే మేమైనా చెబుతాం.

ఒకవైపు ఓబులాపురం మైనింగ్ అంతా ఒకరికి అప్పగించారు. ఇంకొక కంపెనీ పెట్టి నలభై వేల కోట్ల రూపాయల విలువైన గెలాక్సీ గ్రానైట్‌ను ★★ తింటున్నారు. మొత్తం లక్ష కోట్ల రూపాయల విలువైన అల్యూమినియం కూడా ★★ తింటున్నారు. ముసుగేమో ఆల్ ఖైమాది. మన రాష్ట్రానికి సంబంధించి ఆ కంపెనీలో ఉన్నవారి పేర్లు ప్రభుత్వం చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు దేముడుగారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో బాక్సైట్ వెలికితీతవల్ల ఆ ప్రాంతంలో ఇబ్బందులేర్పడతాయని అంటున్నారు. అక్కడ ఉన్న కొండలు దాదాపు 600 నుంచి 800 అడుగుల ఎత్తులో ఉన్నాయి. అందులో బాక్సైట్ నిల్వలు సుమారు పదిహేను నుంచి నలభై ఐదు అడుగుల మందంలో మాత్రమే ఉన్నాయి. దానిని వెలికితీయడంవల్ల అక్కడ పర్యావరణ ఇబ్బంది రాదని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా అత్యాధునికమైన మెషినరీతో తవ్వకాలు చేస్తారు. రిఫైనరీ ప్లాంట్ మాత్రం గిరిజన

* Expunged as order by the Chair

ప్రాంతంలో పెట్టడంలేదు, మైదాన ప్రాంతంలో అనగా పల్లపు ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారు కావున పర్యావరణ సమస్య గిరిజనులకు రాదని మీద్వారా తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు అయ్యన్నపాత్రుడుగారు మాట్లాడుతూ ఎలాంటి ఒప్పందాలు చేసుకున్నారని అడిగారు. ఇంతకు ముందు చెప్పినట్లుగా జిందాల్ కంపెనీ, రస్ ఆల్‌ఖైమా కంపెనీ, నాల్కో కంపెనీ, ఈ మూడు కంపెనీలు ఒక్కొక్కటి దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయల పెట్టుబడితో సాలీనా రెండున్నర లక్షల టన్నుల అల్యూమినియం ఉత్పత్తి చేయడానికి పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చాయి. ముఖ్యంగా జిందాల్ కంపెనీ భారతదేశంలోని ప్రైవేట్ వ్యాపార సంస్థలలో నాల్గవ స్థానంలో ఉంది. ఈ కంపెనీ టర్నోవర్ పద్దెనిమిది వేల కోట్ల రూపాయలతో ఇరవై వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నది. అరకులోకి సపర్లా గ్రూపుకు చెందిన బాక్సైట్ నిల్వలు ఖనిజాభివృద్ధి సంస్థద్వారా తవ్వకాలు జరిపి వారికి సరఫరా చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది.
ఉ.9.40

ఈ రెండు కంపెనీలు రస్ ఆల్‌ఖైమా గానీ, జిందాల్ కంపెనీలకు సంబంధించిన ఒప్పందాల్లో కొన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇవి షెడ్యూల్డ్ ఏరియాకు వెలుపల రు.9000 కోట్లు తో ఇంతకు ముందు చెప్పినట్లే ఇది సాలీనా రెండున్నర లక్షల టన్నుల అల్యూమినియం ఉత్పత్తి చేసే కర్మాగారం. ట్రైబల్ ఏరియాలకు వెలుపల ఏర్పాటు చేయాలని ఒప్పందంలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. తవ్వకాలు జరిపి బాక్సైట్ వారికి సరఫరా చేయాలనే నిబంధన ఉంది, ఇంతకు ముందు చెబుతున్నట్లుగా మాకు తప్ప ఇంకొకరికి సరఫరా చేయ్యొద్దు అనే ఒప్పందం పెట్టుకున్నారు గదా అని స్పెసిఫిక్‌గా అడుగుతున్నారు. రు.9000 కోట్లు పెట్టుబడులు పెట్టి ఒక ప్లాంట్ ఇక్కడ ఏర్పాటు చేయడానికి వారు ముందుకు వస్తున్నప్పుడు, మైనింగ్ లీజు మన దగ్గర ఉన్నప్పుడు వాళ్ల కంపెనీలకు కావలసిన ఖనిజం మీరు సప్లై చేయాలనే నిబంధన తప్పకుండా ఉంటుంది. కానీ వేరే వాళ్లు కంపెనీలు పెడితే వారికి సప్లై చేయకూడదనే నిబంధన ఎక్కడా మెన్షన్ చేయలేదు. మాకు కావలసినది మీరు సప్లై చేయాలి అని చెప్పి ఒప్పందం పెట్టుకోవడం జరిగింది. ఇదే గాకుండా మైనింగ్ లీజుకు సంబంధించి ఫారెస్ట్ డిపార్టుమెంటుకు చెల్లించాల్సిన సొమ్ము కూడా వారే చెల్లించాలని చెప్పడం జరిగింది. ఎందుకంటే APMDC మైనింగ్ ఏరియాలకు సంబంధించిన ఫారెస్ట్ ఏరియాలో ఉన్న ల్యాండుకు సంబంధించినదంతా దాదాపు రు.200కోట్లు ఖర్చు ఫారెస్టు డిపార్టుమెంటుకు కట్టాల్సి వస్తుంది, కాబట్టి వాళ్లు APMDC కి కట్టాలి అని చెప్పడం జరిగింది.

ఇదే కాకుండా ఎలక్ట్రిసిటీకి సంబంధించి వారికి అయ్యే ఖర్చును కూడా వారినే పెట్టుకోమని చెప్పడం జరిగింది. ముఖ్యంగా తవ్వకాల నుంచి తీసిన బాక్సైట్ కు సంబంధించి రేటు నిర్ణయించడానికి ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించింది. ఆ కమిటీ నిర్ణయించిన మేరకు ఖనిజాభివృద్ధి సంస్థకు కంపెనీ వారు చెల్లిస్తారు. నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే బాక్సైట్ ఓర్‌కు సంబంధించిన రేటు ఎక్కడా ముందుగా నిర్ణయించలేదు. ఆరోజు మైనింగ్ చేస్తున్నప్పుడు ఓర్ తీస్తున్నప్పుడు ఆరోజు ఉన్న పరిస్థితులు, ఆరోజు ఉన్న మార్కెట్‌ను బట్టి కమిటీ నిర్ణయించిన ధరకు మాత్రమే రేటు ఫిక్స్ చేయడం జరుగుతుంది. కమిటీ నిర్ణయించిన మేరకే బాక్సైట్‌ను వాళ్లకు సరఫరా చేయడం జరుగుతుంది. ఈ కంపెనీలలో ఉచితంగా APMDC సంస్థకు షేర్లు ఇవ్వాలనే నిబంధన కూడా పెట్టాము. ముఖ్యంగా స్థానిక గిరిజనాభివృద్ధికి ప్రత్యేకంగా రెండు కంపెనీలతో సాలీనా వారి రెవిన్యూ కనీసం 0.5 శాతం కేటాయించాలనే నిబంధన పెట్టి ఉన్నాము. అంటే ఒక్కొక్క కంపెనీ సుమారు రు.12 కోట్ల నుంచి రు.15 కోట్ల వరకు వారి రెవిన్యూలో గిరిజనాభివృద్ధికి కేటాయించాలి. ఒక్కొక్క కంపెనీ రు.12 కోట్ల ఇవ్వాలనే నిబంధన పెట్టడం జరిగింది.

అధ్యక్షా, ఈ కంపెనీలు ఏర్పాటు చేయడం వలన గిరిజనులకు కలుగు ప్రయోజనాలను గౌరవ శాసనసభ్యులు ధర్మశ్రీ గారు అడగడం జరిగింది. ఈ కంపెనీలు ఏర్పాటు చేయడం వలన ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ దాదాపు 20 వేల మంది గిరిజనులకు ప్రయోజనం కలుగుతుంది. అవకాశం ఉన్నంత వరకు గిరిజనులకే ట్రైనింగ్ ఇచ్చి ఆ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్పెసిఫిక్‌గా ఒప్పందంలో రాసుకోవడం జరిగింది. ఇప్పటికే దాదాపు రెండు వందల మంది గిరిజనులకు మైనింగ్ విషయంలో ఖనిజాభివృద్ధి సంస్థ ట్రైనింగ్ ఇస్తుంది. ఈ 200 మందిలో ఒక్కొక్కరికి రు.4000/- జీతం ఇస్తున్నాము. ఒక్కొక్క వ్యక్తి మీద రు.75/- భోజన, ఇతర సదుపాయాల కొరకు పెడుతూ దాదాపు కోటి రూపాయల దాకా ట్రైనింగ్ ఇవ్వడానికే ఖర్చు పెట్టడం జరుగుతోంది.

రాయల్టీలో 25 శాతం స్థానిక గిరిజనాభివృద్ధికి కేటాయింపులు ఇంతకు ముందు చెప్పినట్లు రెండు కంపెనీలకు సంబంధించి సుమారు సాలీనా రు.80 కోట్ల మేర రాయల్టీ వస్తే, అందులో రు.20 కోట్లు గిరిజనుల కోసమే కేటాయిస్తున్నాము. కంపెనీల రెవిన్యూ నుంచి ఇచ్చే రు.12 కోట్ల నుంచి రు.15 కోట్లు కాకుండా, APMDC కి వచ్చిన రాయితీలో కూడా గిరిజనాభివృద్ధి కోసం రు.20 కోట్ల రూపాయలు కేటాయించడం కోసం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేకాకుండా APMDC కి వచ్చిన లాభాల్లో కూడా 20 శాతం గిరిజనాభివృద్ధికి కేటాయించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లు టర్నోవర్‌లో కూడా 0.5 శాతము గిరిజనులకు కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ తీర్మానం చేసిందా? వారు ఒప్పుకొన్నారా? అని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. 2000 సంవత్సరంలోనే ట్రైబల్ అడ్వయిజరీ మీటింగ్ పెట్టడం జరిగింది. అక్కడ మైనింగ్ చేయవచ్చని, ఫ్యాక్టరీ నెలకొల్పవచ్చని తీర్మానం కూడా ఆరోజే చేశారు.

(అంతరాయం)

ఒక్క నిముషం, 2000 సంవత్సరంలో ఎవరు అధికారంలో ఉన్నారో అందరికీ తెలుసు. కానీ అధ్యక్షా, కానీ ఒక్క విషయం సభ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. ఈరోజు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మైనింగ్‌కు సంబంధించినంత వరకు చట్టానికి లోబడి, ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా మాత్రమే మైనింగ్ చేస్తున్నాము. కానీ గతంలో అధికారంలో ఉన్న వారు చట్టాన్ని సవరించడానికి ప్రయత్నం చేశారు. అల్యూమినియం ఫ్యాక్టరీ ఏజెన్సీ ఏరియాలో పెట్టవచ్చని ఆనాడు మంత్రి గారి సమక్షంలో ట్రైబల్ అడ్వయిజరీ మీటింగు పెట్టి తీసుకున్న తీర్మానం. ఇది నేను తీసుకు వచ్చింది కాదు, ఆరోజే తీసుకున్న నిర్ణయం. కానీ దాన్ని ఈరోజు మేము ఉల్లంఘించడం లేదు. మైనింగ్ లీజులో గిరిజనులకు సంబంధించిన హక్కులను కాపాడాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా గిరిజనాభివృద్ధికి బాట వేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ట్రైబల్ ఏరియాకు వెలుపల మాత్రమే ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని చట్టపరంగా చేయడం జరుగుతుంది. దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ, రస్ ఆల్ ఖైమా దుబాయ్ కంపెనీ, మీరు దుబాయ్ కంపెనీకి ఇస్తున్నారు, దీని వెనకాల ఎవరున్నారు అని ఇవన్నీ మాట్లాడుతున్నారు. కంపెనీ వాళ్లు అప్లై చేసినప్పుడు కంపెనీ సామర్థ్యాన్ని బట్టి అలాట్ చేయడం జరుగుతుంది. దాంట్లో వాళ్ల తాత ఎవరు, వాళ్ల తండ్రి ఎవరు, వాళ్ల కొడుకు ఎవరు ఇవన్నీ చూడరు. కంపెనీకున్న సామర్థ్యమెంత? వారు చేయగలుగుతారా లేదా అనేది ......

(అంతరాయం)

అధ్యక్షా, రస్ ఆల్ ఖైమా గురించి మాట్లాడారు. వీరికి ఎందులో చూసినా ముఖ్యమంత్రి గారు, ముఖ్యమంత్రిగారి కుటుంబ సభ్యులు తప్ప ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనబడదు. అసలు ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఏ విధంగా అడ్డంకులు వేయాలి? ఏ విధంగా దీన్ని అడ్డుకోవాలని చూస్తున్న ప్రయత్నం తప్పితే, మరేమీ లేదు . వారు చేస్తే చాలా బాగుంది, ఆహా, ఓహో అనాలి, 2000 సంవత్సరంలో వారు చేస్తున్నప్పుడు చట్టాలు గుర్తుకు రాలేదు, దుబాయ్ కంపెనీలు గుర్తుకు రాలేదు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు గౌరవ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దుబాయ్‌లోని దుబాల్ కంపెనీని ఇన్వైట్ చేసి ఆ ప్రాంతం మొత్తం వారికి చూపించారా లేదా అనే విషయం చెప్పాలి. అరబ్ ఎమిరేట్స్ లోని రస్ ఆల్‌ఖైమాకు సంబంధించి ఆ దేశాధినేత మన రాష్ట్రానికి వచ్చారు. వాళ్లు అల్యూమినియం ఉత్పత్తి చేయు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. వారు ఆసక్తి చూపించారు కాబట్టి వాళ్లకున్న ఆర్థిక సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వాళ్లతో ఒప్పందం చేసుకోవడం జరిగింది.

APMDC ఏ విధంగా వారికి సామర్థ్యం ఉంది, చేయగలుగుతారా, లేదా అని చూసే చేస్తున్నాము . గౌరవ సభ్యులు గుర్తు పెట్టుకోవాల్సిన విషయం మైనింగ్ లీజు మన దగ్గరే ఉంది. మనం వాళ్లకు ఇవ్వలేదు. వీళ్లిద్దరు కాకుండా ఇంకా ఎవరన్నా ముందుకు వచ్చి మేము పెడతాము అంటే వీళ్లు వేరే వారికి సరఫరా చేయకూడదని చెప్పలేదు. వాళ్ల కంపెనీకి కావలసిన ఇంత క్వాంటిటీ మాకు కావాలి సరఫరా చేయండి అని ఒప్పందమే తప్పిస్తే దీంట్లో అనుమానించడానికి అవకాశం ఎక్కడుందనే విషయం గౌరవ సభ్యులకే వదలి వేస్తున్నాను. ఆరోజు మీరు దుబాయ్ కంపెనీకి అప్పజెప్పడానికి గిరిజనుల చట్టాన్నే ఉల్లంఘించి, సవరించడానికి ప్రయత్నం చేశారు. కానీ మేము చట్టానికి లోబడి, ఈ రాష్ట్ర ంలో అభివృద్ధి జరగాలి, పెట్టుబడులు రావాలనే ఉద్దేశంతోనే ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఏర్పాటు చేస్తున్నందుకు మీరు హర్షించాలి, ఏమన్నా సలహాలు, సూచనలు ఉంటే చెప్పాలి గానీ ఇలా అడ్డుకోవడం మాత్రం సమంజసం కాదు.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను ఈ ప్రశ్న, జవాబుల జోలికి పోవడం లేదు. కానీ ప్రశ్నోత్తరాల సమయంలో పెద్దలు దేవేందర్‌గౌడ్ గారు జోక్యం చేసుకొని దీని మీద ప్రశ్నకు, ఉప ప్రశ్న వేయడం గానీ తమ అనుమతితో ఏమన్నా చేయవచ్చు. కానీ వారు సాంప్రదాయాలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి గారు, వారి కుటుంబ సభ్యులు ఏదో ఓబులాపురమని బాక్సైట్ అని వందల, వేల కోట్ల రూపాయలు తింటున్నారు అనే మాటను అన్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కె.బలరామకృష్ణమూర్తి వాస్తవం అని అన్నారు)

ఆ, వాస్తవమే, వాస్తవం కాదని ఎవరన్నారండి. ఎందుకు తొందరపడతారు మీరు? బలరాం గారూ, అంత తొందరపాటు అక్కరలేదు. వాస్తవాలు కాదని చెప్పడం లేదు. వాస్తవాలు దేశంలో అందరికీ తెలుసు. ఎవరేమిటో తెలుసు. అధ్యక్షా, నేను మిమ్మల్ని కోరుతున్నాను, వారు చేసిన రిమార్కులను రికార్డుల నుంచి తొలగించాలి. సభలో ఇది పద్ధతి కాదు. వారికి ఎలిగేషన్ ఉంటే నోటీస్ ఇవ్వడానికి సంపూర్ణమైన హక్కుంది. సముచితమైన సమయంలో, తమ అనుమతి తీసుకొని ఛార్జ్ పెట్టమనండి. ముఖ్యమంత్రి గారి మీదే కాదు, ఎవరి మీదైనా సరే, దేవేందర్ గౌడ్‌గారు గానీ, మరొకరు గానీ ఛార్జ్ పెట్టడానికి నేను అభ్యంతరం పెట్టడం లేదు. కానీ పద్ధతులకు

విరుద్ధంగా మధ్యలో కల్పించుకొని మాట్లాడటం సరికాదు. అసలు ఇది గిరిజనులకు ఉపయోగమా లేదా అనేది ఈ ప్రశ్నోత్తరాల సమయంలో తేలేది కాదు.

ఉ. 9.50

దీనికి వెనుక చాలా కథ వుంది. 2000 సంవత్సరంలో ఎలా ప్రారంభం అయ్యింది? ఏమిటని, వేరే మీరేదైనా సమయం పెట్టి చర్చకు పెట్టండి. ఎప్పుడు జరిగింది, ఎట్లా జరిగింది, అనాడు ఏం చెప్పారు, ఇవాళ ఏం చెబుతున్నారు అన్నీ కూడా సభ ముందు వుంచుదాం. మరొక్కసారి తమరిని కోరుతున్నాను. దేవేందర్ గౌడ్ గారు చేసిన రిమార్కులను రికార్డులనుంచి తొలగించండి.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Once again, let me enlighten the Hon'ble Members. మీరు ఆరోపణలు చేసే సమయంలో kindly issue a notice, ఎందుకంటే మీరు ఎవరిపైన అయినా అలిగేషన్ చేసేటపుడు so that the Member, who is affected by that allegation, will have a right to reply. అదిగాక మనం జనరల్‌గా, స్వీపింగ్‌గా ఇట్లాంటి అలిగేషన్ చేస్తే సభలో అల్లరి జరుగుతుందే గాని, ఆ అంశానికి న్యాయం జరుగదు.

(గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎ. గఫూర్ గారి నుంచి సభకు అంతరాయం )

I am only talking on the allegations.

(INTERRUPTIONS)

If you want to convert this into a full debate then I will fix up the time after in consultation with you.

(INTERRUPTIONS FROM SRI M.A. GAFOOR & SRI G. DEMUDU)

Now, the matter cannot continue like a debate. Please sit down. Now, we will leave it here.

శ్రీ సున్నం రాజయ్య : సార్, మొత్తం పోలీసులను నా కాన్‌స్టిట్యుయెన్సీలో పెట్టారు.

డా. కె. రోశయ్య : సార్, నేను మిగిలిన అంశాల జోలికి వెళ్లడం లేదు. నేను తమరిని ఒక్కటే రిక్వెస్ట్ చేసాను. దేవేందర్ గౌడ్ గారు అలిగేషన్ పెట్టినపుడు నోటీస్ ఇవ్వకుండా ఉప ప్రశ్నలో, ఉప ప్రశ్నకు ఆస్కారం లేనటువంటి రీతిలో ఒక అంశాన్ని తీసుకువచ్చి మాట్లాడారు. అది తమరిని ప్రార్థించింది రికార్డులనుంచి తొలిగించండి, మంచి సాంప్రదాయం కాదు అని తమరిని అడిగాను. I want your ruling.

**MR. SPEAKER: Definitely, whenever any matter goes against the rules or set precedents or set practices of the House then the matter raised will be expunged from the records.**

(INTERRUPTIONS)

ఇప్పుడు, దయాకర్ గారూ... ఈ అంశం దేవేందర్ గౌడ్ గారికో, లేకపోతే ఇంకెవరికో పరిమితం కాదు. It stands good for any Member and every Member, which goes against the set practices, precedents or rules. It stands good for every one.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO T.D.P.)

ఇప్పుడు... దీనిపైన It is already 9.55 a.m.

(ఈ దశలో ఏమిటి సార్ ఇది అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అనసాగారు)

ఏమిటి సార్ ఇది అంటే, వారు ఒక రూలింగ్ అడిగారు, ఇచ్చాను. ఆ రూలింగ్ పైన ఏం సార్ అంటే నేను ఏం చెప్పాలి. What is this. The issue before the House is I am not getting into the subject. అలిగేషన్స్, ఆరోపణలు చేసే సమయంలో మీకు చేసే హక్కు వుంది, మీరు నోటీస్ ఇచ్చి చెయ్యాలి అనే మాట చెప్పాను. Please sit down. రాజయ్య గారూ ఒక్క నిమిషం కూర్చోండి. It is already 9.55 a.m., and if you want to convert it into a debate, it cannot be permitted in the Question Hour. As suggested by the Minister for Legislative Affairs, దీనిపైన మీరు ప్రత్యేకంగా చర్చ కావాలంటే in consultation with you, I will fix up the time.

(INTERRUPTIONS FROM SRI D. NARENDRA KUMAR)

Kindly understand. What is this? స్పీకర్ మాట్లాడే సమయంలో కూడా మీరు ఈ విధంగా చెబుతూ పోతే ఎట్లా? I am not getting on to the subject. Naredra Kumar.... will you please sit down? I am only trying to see that the House runs smoothly. I am telling you that it is not good.

I am not getting on to the subject. I am only trying to tell you that this matter cannot be converted into a debate. If you want a discussion, ఇప్పుడు ఇంతకుముందే చెప్పాను, పది గంటలకు క్లోజ్ చేస్తాను అని. లేదు, దీనిపైన ఇంకా వివరంగా మాట్లాడాలి అనుకున్నప్పుడు, మాట్లాడండి. కానీ, దీనికి I will fix up the time and we will take it up. లేదు, ఇది ఇలాగే కంటిన్యూ కావాలంటే, ఆప్షన్స్ నార్మల్‌గా ఏమున్నాయో మీరు ఒక్కసారి, రెండుసార్లు, మూడుసార్లు అడిగారు, వారు చెప్పారు. If you are not happy with the reply then you can register your protest and close the matter. No, If you want to continue the discussion, I will fix up the time and we will take it up under half-an-hour discussion.

(INTERUPTIONS)

Now, Devender Goud garu! Kindly respond to what I have said and then we will close the matter.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, గౌరవ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరు గారు ఒక సజెషన్ ఇచ్చారు. మేము కూడా ఇక్కడ ఒక బాధ్యతగలిగిన సభ్యులమే. అయితే, మేము బాధతో ఇక్కడ కొన్ని విషయాలు చెబుతున్నాము. అది మీరు కాదంటారా? ఒక అనుభవం వున్నటువంటి మినిష్టరుగా, ఫైనాన్స్ మినిష్టరుగా, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టరుగా మేము వ్యక్తం చేసే బాధలో పొరపాటు వున్నట్లైతే నేను తప్పనిసరిగా విత్‌డ్రా చేసుకుంటాను. కానీ, Let me also clarify to this House and to the people through this House. నేను ఒక విషయం ఫైనాన్స్ మినిష్టరు గారిని అడగదలుచుకున్నాను. సార్, ఈ రోజు నేను మినిష్టరుగారిని ఏం అడిగాను? అధ్యక్షా. మూడు ప్రధానమైన మైనింగులు, ఏవి కూడా లక్ష కోట్లకు తక్కువ లేదు. వాటిలో ఓబుళాపురం ఒక లక్ష కోట్లకు సంబంధించింది, చీమకుర్తి 40 వేల కోట్లకు సంబంధించింది అని డిపార్టుమెంటు అంచనా వేసింది. అదేవిధంగా ఈ రోజున వున్న అల్యూమినియం ఫ్యాక్టరీకి సంబంధించిన ఒక్క లక్ష కోట్లకు పైగా ఆదాయం, ప్రతి టన్నుకు 30 వేల మార్కెట్ వాల్యూ వుంది ఇవాళ. ఒక హెక్టారుకు రు. 300 కోట్ల విలువ చేసే అంత నిక్షేపాలున్నాయి.

(INTERRUPTIONS FROM SRI KANNA LAKSHMINARAYANA)

MR. SPEAKER : Devender Goud garu, are you opposing?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : కనుక, ఈ రోజు ఎవరికి ఇచ్చినారు అనేది మినిష్టరు గారు చెప్పాలి. ఈనాడు పెద్ద మనిషి ఆయన. ఆయన రియాక్ట్ కావాలి. ఈ రోజు రికార్డ్సు పెట్టమనండి. ఒకవైపేమో గాలి జనార్ధనరెడ్డి గారికి మీరు మొత్తం ఓబుళాపురం అప్పచెప్పినారా? చెప్పలేదా? దాని ద్వారా లక్ష కోట్ల రూపాయల సంగతి ఏమయ్యింది, అసలు ఎవరాయన?

MR. SPEAKER : This House is getting out of order. You are trying to generalize it. All of you are senior members. This is a specific question on aluminium in certain area. ఇప్పుడు అక్కడకి వెళ్లి మీరు రాష్ట్ర వ్యాప్తంగా ఎవరెవరికి ఇచ్చారంటే ఎట్లా? అందుకే చెప్పాను If you want a debate, I will permit you but not like this.

(OBJECTION FROM THE HON'BLE MEMBERS BELONGING TO T.D.P.)

This is not a good practice. ఇప్పుడు క్వశ్చన్ అవర్‌లో ఒక్క ప్రశ్నపైనే ఈ సభ అగిపోవడం అనేది బాగుండదు. ఇప్పుడు నేను రిపీటెడ్‌గా మిమ్మల్ని అడిగిన కొద్దీ మీరు మళ్లీ అదే లైన్ తీసుకుంటే, If you want you can take it, but we will fix a time for it, but not lik this. On the Alluminium issue, if you want anything specific you can ask.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, మేము చెప్పేది ఈ మూడు ప్రధానమైన అంశాలు మేము లేవనెత్తితే గెలాక్సీ గ్రానైట్ రాఘవరెడ్డి గారికిచ్చారు, అదేమో జనార్ధనరెడ్డి గారికిచ్చారు, ఇదేమో ప్రతాపరెడ్డి అనేటువంటి వ్యక్తి ఈ దుబాయ్ కంపెనీ ముసుగులోపల దీన్ని తీసుకుపోతున్నారు. మేమేమన్నా తప్పు మాట్లాడామా? ఈ విధంగా ★★ ఈ విధంగా ఇవ్వవచ్చునా? ఇది ఏవిధమైనటువంటి న్యాయమని, వాస్తవాలు చెప్పమని మేము డిమాండ్ చేస్తున్నాం. అయ్యా, ఈ ఖైమా కంపెనీ సంగతి ఏమిటి? దీంట్లో ఎవరున్నారు, ఎవరి ముసుగులో ఇది తీసుకువస్తున్నారు? జిందాల్ మీ పార్టీ ఎం.పి.

MR. SPEAKER: Please complete it.

(INTERRUPTIONS)

Minister garu, do you want to add anything? After that I will close it.

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, చట్ట పరంగా మైనింగ్ లీజుకు ఎలా ఇచ్చారంటే చెబుతాను. వీళ్లు దేంట్లోనయినా ఏదైనా మంచి పని రాష్ట్రంలో ఎక్కడైనా జరుగుతుందంటే దానివల్ల రాజశేఖర్‌రెడ్డి గారికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని, దానిని అడ్డుకోవడానికే ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ పర్టిక్యులర్ మైనింగ్ గురించి చాలా క్లియర్‌గా చెప్పాను. గతంలో వారు చట్టానికి సవరణలు చేసారంటే, గౌరవ శాసన సభ్యులు గఫూర్ గారు కాదు మేము చెయ్యలేదు మీటింగ్‌లో అన్నారు. ఇవి మినిట్స్ అధ్యక్షా. ఆ రోజు వాళ్లు 2000లో మీటింగ్ పెట్టిన మినిట్స్ అధ్యక్షా. ఆ రోజు వాళ్లు చట్టాన్ని సవరించి ట్రైబల్ ఏరియాలోనే ఫ్యాక్టరీ పెట్టవచ్చునని ఆ రోజు తీర్మానం చేసారు. కానీ మేము చట్టాన్ని గౌరవించి, చట్టానికి లోబడి మాత్రం ట్రైబల్ ఏరియా బయట పెట్టాలనే నిబంధనతో ఈ రోజు చేయడం జరుగుతుంది.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ సున్నం రాజయ్య గారు స్పీకర్ పోడియం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు )

ఈ రోజు దేవేందర్ గౌడ్ గారు ఒక విషయం అడుగుతున్నారు. దుబాయ్ కంపెనీ ముసుగులో ఎవరున్నారని అడుగుతున్నారు. ఆ రోజు నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు

కూడా దుబాయ్ కంపెనీ దుబాల్ అనే కంపెనీని ఆహ్వానించారు. మరి దాని వెనకాల ఎవరున్నారు? ఏదైనా ఒక మంచి పని జరుగుతున్నప్పుడు అసలు బాధ ఎందుకో నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టరు గారూ.. ఇప్పుడు ఈ మైనింగ్ లీజులో ట్రైబల్ ఇష్యూ గురించి మీరు చెప్పారు. ఆ ట్రైబల్ కమిటీ మీటింగ్ జరిగి అనుమతి అయ్యిందా? లేదా అని వారు అడుగుతున్నారు. దానిపైన చెప్పండి.

ఉ. 10.00

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ః ఇంతకు ముందే చెప్పాను 2000 సంవత్సరంలోనే ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం చేసి పెట్టవచ్చు అని చెప్పారు. తేదీ కూడా చెబుతాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యులనుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు మీరు అడిగిన దానికే వివరణ ఇస్తున్నారు. వినండి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ః 24 మే, 2000 వసంవత్సరంలో మీటింగ్ పెట్టారు. ట్రైబల్ ఏరియాలో అల్యూమినియం ప్లాంట్ పెట్టవచ్చు. గిరిజనులే కాకుండా, గిరిజనేతరులకు కూడా అవకాశం ఇవ్వవచ్చు అని తీర్మానం చేశారు. నేను మినిట్స్ కూడా తీసుకువచ్చాను అధ్యక్షా. గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే అల్యూమినియం ఫ్యాక్టరీ ట్రైబల్ ఏరియాలో పెట్టడం లేదు. అల్యూమినియం, బాక్సైట్ లీజు ఏదైతే తీసుకున్నామో దానిని APMDC నే మైనింగ్ చేస్తుంది. ఇంతకుముందు దేవేందర్ గౌడ్ గారు టన్నుకి రు.30 వేలు ఉంది అన్నారు. రు. 30 వేలు కాకపోతే రు. 60 వేలు ఉండొచ్చు ఆఫీసర్స్ అందరూ ఉన్న కమిటీలో ఏ నిర్ణయం తీసుకుంటామో ఆ నిర్ణయం ప్రకారమే సప్లై చేస్తాము. ఇందులో దాపరికము ఏమీ లేదు. ఆ రోజు వెలికితీసినప్పుడు టన్నుకి ఎంత అనేది అధికారులు తీసుకున్న నిర్ణయం ప్రకారమే ఇవ్వడం జరుగుతుంది. కానీ ఒకటి మాత్రం వాస్తవం – మాట్లాడితే ఓబులాపురం అంటారు, గలాక్సీ గ్రైనైట్ అంటారు.

MR. SPEAKER: Minister garu, please reply to this mine only.

(At that juncture, Sri Sunnam Rajaiah and Sri K. Lakshmana Murthy sat at the podium)

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ః లేదు అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. మాట్లాడితే బాక్సైట్ అంటారు. మైనింగ్ లీజ్ అనేది చట్ట ప్రకారం ఇస్తాము. ప్రతి దాంట్లో అవినీతిని వెతుకుతూ అభివృద్ధికి అడ్డం పడడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒకటి మాత్రం వీళ్లకి బాధగా ఉంది. ఆనాడు ముఖ్యమంత్రిగారు పెట్టుబడులను ఆకర్షించడం కోసం దేశదేశాలు తిరిగారు. కానీ ఈ నాడు మన రాష్ట్రం మీద, ముఖ్యమంత్రిగారి మీద నమ్మకంతో ఎంతో మంది పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తుంటే అడ్డు తగులుతున్నారు. ఈ నాడు దాదాపు రు.60 వేల కోట్ల పెట్టుబడులు మైనింగ్ ద్వారా వస్తుంటే అభినందించాలి. మీరు ఆనాడు ప్లానింగ్ లేకుండా వదిలేశారు. మేము ప్లానింగ్ ప్రకారం రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నాము ఇందులో ప్రతిపక్ష సభ్యులకు బాధేమిటో అర్థం కావడం లేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER:Please go to your seats. రాజయ్య గారు దయ చేసి మీ సీట్లకు వెళ్లండి.

(INTERRUPTIONS)
(The Hon'ble Members sitting at the podium resumed their seats)

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, 2000, ఏప్రిల్ నెలలో అప్పుడున్న ప్రభుత్వం హైదరాబాదులో ఈ విషయంపై మీటింగ్ పెట్టారు. నేను ఆనాడు పిఏసిలో మెంబరుగా ఉన్నాను, నాతో పాటు కాంగ్రెస్ సభ్యులు శ్రీ వీరయ్య గారు, గౌరవ సభ్యులు గుమ్మడి నరసయ్య గారు మేము ముగ్గురము ప్రతిపక్ష సభ్యులము. అప్పుడు విశాఖపట్టణంలో ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతంలోబాక్సైట్ త్రవ్వడానికి వీలు లేదు అని అభ్యంతరం పెట్టాము. మే నెలలో 24,25 తారీఖులలో దామన్, చప్పర్ల ప్రాంతాలకు తీసుకువెళ్లారు. అక్కడ ఎత్తైన కొండల చుట్టూ వందలాది గిరిజన గ్రామాలున్నాయి.

మిస్టర్ స్పీకర్ : మీరు అపోజ్ చేశారు.

శ్రీ సున్నం రాజయ్య : అవును సార్. విశాఖపట్టణంలో మీటింగ్ పెడితే మీటింగ్‌లో మేము వ్యతిరేకించాము. ఇది షెడ్యూల్డ్ ఏరియా , ఈ గిరిజన ప్రాంతాలలో త్రవ్వడానికి వీలు లేదు అన్నాము. దామన్‌జోడీకి తీసుకువెళ్లారు. అక్కడ మేము వ్యతిరేకిస్తే గవర్నమెంట్‌వాళ్లు తరువాత విత్‌డ్రా చేశారు. ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సిపిఎం తరఫున నేను వ్యతిరేకించాను నాతో పాటు వీరయ్యగారు, గుమ్మడి నరసయ్య గారు కూడా వ్యతిరేకించారు.

MR. SPEAKER: Now, you have made your point. That is enough. We will leave it here.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు దయచేసి నాకు రెండు నిముషాలు టైమ్ ఇవ్వాలి. అసలేంజరిగిందో , ఎవరు ఏ విధంగా న్యాయం చేస్తున్నారో రాష్ట్ర ప్రజానీకానికి తెలియాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో మంత్రిగారు చెప్పిన దానికి రాజయ్యగారు క్లారిఫికేషన్ ఇచ్చారు. ఆ రోజు కూడా అల్యూమినియం, బాక్సైట్ మన దగ్గర ఉంది, దానితో ఇండస్ట్రీ పెడితే బాగుంటుందని ఆలోచన వచ్చినప్పుడు ట్రైబల్ కమిటీకి రిఫర్ చేశాము. రికమెండ్ చేసిన తరువాత అందరు అపోజ్ చేశారు. ఆందోళన జరిగింది. సాక్షాత్తు గవర్నర్ గారు నన్ను పిలిచి స్పష్టంగా అడిగారు. మీకు అలాంటి ఉద్దేశం ఉంటే విరమించుకోండి. ఇది ట్రైబల్‌కి వ్యతిరేకంగా ఉంది, కాన్‌స్టిట్యూషన్‌కి వ్యతిరేకంగా ఉంది. గవర్నమెంట్ కంపెనీలకు కూడా చెయ్యడానికి వీలు లేదని వారు చాలా స్పష్టంగా చెప్పారు. అదే విధంగా అక్కడ ఆందోళన జరుగుతోంది కాబట్టి ఎన్‌విరాన్‌మెంట్ దెబ్బతింటుందని, ట్రైబల్ ఇంట్రెస్ట్ దృష్టిలో పెట్టుకొని 2000 అప్లికేషన్స్ వస్తే అందరూ అపోజ్ చేస్తున్నారుపబ్లిక్ వ్యతిరేకిస్తోందని మేము ఆ ప్రతిపాదనను విరమించుకుంటే మీరు ధైర్యంగా ఈ రోజు ధైర్యంగా ఆ ప్రతిపాదనను పెట్టి ఎంత దారుణంగా చేస్తున్నారు? కొంతమంది ఎమ్.ఎల్.ఏ లు అక్కడ ఆందోళన చేశారు. అయ్యన్న పాత్రుడు పైనబడి పోలీసులు కొడితే అవాళ హౌస్‌లో డిస్‌కస్ చేశాము. ఇంకొక పక్క శోభా హైమావతి లాండ్స్ గురించి మాట్లాడితే జైల్లో పెట్టే పరిస్థితి వచ్చింది. ఇంకా 90 శాతం మంది గిరిజనులు అక్కడ ఆందోళన చేస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కూడా వ్యతిరేకిస్తున్నారు. గిరిజన

అసోసియేషన్స్ వ్యతిరేకిస్తున్నాయి. రాహుల్ గాంధీగారు ఒరిస్సాకి వెళ్లి బాక్సైట్ పై "రాహుల్ రణభేరి " "సైనికుడుగా పోరాడతాను" అన్నారు. అక్కడ ఎన్విరాన్మెంట్ దెబ్బ తింటుందని మీ నాయకుడు, మీ జనరల్ సెక్రటరీ గట్టిగా చెప్పారు. మైనింగ్ కార్పొరేషన్ ద్వారా అన్రాక్ అనే సంస్థకి ఎక్స్కవేషన్కి ఇచ్చారు. 200 కోట్ల రూపాయలు వాళ్ల దగ్గర మీరు డిపాజిట్ చేసుకునే పరిస్థితి వచ్చింది . ఈ సమస్య ఎవరిదో అందరికీ తెలుసు. మీరు మొదటగా ఆలోచించవలసింది గిరిజన హక్కులకు ఉల్లంఘన జరుగుతోంది. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ గానీ ఎవ్వరు గానీ అక్కడ అప్రోచ్ చెయ్యడం లేదు. అక్కడ ఆందోళన జరుగుతోంది. ఎన్విరాన్మెంట్ పూర్తిగా చెడిపోతోంది. అక్కడ ఉండడానికి వీలు లేదని గిరిజనులు అంతా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఇది వాస్తవం . దానికి విరుద్ధంగా మీరు చేస్తూ కావాలని తప్పించుకొంటున్నారు. మేము ఏజెన్సీ ఏరియాలో పెట్టలేదు పక్కన పెడుతున్నామని అంటున్నారు. ఎంత దారుణంగా సమాధానం చెపుతున్నారంటే APIIC ల్యాండ్ ప్రొక్యూర్ చేస్తున్నారని అన్నారు. నేను వెళ్లి చూశాను. APIIC , Industrial park పేరు పెట్టి మీరు ప్రైవేటు వ్యక్తులకు ల్యాండ్ ఇప్పిస్తున్నారు. అధ్యక్షా, మాకేదో బాధగా ఉందని మంత్రిగారు ఒక మాట చెప్పారు. మాకేమీ బాధలేదు. ఇంతకు ముందు ప్రతిపక్షాలు 1989,1994 లో ఇదే హౌస్లో గాలాక్సీ గ్రానైట్ ఇష్యూ వచ్చింది. వాస్తవంగా ఆరోజు మేము పోరాడితే కాన్సిల్ చేశారు. ఆరోజు మేముప్రతిపక్షంలో వున్నప్పుడు గ్లోబల్ టెండర్ పిలవాలని అన్నాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత గ్లోబల్ టెండర్లు పిలిచాం. రోశయ్యగారు మీరు అర్థం చేసుకోండి. క్యూబిక్ మీటరుకు రు.44,400 రూపాయలు వచ్చింది. అదే సేమ్ కాంట్రాక్టరుకు మీరు రు.4,400 ఇచ్చారు. హైకోర్టుకు వెళ్లారు, సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కూడా intervene కాలేదు. మీరు కావాలని కాన్సిల్ చేసి కొన్ని వేల కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్థిని మీరు రాఘవరెడ్డిగారికి ఇచ్చారు. ఇంకొక పక్క Jimpex Company కి ఇచ్చారు. ఈ రోజు మీరు ఆలోచించుకోవలిసింది Iron ore విషయం . ఈ రోజు Iron ore గానీ, బాక్సైట్ గానీ, గెలాక్సీ గానీ కొన్ని లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తులని మీరు దోచివేసే పరిస్థితి వస్తోంది.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు మీరు మళ్లా జనరలైజ్ చేస్తే ఇబ్బంది అవుతుంది. You please ask the supplementary on this particular subject. రాష్ట్ర వ్యాప్తంగా చర్చించాలంటే మీకు అవకాశమిస్తాను. ఇది స్పెసిఫిక్ ప్రశ్న. మినిస్టరు గారు ఏవిధంగా జవాబు చెబుతారు? వారు ఈ ప్రశ్న పై రడీ అయి వచ్చారు. మీరు ఇప్పుడు 1989 లో గాలక్సీ ది, మిగతాది అంటే వారు ఎక్కడనుండి తెచ్చి సమాధానం చెబుతారు? how can the Minister reply?
ఉ. 10.10

ఈ విధంగా దానిని జనరలైజ్ చేస్తే ఎట్లా?: I will allow only on Aluminium.

శ్రీమతి పి.సబిత: అధ్యక్షా, కమ్యునిష్టు శాసన సభ్యులు చెప్పినట్టు ఆ రోజు అడ్వైజరీ కమిటీలో ముగ్గురు అపోజ్ చేసి ఉన్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఎవరు ఏమైనా అనండి I will go only by question. That is enough. మీరు వేసిన ప్రశ్నకు సమాధానం వస్తుంది. జనరల్గా కావాలంటే మళ్లీ సమయం ఇస్తాను దాంట్లో మాట్లాడం డి.

శ్రీమతి పి.సబిత: అధ్యక్షా, ఈ ముగ్గురు శాసన సభ్యులు అభ్యంతరం చెప్పినా కూడా మెజారిటి సభ్యులు ఉన్నారని చెప్పి ఆ రోజు తీర్మానం చేసిన మినిట్సు, ఇది ఈ ప్రభుత్వం పెట్టింది కాదు. ఆ రోజు అడ్వైజరీ కమిటిలో..................

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: నేను గతంలో కాని ఇప్పుడు కాని చాలా స్పెసిఫిక్‌గా Ministers have been directed, if there is no relevancy, you leave it. and then I will go to the next question. Only if there is relevancy, you tell, otherwise not. Any allegations made without proper notice will not go on record. ప్రధాన ప్రశ్నకు సంబంధం ఉన్న ఉపప్రశ్నలకు మాత్రమే మీరు సమాధానం ఇవ్వండి

శ్రీమతి పి. సబిత: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పినట్టు ఆ రోజు అడ్వైజరీ కమిటిలో ఈ శాసన సభ్యులు చెప్పినా కూడా మెజారిటి వుందని ఆ రోజు అడ్వైజరీ కమిటి తీర్మానం ఇచ్చింది. దీనిని క్యాన్సిల్ చేసినట్టు ఎక్కడ లేదు. నేను గిరిజన చట్టానికి లోబడి, గిరిజన హక్కులు ఉల్లఘించ కుండా గిరిజనులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా చేయడం జరుగుతుందని చెబుతున్నాను. మైనింగ్ లీజ్ అంతా కూడా ప్రభుత్వ ఆధీనంలోవుంటుంది. కంపెనీ మాత్రం ట్రైబల్ ఏరియా వెలుపల పెట్టమని చాలా స్పష్టంగా చెప్పాము. ఈ రాష్ట్రంలోఉన్న అన్ని మినరల్సు మీద మాట్లాడుతూ వుంటే సమాధానం ఎలా చెబుతాము? మీరు బాగా అనుభవం ఉన్నవాళ్లు , ఈ రోజు బాక్సైట్ ఒక్క దాని గురించి మాట్లాడితే సమాధానం వస్తుందని చెప్పాను. తరువాత కూడా ఐరన్ ఓర్, గెలాక్సీ గ్రానైట్ గురించి మాట్లాడుతూ వుంటే అది వాళ్ల విజ్ఞతకే వదిలి వేస్తాను. ఈరాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ వుంటే, రాజశేఖరరెడ్డిగారికి ఎక్కడ పేరు వస్తుందేమోనని దానిని అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ నాడు ఇలాంటి అడ్డంకులు సృష్టిస్తున్నారు అనేది మాత్రం స్పష్టం .

(అంతరాయం)

MR. SPEAKER: That is enough. That is enough.

Question No. 8771 (183) has been postponed at the request of the Member. Now, Question No. 9202.

(INTERRUPTIONS)

మిష్టర్ స్పీకర్: ఒక్క నిమిషం వినండి తొందర ఏమివుంది? You have to listen to me. I will come to you. One Minute. On the question, Government's reply is over. మీరు వినండి ఓపికతో If you want to register your protest, you please register your protest. మీరు నిరసన తెలిపి క్లోజ్ చేయండి.

MR. SPEAKER: You will be allowed Chandrababu Naidu garu. You will be allowed to protest. ఇది క్వొశ్చన్ అవర్‌లో You will be allowed to prtoest.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Please sit down all of you. One Minute.

(INTERRUPTIONS)

(Sri Nomula Narasimhaiah was on his legs attempting to speak)

MR. SPEAKER: Narasimhaiah garu, one minute. Kindly go back to your seats. ఇక్కడ మీకు నాకు ఒక తేడా ఏమంటే మీరు, మీ ఆవేదన కాని, మీ కోపం కాని, మీ అవేశం కాని వ్యక్తం చేయగలుగుతారు. నేను ఇక్కడ కూర్చున్న పరిస్థితులలో ఆవిధంగా వ్యక్తం చేయలేను. One thing, kindly understand that. Second thing is, now please listen to me. The second issue is నేను స్పష్టంగా అక్కడ ప్రభుత్వానికి కాని మీకు కాని One thing I have very clearly said మెయిన్ క్వొశ్చన్‌కి అనుబంధ ప్రశ్నలు వస్తే వారిని రిప్లయి చేయమని చెప్పాను. But, on this issue, you are going beyond that. మీరు దీనిపైన ఉన్న సీరియస్‌నెస్‌తో ఇంకా విషయాలు ఉన్నాయి, విషయాలు ఉన్నాయని మీరు చెప్పారు I said, I will allow discussion on this. ఎందుకంటే ఇప్పుడు దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడితే, చంద్రబాబునాయుడుగారు మాట్లాడితే మిగతా సభ్యులు మాట్లాడితే You have gone beyond the scope of the question for which you are entitled, but the only thing, I said was that ఇది ఇంకా మీకు వివరంగా చర్చ కావాలంటే The rules very clearly say that the question can be converted into an half-an-hour discussion for which the Speaker in consultation will fix up the time. I will fix up the time. I will convert it into a debate after taking your suggestions. లేదు లేదు ఇప్పుడే మాట్లాడతామన్నారు. ఇప్పుడు మాట్లాడుతామంటే మీరు రెండు సార్లు చెబుతారు, వారు చెప్పారు, మీరు అడిగారు, వారు చెప్పారు You are not happy. Then I said, you please register your protest. ఇది నేను చెప్పేది కొత్తది ఏమి కాదు, ఇది ఇక్కడ ఈ సభలో జరుగుతున్న సాంప్రదాయం ఇది Even the precedents suggest that if you are not happy, you please register your protest. From the Chair, I have a duty to complete the Agenda. I can't stick only on one question too long. The scope of discussion is limited. గౌరవ సభ్యులకు తెలుసు . i will give you an opportunity in the form of an half-an-hour discussion or short discussion. Initially అపీల్ నేను చేశాను కాని మీరు ఎవరు వినేమూడ్‌లో లేరు, మీరు కోపంతో వస్తారు, ఆవేదనలో వస్తారు, ఆవేశంతో వస్తారు I cannot react accordingly. My duty is to calm you down which I am doing. I will come back to the question and take your suggestion. Now coming back to this issue, Chandrababu Naidu garu, నేను మీరు మాట్లాడేటప్పుడే చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీ బిహేవియర్ గురించి మాట్లాడాలి, సమయం ఇవ్వండి,

(అంతరాయం)

అధ్యక్షా, సమయం యివ్వండి.

MR. SPEAKER: You are not entitled. Rules do not permit. You quote a rule. You kindly quote a rule. You want to question the Chair. Can I permit somebody to question the Chair?. There was a direction given from the Chair - Sri Yanamala Ramakrishnudu garu. He very clearly said that either in the House or outside the House, nobody can caste aspersions on the Chair. The only option available is by a substantive motion. You can move a substantive motion. The ruling / direction has been given to maintain the sanctity of the House. ఈ హౌస్‌లో శాంక్టిటీ లేకపోతే ఎలా? If you start questioning Chair itself, who will rescue? Nobody can rescue. If you are not happy, the option available is a substantive motion which you are entitled. Don't reach a step which is not permitted. You kindly get restrained yourself. You have to remain restraint. నేను అదే చెప్పాను మీ ఆవేశాలు, మీ ఆవేదనలు మీరు వ్యక్తం చేయండి. You are entitled,

but you have to draw a line on that. Now, the matter befor the House is a Question in Question Hour. On the Question, the Minister has replied. If you are not happy, you can registr your protest.
ఉ.10.20

మీకు, నేను ఒక సారి చెప్పాను. You asked Mr. Rajaiah to speak. I allowed him. రాజయ్య గారిని మాట్లాడమని అన్నారు. చంద్రబాబు నాయడు గారు, నేను మొదటిసారే చెప్పాను. మీరు ముందు మాట్లాడమని, మీరే అన్నారు, రాజయ్య గారిని మాట్లాడమని, రాజయ్య గారు మాట్లాడారు. Then again you wanted to speak. Let us close the issue. ఇప్పుడు on the question, let us leave it అని నేను చెప్పాను. If you are not happy, you are entitled to register your protest. Kindly register your protest Chandra Babu Naidu Garu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను ప్రొటెస్టు చేయడం లేదు. నాకు ఈ హౌస్‌లో జరిగినటువంటి బాధను, అవమానాన్ని నేను హౌస్‌లో చెప్పాలని అనుకున్నాను. నేను మాట్లాడుతున్నాను, నా మైకు కట్ చేసి, మంత్రి గారికి మైకు ఇచ్చారు. బాధగా లేదండీ?

మిస్టర్ స్పీకర్ః ఎందుకు మైకు కట్ చేశానో, మీరే చెప్పాలి. నేను ఎందుకు కట్ చేశాను?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఎందుకు కట్ చేశారో, ఒకసారి రికార్డు చూడండి.

MR. SPEAKER: I will call for the record and show it before all the Floor Leaders.

Rest of the questions are deemed to have been answered. (అనుబంధము-1)

Now the House is adjourned for 15 minutes.

(The House then adjourned at 10.22 AM)

( విరామానంతరం సభ తిరిగి ఉదయం 11.47 గంటలకు సమావేశమైనది )

( గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

MADAM DEPUTY SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము

"A copy of the 44th Annual Report and Accounts of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2005, in compliance with Section 619(3) of the Companies Act, 1956.

Now, let us take up Bills.

## ప్రభుత్వ బిల్లు

## 2008, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాలపై పన్ను విధింపు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KANNA LAKSHMI NARAYANA, MINISTER FOR TRANSPORT: Madam Deputy Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008."

MADAM DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

డా. నాగం జనార్ధన రెడ్డిః మేడమ్, ఇంతకు ముందు స్పీకర్ గారు, అల్యూమినియమ్ బాక్సైట్ విషయాన్ని కంక్లూడ్ చేస్తామన్నారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తర్వాత మీరు మాట్లాడండి. ముఖ్యమంత్రిగారు మైన్స్ గురించి మాట్లాడతారు.

డా.వై.యస్.రాజశేఖరరెడ్డిః  అధ్యక్షా, ఇంతకుముందు నేను సభలో లేనప్పుడు,  బాక్సైట్ మైనింగ్‌కు సంబంధించి, లీగల్ విషయంలో,  కంపెనీకి ఇచ్చిన లైసెన్స్‌ల విషయంలో  చర్చ  జరుగుతున్నప్పుడు, దేవేందర్‌గౌడ్ గారు  అక్కడ ఉన్న ఖనిజ సంపద అంతా ముఖ్యమంత్రిగారు, వారికి సంబంధించిన బంధువులు దోచుకుంటున్నారనే పద్ధతిలో మాట్లాడినట్లు  నేను విన్నాను.

ఉ.11.50

తరువాత నేను రికార్డు కూడా  తెప్పించుకుని పరిశీలించాను.  గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ, "పేరుకు దుబాయ్ కంపెనీ, కాని  దాని ద్వారా ప్రయోజనం పొందే వారు వీరి బంధు వర్గీయులు. వీరంతా ఎవరు?  అసలు రస్ ఆల్ ఖైమా కంపెనీ ఎవరిది?  ఆ కంపెనీలో భాగస్వాములు ఎవరు?  మన రాష్ట్రానికి సంబంధించి ఆ కంపెనిలో ఉన్న ముఖ్యమంత్రి బంధువులు ఎవరు?  ఆ విషయాలు మీరైనా చెప్పండి.  లేకపోతే మేమైనా చెపుతాం.  ఒకవైపు ఓబులాపురం మైనింగ్ అంతా ఒకరికి అప్పగించారు.  ఇంకొక కంపెనీ పెట్టి నలభై వేల కోట్ల రూపాయల విలువైన గెలాక్సీ గ్రానైట్‌ను ★★  మొత్తం లక్ష కోట్ల రూపాయల విలువైన అల్యూమినియం కూడా ★★ ముసుగేమో ఆల్  ఖైమాది.  మన రాష్ట్రానికి సంబంధించి ఆ కంపెనీలో ఉన్న వారి పేర్లు ప్రభుత్వం చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను" అని మాట్లాడినట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది.

అధ్యక్షా, ఏదైన ఒక సభ్యుడిపైన గాని,  మంత్రిగారిపైన గాని, ముఖ్యమంత్రిగారిపైన గాని ఏదైనా  వాళ్లు అలిగేషన్స్ చేయాలనుకుంటే, చేయడానికి వారికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఉంది.  కాని దానికి కొన్ని ప్రొసీజర్స్ ఉన్నాయి.  దానికి ప్రాపర్‌గా నోటీసు  ఇవ్వవలసి  ఉంటుంది. ఏదైనా ఆరోపణలు చేసినపుడు, ఆ ఆరోపణలు ఋజువు చేసుకోవలసిన బాధ్యతలు కూడా వాళ్ల పైనే  ఉంటాయి.  ఆరోపణలు చేసినపుడు దానికి తగిన ఆధారాలు చూపించవలసిన అవసరం కూడా వారి మీదే ఉంటుంది.  వారు ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేయడం అన్నది అసెంబ్లీ సాంప్రదాయాలకు, ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చినట్లవుతుంది.  అధ్యక్షా, నేనల్లా మనవి చేసేది .......

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ ...

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : నేను మాట్లాడిన తరువాత  మీరు మాట్లాడండి రాజేశ్వరరావుగారూ....

(శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రిగారిని మాట్లాడనీయండి.  వారు మాట్లాడాక, తరువాత మీకు అవకాశం ఇస్తాను.  కూర్చోండి రాజేశ్వరరావుగారూ......

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, మీ ద్వారా గౌ.ముఖ్యమంత్రిగారికి........

Dr.Y.S.Rajasekhar Reddy : I am not yielding.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్దన్నపేట) : పాయింటాఫ్ ఆర్డర్ మేడమ్. పాయింటాఫ్ ఆర్డర్‌కు కూడా అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : పాయింటాఫ్ ఆర్డర్ అని నాకూ విన్పిస్తోంది. పాయింటాఫ్ ఆర్డర్ అయినంత మాత్రాన వెంటనే ఇచ్చేయాలా? వెంటనే ఇవ్వాలని లేదు. కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు నేను దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడిన దాని గురించి రికార్డులు కోట్ చేసి చెప్పాను. నేను ఆ విధంగా మాట్లాడాను, దాన్ని విత్‌డ్రా చేసుకుంటున్నాను అని వారంటే నాకేమి అభ్యంతరం లేదు. నేనల్లా మనవి చేస్తున్నాను--అసెంబ్లీలో మనం ఏమి చేసుకున్నా అసెంబ్లీ సాంప్రదాయాల పట్ల, ప్రజాస్వామ్య సాంప్రదాయాల పట్ల, మనకు ఉన్న పద్ధతుల పట్ల గౌరవాన్ని పెంపొదింప చేసే విధంగా ప్రయత్నం చేసుకోవలసిందే తప్ప, తగ్గించుకునే ప్రయత్నం చేస్తే సభా గౌరవం పోతుంది. మన అందరి గౌరవం కూడా పోతుంది. అధ్యక్షా, మేము ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత, గడిచిన నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వంపైన ఏ విధమైన సీరియస్ అలిగేషన్స్ వచ్చినా, మా ప్రభుత్వం పైన గాని, ప్రభుత్వంలో ఉన్న మంత్రుల పైన గాని, లేకపోతే ఉన్నతాధికారులపైన గాని ఎక్కడ ఏ విధమైన అలిగేషన్ ఎప్పుడు వచ్చినా దానికి తగ్గట్లు ఎంక్వయిరీలు, సిబిఐ ఎంక్వయిరీలు, జ్యుడీషియల్ ఎంక్వయిరీలు కాని మరొకటి గాని వేయడానికి ఏ ఒక్క రోజు కూడా వెనుకాడ లేదు. ఎప్పుడైనా కూడా. ఒక్క సీరియస్ అలిగేషన్ మీద అయినా మేము ఎంక్వయిరీ వేయకుండా వదిలిపెట్టిన పరిస్థితి లేదు. ఈ నాలుగు సంవత్సరాల మా చరిత్రలో లేదు. వోక్స్ వ్యాగన్‌కు సంబంధించి ఎంక్వయిరీలు వేశాము. సి.బి.ఐ. ఎంక్వయిరీ, జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేశామా లేదా? అవుటర్ రింగు రోడ్డుకు సంబంధించి అలిగేషన్స్ వ స్తే, సిబిఐ ఎంక్వయిరీ, జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేశామా లేదా? లేదూ, పరిటాల రవి హత్యకు సంబంధించిన దాంట్లో మా ప్రభుత్వంలోని మంత్రుల పైన గాని, లేకపోతే నా కుమారుడిపైన గాని ఆరోపణలు వచ్చినపుడు, వాళ్లు అడిగిన వెను వెంటనే ఏ మాత్రం ఆలస్యం లేకుండా సిబిఐ ఎంక్వయిరీ వేశామా లేదా? ఏ ఒక్క ప్రధానమైన అలిగేషన్ వచ్చినా, ఆరోపణలు వచ్చినా అంతకు ముందు తొమ్మిది సంవత్సరాల పాలనలో ఉన్నప్పుడు భిన్నమైన పరిస్థితి ఉండేది. నాకు గుర్తు ఉన్నంత వరకు నేను అయిదు సంవత్సరాలపాటు అక్కడ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. మేము ప్రతిపక్షంలో ఉండి, ఎంత గట్టిగా గొంతు *చించుకుని అడిగినా, ఒక్క ఎంక్వయిరీ అయినా వేసిన పాపాన పోలేదు.* కోర్టు ఇచ్చిన డైరక్షన్ల మీద కూడా స్టే లు తెచ్చుకున్న ఘన చరిత్ర వారిది. వాళ్లు ఏదైనా అలిగేషన్ చేసినపుడు, ఈ విధమైన మాటలు మాట్లాడినపుడు, మేము తిరిగి ఈ విధమైన మాటలు మాట్లాడితే, మేము ఎదురు దాడి చేస్తున్నామంటారు. అసలు ఎదురు దాడి అంటే ఏమిటి అధ్యక్షా? వాళ్లు దాడి చేసినపుడు మేము తిరిగి మాట్లాడితే అది ఎదురు దాడి అవుతోంది. అంటే వారు దాడి చేసినపుడు, మేము నోర్మూసుకొని ఉండాలా? వారు దాడి చేసినపుడు, మేము మడం తిప్పి పరుగెత్తుకుని పోవాలా? వారు దాడి చేసినపుడు, దానికి జవాబు చెప్పే అర్హత మాకు లేదా? అధ్యక్షా, నేనల్లా మనవి చేస్తున్నది ఏమిటంటే, వాళ్లు ఆ విధంగా అలిగేషన్ చేసినపుడు ఆధారాలు చూపించవలసిన అవసరం ఉంది. నాకు సంబంధించిన బంధువుల్లో ఏ ఒక్కరైనా ఉంటే, మీరు ప్రాపర్‌గా నోటీసు ఇవ్వండి, ఆధారాలతో చూపించండి. దానికి సంబంధించి తప్పులేమైనా ఉంటే, తప్పకుండా ఎంక్వయిరీ వేస్తాము.

అధ్యక్షా, అదృష్టమో, దురదృష్టమో నాకు తెలియదు కాని, వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల్లో ఒక్క కొత్త పరిశ్రమ రాలేదు.

మ . 12 . 00

ఒక్క కొత్త పరిశ్రమ వచ్చిందేమో చెప్పమనండి . వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో ఒక్క కొత్త పరిశ్రమ రాలేదు . రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయి తప్ప కొత్త పరిశ్రమలు రాలేదు . ప్రభుత్వానికి సంబంధించి పరిశ్రమలను కూటికి నీళ్లకు తెగనమ్ముకున్నారు . రాష్ట్రానికి సంబంధించి చక్కెర ఫ్యాక్టరీలు గానీ కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ గాని తెగనమ్ముకున్నారు . ఒక్క కొత్త పరిశ్రమ వచ్చిందేమో చెప్పమనండి .

( టిడిపి సభ్యుల నుండి అంతరాయం )

డా . ఎన్ జనార్ధన రెడ్డి : లోపల ఏమి మాట్లాడారు, ఇక్కడేమి చెబుతున్నారు సార్ ? మళ్లీ చరిత్రంతా తీస్తారా ?

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : కూర్చోండి . దయచేసి కూర్చోండి జనార్ధన రెడ్డిగారూ, వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను . అప్పుడు ఏమి మాట్లాడాలని అనుకున్నా ఎవరినీ వద్దని చెప్పడంలేదు .

( టిడిపి సభ్యుల నుండి తిరిగి అభ్యంతరం )

వాళ్లను కూడా మాట్లాడవద్దని చెబుతాము . మీరు కూర్చోండి . వారిని మాట్లాడనివ్వండి . మధ్యలో అటు ఇటు రెచ్చగొట్టుకుని మీలో మీరే మాట్లాడుకుంటే ఎట్లా ? దయచేసి కూర్చోండి . మళ్లీ అవకాశం ఇస్తాను . మాట మాటకు వారు మాట్లాడిన దానికి జవాబు రావాలంటే ఎట్లా ? ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మీకు తగిన సమయం ఇస్తాను . మీరు ఏమి మాట్లాడాలని లేచారు ? కూర్చోండి .

( శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు లేచి మాట్లాడడానికి ప్రయత్నం చేయసాగారు )

మీ లీడర్ లేచినపుడు మీరు నిలబడతారా ? మీ లీడర్ మాట్లాడడానికి లేచినపుడు కూర్చోవాలి . వారు ఏమి మాట్లాడాలనుకుని లేచారో తెలియకుండా ఎట్లా మాట్లాడుతారు ? మీ లీడర్ లేచినపుడు ఎందుకు లేస్తారు ? కూర్చోండి .

(ఇంటరప్షన్స్)

మీరు ఏమి చెప్పదలచుకున్నారో ఒక్కమాటలో చెప్పి కూర్చోండి . ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మీకు తగినంత సమయం ఇస్తాము . ముఖ్యమంత్రిగారిని మాట్లాడనివ్వండి . సజెషన్ ఉంటే చెప్పండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : సజెషన్ చెబుతాను .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : సజెషన్ ఎవరికి చెబుతారు ? ముఖ్యమంత్రిగారికి చెబుతారా ? నాకు చెబుతారా ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఇంతకు ముందు స్పీకరుగారి ఛాంబరులో జరిగింది ఒకటి . ఇక్కడ ముఖ్యమంత్రిగారు దానికి పోకుండా ఓవరాల్‌గా మాట్లాడుతున్నారు . ఒక్క నిముషం మైక్ ఇవ్వండి .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మీకు సమయం ఇస్తాను . కూర్చోండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఏమిటి కుర్చోండి కూర్చోండి . ఒక్క నిముషం ఇవ్వండి .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మీకు తగినంత సమయం ఇస్తాను కూర్చోండి . సహకరించకపోతే ఎట్లా ? ప్రొసీడింగ్స్ ఎట్లా జరుగుతాయి ? ఒక్క నిముషం మాట్లాడి కూర్చోండి . ముఖ్యమంత్రిగారు తరువాత మాట్లాడుతారు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : How can you do this?

( టిడిపి సభ్యుల నుండి అభ్యంతరం )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మళ్లీ సమయం ఇస్తాను . కూర్చోండి . మళ్లీ అవకాశం ఇస్తాను . కూర్చోండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇక్కడ ప్రొసీజర్ ఇర్రెగ్యులర్‌గా ఉంటే ఎవరన్నా పాయింటవుట్ చేయవచ్చు . అభ్యంతరం లేదు . When the Leader of the House is addressing, how can you give the permission?

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఇట్లా తగాదాలు చేసి అవకాశాలు తీసుకోలేరు . ఇచ్చాను . మళ్లీ ఇవ్వవచ్చు . ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మీకు తగినంత సమయం ఇస్తాను . సహకరించండి . కూర్చోండి .

శ్రీ పి కేశవ్ : ఒక్క నిముషం తమరే మాట్లాడమన్నారు తల్లీ .

శ్రీ కె . సుబ్బారాయుడు : మేడమ్, ఒక్క నిముషం ఇవ్వండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, వారు అధికారంలో ఉన్నపుడు ఒక్క కొత్త పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలు పూర్తిగా మూతపడిన విషయం చరిత్ర చెబుతోంది . మేము ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి ఒక్క నిముషం కూర్చోండి .

( టిడిపి సభ్యుల నుండి మరల అభ్యంతరం )

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మాకు మాకు మైక్ ఇచ్చి మీరే మళ్లీ కట్ చేశారు . ఎట్లాగండీ ?

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మీకు మళ్లీ అవకాశం ఇస్తాను . మళ్లీ కూడా అవకాశం ఇచ్చేది ఫెయిరే . దయచేసి కూర్చోండి . ముఖ్యమంత్రిగారూ, మాట్లాడండి . ఇవ్వవచ్చు కట్ చేయవచ్చు . మీకు మళ్లీ అవకాశం ఇస్తాను . కూర్చోండి . ముఖ్యమంత్రిగారూ, మాట్లాడండి . మీరు సహకరించకపోతే బాగుండదు . సహకరించండి . ఇస్తాము కూర్చోండి . చెప్పి మళ్లీ వేరే చెప్పకూడదా ? ఇచ్చాను మళ్లీ కూర్చోండి అన్నాను . రెండూ చెప్పింది ఫైరే కదా ? ఇస్తాము . ఇవ్వకుండా ఉంటామా ? ముఖ్యమంత్రిగారూ, మాట్లాడండి . (అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులను వుద్దేశించి ) మీరు కొంచెం గమ్మున ఉండండి . మీలో మీరు మాట్లాడుకోవద్దు . ఇది ఇద్దరికీ చెబుతున్నాను . మీలో మీరు మాట్లాడుకోవద్దు .

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : మేడమ్, మమ్ములను రెస్పెక్ట్ చేయాలి కదా ? ముఖ్యమంత్రిగారు అడ్డంపడుతున్నారు . ఇది బాగుందా ?

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : రెస్పెక్ట్ చేయాలి కూర్చోండి మళ్లీ ఇస్తాను . కూర్చోండి రాములుగారూ,

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, కొన్ని సంవత్సరాలలో, కొన్ని సమాయాలలో భగవంతుడి దయ అనుకోండి లేకపోతే, ప్రజలయొక్క అదృష్టం అనుకోండి కొన్ని సమాయాలలో కొన్ని మంచి మంచి పనులు జరుగుతూ ఉంటాయి . కొన్ని సమయాలలో అసలు ఏ ఒక్క పని జరగదు . దానికి కారణాలు ఏమిటి అంటే, కారణాలు చెప్పడానికి కొన్ని తెలిసిన కారణాలు ఉంటాయి, కొన్ని తెలియని కారణాలు ఉంటాయి . ఏదైనా కూడా కొన్ని సమయాలలో కొన్ని మంచిపనులు జరుగుతూ ఉంటాయి . ఇంతకుముందు, ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలి . ఒక్క విశాఖపట్టణం స్టీల్ ప్లాంటు సాధించుకోడానికి ఆ రోజులలో దాదాపు 32 మందిని బలిదానం ఇవ్వాల్సి వచ్చింది . ''విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు'' అని ఉద్యమించాల్సిన అవసరం వచ్చింది . ఆ రోజులలో ఇటువంటి పబ్లిక్, ప్రైవేటు పార్టిసిపేషన్ లేదు . సరళీకృత ఆర్థికవిధానం లేదు . ఏ ఒక్క పెద్ద ఫ్యాక్టరీ పెట్టాలన్నా కేవలం గవర్నమెంట్‌కు సంబంధించిన డబ్బు పెట్టాల్సిన అవసరం ఉండేది . ఆ రోజు ఈ ప్రాంతానికి, ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రజల భావోద్వేగాన్ని చూచి, ప్రజల సెంటిమెంట్ చూచి, శ్రీమతి ఇందిరాగాంధీ గారు కేంద్రప్రభుత్వానికి , కావలసిన ఆర్థికవనరులు లేకపోయినా ప్రత్యేకంగా ఇక్కడి భావోద్వేగాన్ని గమనించి విశాఖ ఉక్కు రాష్ట్రానికి కానుకగా అందించారు గానీ అది 32 మంది బలిదానం తరువాత వచ్చింది .

మ.12.10

కాని ఈరోజు బ్రాహ్మణి స్టీల్స్ కడపలో వస్తోంది అంటే, ....

( తెలుగుదేశం సభ్యుల నుంచి పక పక నవ్వులు )

మీరు ఇట్లా చావాల్సిందే. మీరు ఏడ్చుకుంటూ చావాల్సిందే.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి పకపక నవ్వులు )

అధ్యక్షా, ఫ్యాక్టరీకి సంబంధించి చూసినట్లయితే విశాఖపట్నం స్టీల్ ఫాక్టరీకి ఏ మాత్రం తక్కువ సైజు లేని ఫాక్టరీ అది. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు దాదాపు 28000 ఎకరాల భూమిని 10, 12 గ్రామాలను డిస్‌ప్లేస్ చేసి ఇచ్చిన పరిస్థితి వుంటే, ఇక్కడ ఒక్క కుటుంబాన్ని కూడా డిస్‌ప్లేస్ చేయకుండా, ఒక్క హాబిటేషన్‌ను కూడా డిస్‌ప్లేస్ చేయకుండా, ఒక్క ఎకరం కూడా సాగుదలలో వున్న భూమిని అక్వైర్ చేయకుండా ఎడారి లాంటి భూమిని, పూర్తిగా ఎందుకూ పనికిరాని భూమిని, రాళ్లు, గుట్టలతో నిండి వున్న భూమిని 10000 ఎకరాలను ఇవ్వడం జరిగింది.

ఆ విధంగా వారికి 10000 ఎకరాలు ఇస్తే ఇక్కడ ఎన్ని మాటలు మాట్లాడారు ? వారికి కావలసిన పత్రికలు వ్రాస్తాయి, వేల ఎకరాల భూమిని ఇచ్చారట, అక్కడ సెలయేళ్లలో నీళ్లు గల గల పారతాయట. నెమళ్లు నాట్యం చేస్తాయట. అక్కడ నెమళ్లు నాట్యం చేస్తున్నాయో, సెలయేళ్లు గలగలమని పారుతున్నాయో చూసి రండని ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన ప్రతిపక్షాలను అన్నిటినీ అక్కడకు పంపి చూడమంటే కనీసం గడ్డిపోచ కూడా మొలవని భూమిని మిగిలిన పక్షాలకు చెందిన నాయకులు అందరూ చూడడానికి వెళ్లారు. కాని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఒక మహా నాయకుడు ....

డా. నాగం జనార్ధన రెడ్డి : ఎవరు సర్ ఆయన ?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఆయన మహా నాయకుడు నాయనా. ఆయన ఆ డెలిగేషన్‌తో వెళ్లి మిగిలిన వారందరితో విభేదించి ఏకాకిగా మిగిలిపోయి, కనీసం సైట్ కూడా చూడకుండా వచ్చిన పరిస్థితిని గురించి నేను ప్రత్యేకంగా మళ్లీ చెప్పవలసిన పని లేదు. కనీసం ఫాక్టరీ లొకేషన్‌కు కూడా పోకుండా వెనక్కి వచ్చేసారు. అంతకు ముందు రోజు ....

డా. నాగం జనార్ధన రెడ్డి : మీకు దమ్ముంటే ఆ ఫైల్స్‌ను పెట్టండి, నేను నిరూపిస్తాను.

( తెలుగుదేశం, కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అంతకు ముందు రోజు, అంటే ఆ ఫాక్టరీ సైట్‌కు పోక ముందు రోజే ఓబుళాపురం మైన్స్‌కు కూడా వెళ్లారు. ఓబుళాపురం మైన్స్ ప్రస్తుత హక్కుదారుడైన జనార్ధన రెడ్డి గారికి మైనింగ్ లీజు ఇచ్చింది 2002వ సంవత్సరంలో, ఆ రోజు అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ కాదా అని అడుగుతున్నాను. 2002 సంవత్సరం నుంచీ వారు మైనింగ్ చేసుకుంటూ వుంటే, దానికి అందుబాటులో మరో చిన్న ఏరియా కూడా కావాలంటే, నూటికి నూరు పాళ్లు, రూల్స్ ప్రకారం మేము కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేస్తే, కేంద్ర ప్రభుత్వం వారికి ఇస్తే, అదేదో మేము మహాపరాధం చేసినట్లు మీరు మాట్లాడితే, వీరితోపాటుగా వెళ్లిన ప్రతిపక్షాలకు సంబంధించిన నాయకులు అందరూ కూడా ఇందులో ఏమీ పెద్ద ఇర్రెగ్యులారిటీ లేదని అంటే, వారు అన్నారు కాబట్టి మిగిలిన ప్రతిపక్షాల వారందరితో తగువులు పెట్టుకున్నాడు ఈ మహా నాయకుడు.

డా. నాగం జనార్ధన రెడ్డి : మేడమ్, వారు నా గురించే మాట్లాడుతున్నారు, మీరు నాకు కూడా అవకాశం ఇవ్వాలి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఆ విధంగా 2002 సంవత్సరంలో మేజర్ మైనింగ్ లీజు ఇచ్చింది వారైతే, దాని గురించి దేవేందర్ గౌడ్ గారు మాట్లాడతారు. " ఒక వైపు ఓబుళాపురం మైనింగ్ లీజు అంతా ఒకరికే అప్పగించారు. " 2002వ సంవత్సరంలో అధికారంలో వున్నది ఎవరు ? ఎవరు అప్పగించారని అడుగుతున్నాను. 2002వ సంవత్సరంలో మీరు ఇచ్చిన లీజు కరెక్టే కాని మేము ఇచ్చింది తప్పొచ్చిందా ? 2002లో మీరు ఇచ్చింది ఎంత కరెక్టో, 2005లో మేము ఇచ్చింది కూడా అంతే కరెక్ట్. మీరు చేసింది కరెక్ట్, ఇంకొకడు చేసిందేమో తప్పు. ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను.

మీరు 2002లో మైనింగ్‌కు లీజు ఇవ్వకపోతే జనార్ధన రెడ్డి అనే పెద్ద మనిషి అక్కడకు రావలసిన అవసరమే లేదు కదా. 2006వ సంవత్సరంలో తాను వేల కోట్ల రూపాయలతో ఒక పరిశ్రమను పెడతాను అంటే, పరిశ్రమ వస్తోందని ఇచ్చాము. మరి మీరేమైనా పరిశ్రమ కోసమని ఇచ్చారా ? మీరు చేసేవన్నీ కరెక్టుగా కనపడతాయి. గురివింద గింజకు దాని క్రింద నలుపు తెలియదట. ఎవరండీ చెప్పింది ? నోటికి ఎట్లా వస్తే అట్లా మాట్లాడడం మాత్రం వస్తుంది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్ : మీకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినపుడు మీరు కౌంటర్ ఇచ్చుకోండి కాని ఇది పద్ధతి కాదు. ప్రతి మాటకూ కౌంటర్ చెబుతానని అనడం కరెక్ట్ కాదు.

( తిరిగి అంతరాయం )

ఇటు వైపు నుంచి కాని, అటు వైపు నుంచి కాని, ఎవరు మాట్లాడినా సభ్యతగా మాట్లాడాలి.

( తిరిగి అంతరాయం )

నరేంద్రకుమార్ గారు, మీరు ఆ విధంగా సందులోకి వచ్చి మాట్లాడడం కరెక్టా ?

( తిరిగి అంతరాయం )

మ. 12.20

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, వారు నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని అన్నానుతప్ప, నేను బెదిరించడం లేదే. ఆ మాట అన్ పార్లమెంటరీనా? అది తప్పు మాటా? నోటికి ఏది వస్తే అది మాట్లాడరాదుకదా?

( గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్ః మీరు మాట్లాడేటప్పుడు ఆ డిమాండ్ చేయండి. ప్రస్తుతం కూర్చోండి. దయచేసి కూర్చోండి. కూర్చోండి. మాటకు వెంటనే కౌంటర్ ఇవ్వాలని కోరితే ఎలా? ఒక మాట మాట్లాడితే వెంటనే కౌంటర్ ఇస్తున్నారు. మాటకు వెంటనే కౌంటర్ ఇస్తారా? ఒక్కోమాటకి కౌంటర్ ఇవ్వడానికి ఇది ఏమైనా డిబేటా? డిబేట్ కాదు కదా?

( అంతరాయం )

మీరు కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ః చర్చించే దమ్ము లేదు.

శ్రీ ఇ. దయాకరరావుః ఫైల్స్ పెట్టమనండి.

( ఈ సందర్భంలో శ్రీ నోముల నర్సింహయ్య మాట్లాడసాగారు )

మేడం డెప్యూటీ స్పీకర్ః సలహా అడుగుతాము. అప్పుడు మాట్లాడండి. దయచేసి సభ్యులందరూ కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఒక్క బ్రాహ్మణీ స్టీల్స్ విషయంలో కాదు. తమ ద్వారా నర్సింహయ్యగారితో చెప్పేదేమంటే, అటు నుండి వారు అన్ని విషయాలు మాట్లాడారు. ఒక్క ఓబులాపురం మైన్ ఏమిటి? ఇంకా గ్యలాక్సీ ఉంది, తరువాత బాక్సైట్‌కి వస్తాము. వారు చేసినవాటికి మేము జవాబు చెబుతాము. వారు మాట్లాడేటప్పుడు నర్సింహయ్యగారు ఇదే మాట చెప్పి ఉండవచ్చుకదా? వారు మా మీద బురద చల్లి వెళ్లవచ్చా? ఎలా? అది ఎలా ఒప్పుకుంటాము? ఓబులాపురం మైన్స్ కంపెనీ, బ్రాహ్మణీ స్టీల్స్ మాత్రమే కాదు. మరొక స్టీల్ ఫ్యాక్టరీ కూడా రెండు మిలియన్ టన్నుల కెపాసిటీతో కడపలో పెట్టడానికి ముందుకు వచ్చింది.

( శ్రీ ఇ. దయాకరరావు ' మన కొడుకుదా' అని అనసాగారు )

ఆ పేరు మరచిపోయాను. బి.ఎం.ఎం., కంపెనీకి సంబంధించిన ప్రమోటర్ దినేష్, యువకుడు దాదాపు 30 నుండి 40 సంవత్సరాల వయస్సువారు ముందుకు వచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారు అనుకూలమయిన పరిస్థితులు వారికి ఉన్నాయని బళ్లారికి సంబంధించిన వారు ఈ రోజు బయట నుండి వచ్చి ఐరన్‌ఓర్ చెన్నైపోర్ట్‌కో, కృష్ణపట్టణం పోర్ట్‌కో తీసుకువెళ్లి అక్కడ నుండి ఎక్స్‌పోర్ట్ చేస్తున్నారు. వీరు గూడ్స్‌రైలు ద్వారా ఎక్స్‌పోర్ట్ చేయవలసి వస్తుంది. ఆ రైల్వే లైన్ వయా గుంతకల్, కడప, రేణిగుంట మీదుగా చెన్నైకో, కృష్ణపట్టణానికో పోవలసి వస్తుంది. మనకు ఉన్న అదృష్టం ఏమంటే, ఆ రైల్వే ట్రాక్ వెళుతున్న దారిలో అనంతపురం జిల్లాకి సంబంధించిన తాడిపత్రి స్థలాలు కొన్ని ఉన్నాయి. కడప జిల్లాకు సంబంధించిన ముద్దనూరు, జమ్మలమడుగు, కడప ఇటువంటి స్థలాలు ఉన్నాయి. large tracks of totally barrel lands ఉన్నాయి. ఎందుకూ పనికిరానీ భూములన్నీ ఆ ప్రాంతంలో ఉన్నాయి. వందలు కాదు, వేల ఎకరాలు ఉన్నాయి. ఈ రోజు సారవంతమైన భూముల్లో ఫ్యాక్టరీలు రావాలంటే కష్టమైన పని. ఇంత పనికిమాలిన భూములు అక్కడ ఉన్నాయి కాబట్టి ఇక్కడకు ఎవరో వచ్చి ఫ్యాక్టరీ పెడతామంటే...

( శ్రీ ఇ. దయాకరరావు ' ఎవడో వాడు ' అని అనసాగారు )

నువ్వు రా నాయనా, ఏమైనా ఫ్యాక్టరీ పెట్టాలంటే నువ్వు రా ( శ్రీ ఇ. దయాకరరావుని ఉద్దేశించి)ఇంతకుముందు తెలుగుదేశం హయాంలో మైన్స్ ఎవరు ఇచ్చారో చంద్రబాబునాయుడుని అడుగు. 2002వ సంవత్సరంలో నీకు ఎందుకు చంద్రబాబునాయుడు ఇవ్వలేదో, ఆయనకి జనార్ధనరెడ్డి ఎందుకు కనబడ్డారో, నువ్వు ఎందుకు ఏ కారణం వల్ల కనబడలేదో అడుగు. నీ ప్రక్కనే ఉన్నారుకదా, వారిని అడుగు?

( శ్రీ ఇ. దయాకరరావు మాట్లాడసాగారు )

చాలు లే కూర్చో, ఏమి నువ్వు చెప్పేది, ఊరికే మాట్లాడుతున్నావు. చాలులే, కూర్చోవయ్యా. ఏంటి నువ్వు?

(ఈ సందర్భంలో గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడాసాగారు) కూర్చోవయ్యా, ఎందుకు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఎవరిని దబాయిస్తున్నావు?

( అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్ః ఏమి మాట్లాడతారు అంటే వారు మాట్లాడిన తరువాత తెలుస్తుంది. దానికి కౌంటర్ ఇవ్వాలా? మీకు అవకాశం ఇచ్చినప్పుడు కౌంటర్ ఇచ్చుకోండి. ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు ఏమి మాట్లాడుతున్నారుఅని అంటే ఏమి చెప్పాలి? మాట్లాడవద్దుఅని చెప్పడానికి లేదు కదా. మీరు చెప్పేది ఏమిటి? మాట్లాడవద్దని అంటారా?

( అంతరాయం )

మాట్లాడవద్దు అంటారా? మీరు మాట్లాడేది ఏమీ వినబడడం లేదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు)ః అధ్యక్షా, మా రిక్వెస్ట్ ఏమంటే, తెలుగుదేశం పార్టీ సభ్యులను ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మాట్లాడమనండి. వారు డీవియేట్ చేస్తున్నారు. రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. ఎందుకు డీవియేట్ అవుతున్నారో, ఎందుకు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారో తెలియడం లేదు. ఆబ్వియస్‌గా వారి రన్నింగ్ కామెంటరీకి రియాక్ట్ కావలసి వస్తుంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత ప్రతిపక్ష నాయకులు రియాక్ట్ అవుతారు. లేదు, ఇప్పుడే డిస్టర్బ్ చేయాలంటే వారికే వదులుతాము. మేము చేయవలసిన పని చేస్తాము. దయచేసి వారిని వినవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత ప్రతిపక్ష నాయకులను మాట్లాడమనండి, మాకు అభ్యంతరం లేదు. దయచేసి డిస్టర్బ్ చేయవద్దని చెబుతున్నాను.

( అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్ః దేవేందర్‌గౌడ్‌గారూ, ఒక్క నిమిషం మాట్లాడి మీ పార్టీ వారిని కూర్చోబెట్టండి. మీరు సీనియర్ సభ్యులు. దయచేసి వారికి చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః చిన్న క్లారిఫికేషన్ క్వశ్చన్ అవర్‌లో వచ్చింది. మీరు ఒకటి క్లారిఫై చేయండి..( మైక్ కట్ అయింది)

( అంతరాయం )

( ఈ సందర్భంలో గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరుకున్నారు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః వారు ఇలా మాట్లాడితే ఎలా?

( అంతరాయం )

**మ. 12.30**

(స్పీకర్ పోడియం వద్దనున్నతెలుగుదేశం గౌరవ సభ్యులు "ముఖ్యమంత్రి నియంతృత్వ వైఖరి నశించాలి"......'గిరిజనుల హక్కులను కాలరాస్తున్న ఈ ప్రభుత్వం నశించాలి'....... "గిరిజనులను ★★ * ఈ ప్రభుత్వం నశించాలి".... 'సిఎమ్ వైఖరి నశించాలి' అంటూ నినాదాలివ్వసాగారు )

శ్రీ ధర్మాన ప్రసాద రావుః మేడమ్ డెప్యూటీ స్పీకర్, ఉదయం క్వశ్చనవర్ సందర్భంలో వచ్చిన వాదనలో హౌస్ ప్రొసీజర్స్‌కి, బిజినెస్ రూల్స్‌కి వ్యతిరేకంగా కొంతమంది సభ్యులు...... ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు కొన్ని ఆరోపణలు చేసి ప్రభుత్వం మీద, ప్రభుత్వంలో వుండే వ్యక్తుల మీద ఆ ఆరోపణలు చేసిన సందర్భంగా దానిని క్లారిఫై చేయాల్సిన అవసరముంది. ఈ విషయం కేవలం రికార్డులలోనే కాకుండా రాష్ట్రంలో వుండే ప్రజానీకానికి కూడా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వెళ్లింది. అలాంటి సందర్భాలలో ఆరోపణలు ఎదుర్కొన్నవారు దానిని క్లారిఫై చేస్తూ సభలో చెప్పుకోవడానికి అవకాశముంది. అలాంటి సాంప్రదాయాలు గతంలోనూ వున్నాయి. నేడు కూడా అలాంటి సందర్భంలోగౌరవ ముఖ్యమంత్రి గారు ఆ విషయాన్ని క్లారిఫై చేసే ప్రయత్నం చేస్తున్నారు. కాని ప్రధాన ప్రతిపక్షం వారు ఎట్టి పరిస్థితులలోనూ ఆ విషయాన్ని ప్రజలకు చెప్పుకోవడానికి అవకాశమివ్వకుండా అడ్డుపడిన పరిస్థితి కనిపిస్తున్నది. అటువంటి పరిస్థితులలో మేము ప్రజలకు ఆ విషయాన్ని వివరించే మా బాధ్యతను విస్మరించడానికి అంగీకరించలేము కనుక ఈ విషయాన్ని ప్రజలకు క్లారిఫై చేసే అవకాశం మాకు ఇవ్వాలి. ఎందుకంటే ఆ విషయంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ఉండజాలదు. అందుచేత ప్రభుత్వం ఆ విషయాన్ని ప్రజలకు వివరించే తన బాధ్యతను నిర్వర్తించడంలో అడ్డుపడుతున్న వారిని అలా అడ్డుపడకుండా వాళ్లను కూర్చోమని మీరు చెప్పండి. సహకరించమని చెప్పండి. ప్రభుత్వం చెప్పే వాస్తవాలు వినమని చెప్పండి. అలా సహకరించని సందర్భంలో ప్రభుత్వం గత్యంతరం లేని పరిస్థితులలో అవసరమైతే వారిని సస్పెండ్ చేస్తూ రిజల్యూషన్ మూవ్ చేయడం జరుగుతుంది. Deputy Speaker Madam, I beg to move:

## ప్రభుత్వ తీర్మానం

## టిడిపి సభ్యుల సస్పెన్షన్ గురించి

* Expunged as order by the Chair

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Deputy Speaker be suspended from the service of the House for today

Smt Padala Aruna
Sri Ch.Ayyanna Patrudu
Sri Ch. Babu Ramesh
Sri Karnam Balram
Sri Nara Chandra Babu Nidu
Sri Errabelli Dayakar Rao
Sri T. Devender Goud
Sri M. Govinda Reddy
Sri B.C. Govindappa
Sri K. Harishwar Reddy
Sri K. Jogulu
Sri P. Keshav
Smt L Lalitha Kumari
Sri A.S. Manohar
Sri S. Maruti
Sri V. Narender Reddy
Sri D. Narendra Kumar
Sri Ch. Rajeshwar Rao
Sri P. Ranganayakulu
Sri Ch. Satyanarayana Murthy
Sri G. Sayanna
Smt. A. Sridevi
Smt. P. Sujatha
Smt. A. Uma Madhava Reddy
Sri D. Uma Maheswara Rao
Sri Ch. Venkata Rao

DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Deputy Speaker be suspended from the service of the House for today.

Smt Padala Aruna
Sri Ch.Ayyanna Patrudu
Sri Ch. Babu Ramesh
Sri Karnam Balram
Sri Nara Chandra Babu Nidu
Sri Errabelli Dayakar Rao
Sri T. Devender Goud
Sri M. Govinda Reddy
Sri B.C. Govindappa
Sri K. Harishwar Reddy
Sri K. Jogulu
Sri P. Keshav
Smt L Lalitha Kumari
Sri A.S. Manohar
Sri S. Maruti
Sri V. Narender Reddy
Sri D. Narendra Kumar

Sri Ch. Rajeshwar Rao
Sri P. Ranganayakulu
Sri Ch. Satyanarayana Murthy
Sri G. Sayanna
Smt. A. Sridevi
Smt. P. Sujatha
Smt. A. Uma Madhava Reddy
Sri D. Uma Maheswara Rao
Sri Ch. Venkata Rao

(PAUSE)

The motion was carried and the Members named by the Hon'ble Deputy Speaker were suspended from the service of the House for 13th day of March, 2008.

MADAM DEPUTY SPEAKER: I request the Hon'ble Members, who are named and suspended from the service of the House to kindly leave the House.

(At that stage, with the permission of the Hon'ble Deputy Speaker, the Marshals cleared the suspended Members from the House)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః దురదృష్టం అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షపార్టీ ఏదోవిధంగా వైల్డ్ అలిగేషన్స్ మా పైన పెట్టి కనీసం మేం జవాబు చెప్పుకోవటానికి అవకాశం కూడా ఇవ్వకుండా ఈ విధంగా ప్రవర్తించటం దురదృష్టకరం.

(ఈ సందర్భంగా సిపిఎం పక్షనాయకులు శ్రీ నోముల నర్సింహయ్య మరియు సభ్యులు శ్రీ ఎమ్.గఫూర్ తమకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని మేడమ్ డెప్యూటీ స్పీకర్‌ను అభ్యర్థించసాగారు.)

మేడమ్ డెప్యూటీస్పీకర్ః ముఖ్యమంత్రి గారిని పూర్తి చేయనివ్వండి......

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, వాళ్లనుకుంటున్నారు....... వాళ్లిష్టమొచ్చినట్లు ఎంత ఇర్రెస్పాన్సిబుల్‌గా వీలుంటే అంత ఇర్రెస్పాన్సిబుల్‌గా మాట్లాడదాం అనుకుంటున్నారు........ అలా మాట్లాడిన తరువాత కనీసం ప్రభుత్వానికి జవాబు చెప్పుకోవటానికి అవకాశమివ్వకపోతే అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు అధ్యక్షా? ఇవ్వాళ గమనించండి. వాళ్లేమో పూర్తిగా నీలాపనిందలు వేస్తూ ఏదంటే అది మాట్లాడారు. వారు వేసిన నీలాపనిందలపై మేం జవాబు చెప్పుకోవడానికి మాకు అవకాశముండదా? వాళ్లేమన్నారు అధ్యక్షా? ★★ ఆ కంపెనీలో వున్న భాగస్వాములెవరు? మన రాష్ట్రానికి సంబంధించి ఆ కంపెనీలో వున్న ముఖ్యమంత్రి బంధువులెవరు? ఆ వివరాలు మీరైనా చెప్పండి...... లేకపోతే మేమైనా చెబుతామన్నారు. మరోవైపు ఓబులాపురం మైన్స్ ఎవరికి అప్పగిస్తారు? ఇంకొక కంపెనీలో పెట్టి రు. 40 వేల కోట్ల రూపాయల విలువైన గెలాక్సీ గ్రానైట్స్ మొత్తం ★★ మొత్తం లక్ష కోట్ల విలువైన అల్యూమినియం ★★ ముసుగేమో అల్‌ఖైమాది....... మన రాష్ట్రానికి సంబంధించి ఆ కంపెనీలో వున్న వారి పేర్లు ప్రభుత్వం చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్నికోరుతున్నామని చెబుతూ వారు బైటికి పోతూ పోతూ మా మీద బురద చల్లితే మేం ఆ బురదను కడుక్కోవాలా లేదా అధ్యక్షా?

అధ్యక్షా, గ్రానైట్ విషయం.......

(సిపిఎం పక్షనాయకులు శ్రీ నోముల నర్సింహయ్య మరియు సభ్యులు శ్రీ ఎమ్.ఎ.గఫూర్‌లు మాట్లాడడానికి ప్రయత్నించసాగారు....)

నేను మాట్లాడిన తరువాత మీరు జవాబు చెబుదురు నర్సింహయ్య గారూ........ నన్ను కంప్లీట్‌చేయనివ్వండి...... నేను ప్రధాన ప్రతిపక్షపార్టీ వారి గురించి చెబుతున్నాను. మీ గురించి మాట్లాడలేదు కదా? మీకు వ్యతిరేకంగానో, అనుకూలంగానో నేను మాట్లాడడం లేదు కదా?As of now, there is nothing against you నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి..... నాకేమీ అభ్యంతరం లేదు..... ప్రధాన ప్రతిపక్ష పార్టీ వారు నా పైన బురద చల్లితే నేనేను ప్రజలకు జవాబు చెబుతున్నాను. All this is getting openly transmitted through out the State. దానికి జవాబు చెప్పుకోవలసిన అవసరం నాకుంది. ఈ గెలాక్సీ గ్రానైట్‌లో మరో అరవై వేలకోట్ల రూపాయలు దోచుకున్నారంటున్నారు. ఈ గెలాక్సీ గ్రానైట్‌ను అంతకుముందున్న తెలుగుదేశం పార్టీ వారు అధికారంలో వున్నప్పుడు ఆక్షన్ పెట్టి ఆ ఆక్షన్ లో లీజ్‌కిచ్చివున్నారు. అంటే సమ్ సార్ట్ ఆఫ్ సబ్ లీజుకిచ్చారు. వాళ్లు ఇప్పుడంటారు...... మేం పెట్టిన ఆక్షన్ ప్రకారమైతే ఏ 50 వేల కోట్లో లేక 60 వేల కోట్ల రూపాయలో గవర్నమెంటుకు వచ్చేది. దానిని మీరు దోచుకు తింటున్నారని ఇప్పుడంటున్నారు.....

మ. 12.40

వాళ్లు చేసిన లీజు, వాళ్లు చేసిన ఆక్షన్స్ అంత కరెక్టుగా వుంటే, ఆ రూ. 40 వేల కోట్లో, 50 వేల కోట్లో గవర్న మెంటుకు వచ్చేదై వుంటే, మరి క్యాన్సిలేషన్ చేసింది ఎవరు అధ్యక్షా? అంతకు ముందు వాళ్లు చేసిన ఆక్షన్స్‌ను మళ్లీ వాళ్లే క్యాన్సిల్ చేశారు. ఆ క్యాన్సిలేషన్‌కు వ్యతిరేకంగా .....

శ్రీ నోముల నర్సింహయ్య : వాళ్లు (తెలుగుదేశం పార్టీ సభ్యులు) వెళ్లిపోయారు కదా బయటకు, మళ్లీ ఇదంతా ఎందుకు సార్?

డా. వై. యస్. రాజశేఖర్ రెడ్డి : అంటే వాళ్లు మామీద బురదజల్లి పోవచ్చు . ఈ విషయాలన్నీ మేము ప్రజల కోసం చెప్పవలసిన అవసరం వుంది నర్సింహయ్యా ! మేము ప్రజల కోసం చెప్పాలి కదా, తెలుగు దేశం పార్టీ కోసం కాదు మేము చెప్పవలసింది . తెలుగుదేశం పార్టీకి అలవాటైపోయింది పూర్తిగా నీలాపనింద నలు వేసి వెళ్లిపోవడం . మేము జవాబు చెప్పవలసింది రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం పార్టీకి కాదు. తెలుగు దేశం పార్టీకి మేము జవాబు చెబుతున్నామని మీరు పొరపాటు పడుతున్నారు. మేము వారికి కాదు జవాబు చెప్పేది, రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పవలసిన అవసరం మాకుంది. ఏమి జరిగిందో రాష్ట్ర ప్రజలకైతే చెప్పాలి కదా .

ఈ గెలాక్సీ గ్రానైట్స్ కు సంబంధించి అంతకు ముందు వాళ్లు చేసుకున్న అగ్రిమెంటును క్యాన్సిల్ చేసింది 17.03.2003 నాడు . మరి ఆ 17.03.2003 నాడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎవరున్నారు? వాళ్ల ప్రభుత్వమే వుంది అప్పుడు . రూ. 40 వేల కోట్లని, 50వేల కోట్లని, 60 వేల కోట్లని నోటికి ఇష్టమొచ్చి నట్లు మాట్లాడుతున్నారు కదా, ఇంత ఆదాయం వచ్చే దాన్ని మీరే క్యాన్సిల్ చేసి, మళ్లీ ఇప్పుడు కొత్తగా అగ్రి మెంట్ ఎంటర్ అయ్యారని మమ్ములను అంటున్నారు. మీరు చేసిన క్యాన్సిలేషన్‌కు వ్యతిరేకంగా వాళ్లు కోర్టుకు పోతే, కోర్టులో ఉన్న పెండెన్సీని ఏదో ఒక విధంగా క్లియర్ చేయించుకుని, మళ్లీ ఈ గెలాక్సీ గ్రానైట్స్‌కు గ్లోబల్ టెండర్స్ ద్వారా సబ్‌లీజ్‌కు ఇప్పించిన మాట వాస్తవమని అంటున్నాను నేను. నాలుగైదు బ్లాక్స్‌గా చేసి, డిఫరెంట్ బ్లాక్స్‌కు టెండర్లు పిలిస్తే, ఇంకా రెండు బ్లాక్స్‌కు ఎవ్వరూ రాలేదు. ఇప్పుడు మేము చేసిన దాని

ప్రకారం, ఇంతకు ముందు మంత్రిగారు కూడా హౌస్‌లో చెప్పారు, మినిమమ్ లెక్కేసినా కూడా ప్రతి సంవత్స రమూ రూ. 12 కోట్ల నుంచి రూ. 18 కోట్ల ఆదాయం గవర్నమెంటుకు వస్తుంది. ఒకవేళ ఇంతకంటె ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉండి వుంటే, మీకు సంబంధించిన వాళ్లు చాలా మంది మైనర్స్ వున్నారు కదా వారితో ఎందుకు కోట్ చేయించలేదు? టెండర్స్ ద్వారానే కదా ఈ బిడ్స్‌ను కాల్ చేసింది, why didn't you come ? పూర్తి స్థాయిలో మేము ఎంతో పారదర్శకంగా వ్యవహారం చేస్తే, ఏదో తప్పు చేశారు, దోచుక తింటున్నారని అంటున్నారు. దోచుక తింటున్నారు, దోచుక తింటున్నారు అని అంటున్నారు, ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? వాళ్లు దోచుకతిన్నట్లుగా అందరూ అదే విధంగా దోచుక తింటారనుకుంటే దానికి నేనేమీ చేయలేను. వాళ్లు అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాలలో కేవలం దోచుకతినడం తప్ప మరొక్కటి చేయ లేదు. ఇదేమిటో నాకు అర్థమే కావడం లేదు, మాట ఎత్తితే, నోరు తెరిస్తే – ముఖ్యమంత్రి , ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ఇప్పుడేదో విపరీతంగా డబ్బులు సంపాదించుకుంటు న్నారనే పద్ధతిలో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది నాకు అర్థమే కావడం లేదు, నేను నిక్కర్లు వేసుకుంటున్నప్పటి నుంచీ కూడా నేను Income Tax Assessee నైతే , ఇదేమిటి వీళ్లు నాగురించి, నా కుటుంబ సభ్యుల గురించి ఈవిధంగా మాట్లాడతారు, నేను రెండు ఎకరాల వాణ్ణి కాదు కదా – అని నాకు ఎప్పుడూ అనుమానంగానే ఉంటోంది. నేను రెండు ఎకరాల వాణ్ణి కాదు కదా అధ్యక్షా ! నోటికి వచ్చినట్లు మాట్లాడడం, ఇంతకంటె ఇంకొక దృష్టాంతం ఏమైనా వుందా? ఇంకొక ఉదాహరణ వుంటుందా?

అల్యూమినియం ఫ్యాక్టరీకి సంబంధించి ఇంతకు ముందు కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ...... ఒరిస్సా స్టేటులో బాగా మంచి అల్యూమినియం డిపాజిట్స్ వున్నాయి, మన టోపోగ్రఫీ, జియో గ్రాఫికల్ ఫార్మేషన్ ప్రకారం, మన రాష్ట్రంలో అల్యూమినియం డిపాజిట్స్ ఒరిస్సా రాష్ట్ర బోర్డర్‌లో కొన్ని స్క్వేర్ కిలోమీటర్లతో మాత్రమే విస్తరించి వున్నాయి. మిగిలిన అన్ని డిపాజిట్స్ కూడా ఛత్తీస్‌ఘడ్ లేదా ఒరిస్సా రాష్ట్రా లలోనే వున్నాయి, సరిగ్గా మనకున్న ఐరన్ ఓర్ డిపాజిట్స్ ఉన్నట్లు . ఓబులాపురం మైన్స్ విషయంలో , ఈ గ్రామం ఇది రాయదుర్గం సెగ్‌మెంట్‌లో ఉందనుకుంటాను, అక్కడ కేవలం ఒకటి, రెండు గ్రామాలలో, కొన్ని సర్వే నెంబర్లలో – సరిగ్గా కర్ణాటక బోర్డర్‌కు కేవలం కొన్ని అడుగుల దూరంలో ఉంటుంది – ఆ ప్రాంతంలో మాత్రమే ఈ ఐరన్ ఓర్ డిపాజిట్స్ విస్తరించి వున్నాయి. యాక్చువల్‌గా ఈవాళ్టికి కూడా మన రాష్ట్రంలో ప్రొడ్యూస్ అవుతున్న ఐరన్ ఓర్ టోటల్ ప్రొడక్షన్‌కు పది రెట్లు ప్రక్కన కర్ణాటక రాష్ట్రంలో ప్రొడ్యూస్ చేస్తారు. మన రాష్ట్రంలో ప్రొడ్యూస్ అయ్యేది కర్ణాటక రాష్ట్రంలో ప్రొడ్యూస్ అయ్యే దాంట్లో పదో వంతు మాత్రమే. అలాగే ఇక్కడ వున్న బాక్సైట్ డిపాజిట్స్ కూడా . మేజర్ బాక్సైట్ డిపాజిట్స్ ఒరిస్సాలో వున్నాయి. చాలా తక్కువగా బాక్సైట్ డిపాజిట్స్ విశాఖపట్నం జిల్లాలో ఒరిస్సా బోర్డర్‌లో వున్నాయి. వాటిని ఎక్స్‌ప్లాయిట్ చేయాలని తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండగా బాగానే ప్రయత్నం చేశారు. అంతకు ముందున్న చట్టాల ప్రకారం ట్రైబల్ ఏరి యాస్‌లో వున్న ఈ డిపాజిట్లను either Scheduled Tribes కు సంబంధించిన వాళ్లయినా మైన్ చేయాలి లేదంటే గవర్నమెంట్ కంపెనీనైనా మైన్ చేయాలి. ఇంత మేజర్ మైన్స్‌కు సంబంధించి కొన్ని వందల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితుల్లో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు సంబంధించిన కంపెనీలు ఏమీ కూడా మైనింగ్ చేయడానికి రాలేదు. మేము వందల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి ఈ మినరల్స్‌ను ఎక్స్‌ప్లా యిట్ చేయగలం, వాటిని బయటకు తీసిన తర్వాత దానికి వ్యాల్యూ యాడెడ్‌గా ఏదైనా ఫ్యాక్టరీలు పెట్టి అల్యూ మినియం తయారు చేసేంత లెవెల్‌లో ఫ్యాక్టరీలు పెడతామని షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఓనర్‌షిప్‌లో వున్న కంపెనీల వారె వ్వరూ రాలేకపోయారు. అంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఈ గనులను ఏదో ఒక విధంగా ఎక్స్‌ప్లాయిట్ చేయించాలని చాలా మంది ప్రయత్నం చేశారు. 24.05.2000 నాడు విశాఖపట్నంలో

ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ మీటింగు జరిగింది. ఆరోజు కూడా అధికారంలో వున్నది తెలుగుదేశం పార్టీయే, ఆ ట్రైబల్ అడ్వయిజరీ కమిటీలో మెంబర్‌గా భాంజ్‌దేవ్ నెంబర్ వన్ పేరులో వున్నారు, ఈయన తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే. ఇంకా తొమ్మిది మంది సభ్యులున్నారు. ఆ మీటింగులో Sri Bhanjdev-Agreed, Sri Srinivas Rao-Agreed, Smt Hymavati-Agreed, Sri Ramesh Rathod-Agreed, Sri Gummadi Narsaiah-Agreed, Sri N. Gopala Rao-Agreed, Sri T. Venkateshwarlu-Agreed, Sri G Nagesh-Agreed, Sri M. Satyanarayana-Agreed, Sri S. Venkateshwar Rao-Neutral. యస్. వెంకటేశ్వరరావు అనే మెంబర్ మాత్రం న్యూట్రల్‌గా వున్నారు. తొమ్మిది మంది అగ్రీ అయితే ఒక్క యస్. వెంకటేశ్వరరావు మాత్రమే న్యూట్రల్‌గా వున్నారు. Sri Sunnam Rajaiah-Disagreed. ఒకరు neutral , తొమ్మిది మంది agree, ఒకరు disagree . దేనికి? what for ?

The Chairperson and Hon'ble Minister while summing up discussions, that the following amendments to Act of 1970 as suggested by the Advocate-General are as under;

A) After clause (d) in Section 2, the following shall be inserted:

"(d)(d) The Person does not include State Government or the Central Government."

B) After Clause 'a' to Sub-Section 1 (3), the following shall be inserted:

ఉ.12.50

"Notwithstanding anything contained in this regulation or any other law, judgment, decree or order of any Court, it shall be lawful for the State Government to acquire or grant any interest in the land including sub-soil rights for reconnaissance, permit or prospecting licence or mining lease for major minerals to any persons or organization whether or not under Central or State Government, has been supported by majority members on the following grounds:

Adequate compensation to be paid for the displaced and affected tribal people for providing non-technical jobs to the local tribal youths."

అధ్యక్షా, జిస్ట్ ఏమిటంటే, ట్రైబల్ ఓనర్‌షిప్ ఉన్న కంపెనీలు, పెద్ద మైన్స్‌ని ఎక్స్‌ప్లాయిట్ చేసే లెవల్‌కు రావడం లేదు. ఈ ట్రైబల్ ఏరియాస్‌లో ఉన్న మినరల్ రిసోర్స్ అంతా అన్‌ఎక్స్‌ప్లాయిటెడ్‌గా మిగిలిపోతుందనే ఉద్దేశ్యంతో దేశానికి, రాష్ట్రానికి సంబంధించిన ఖనిజసంపద భూగర్భంలోనే ఉంటుందని, ఎందుకూ కొరగాకుండా మిగిలిపోతుందని, దానిని పూర్తిగా ఎక్స్‌ప్లాయిట్ చెయ్యడానికి ట్రైబల్ కంపెనీలు రావడం లేదు కాబట్టి గవర్నమెంట్ కంపెనీలు అయినా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవాలనే పద్ధతిలో వాళ్లు ఆ రోజు అమెండ్‌మెంట్‌కి ప్రపోజ్ చెయ్యడం జరిగింది. గవర్నమెంట్ కంపెనీలు కాకుండా ప్రైవే ట్ కంపెనీలు ఎక్స్‌ప్లాయిట్ చేసుకున్నా ఇబ్బందులు లేవని వాళ్లు అమెండ్‌మెంట్ చేసుకున్నారు. Ultimate గా it has not seen the light of the day. వాళ్ల ఆలోచనలు ఎట్లా ఉన్నాయో చెబుతాను. ట్రైబల్ కంపెనీలు, గవర్నమెంట్ కంపెనీలు మాత్రమే ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి ఉన్న పవర్సను మార్చి, ప్రైవేట్ వ్యక్తులు కూడా ఎక్స్‌ప్లాయిట్ చేసుకోడానికి అవకాశం కల్పించాలనే పద్ధతిలో వాళ్లు ఆ విధంగా వ్యవహరించారు. అది చాలా పద్ధతిగా ఉంది, చాలా కరెక్ట్‌గా జరిగిందని మాట్లాడుతున్నారు. ఇవ్వాళ మేము చేసింది ఏమిటి? దీనికి సంబంధించి ట్రైబల్ కంపెనీలు ఏవీ ముందుకు రాలేదు కాబట్టి A.P.Mineral Development Corporation, a wholly

owned Public Undertaking of State Government-- ఈ పబ్లిక్ అండర్‌టేకింగ్ కంపెనీతో, గవర్నమెంట్ కంపెనీగా మైనింగ్ చేయించి .....

అధ్యక్షా, ప్రైవేట్ వ్యక్తులు ఎవరైనా ట్రైబల్ ఏరియాస్‌లో మైనింగ్ చేస్తే, ట్రైబల్స్ ఎక్స్‌ప్లాయిట్ చేయబడతారేమో, వారికి సంబంధించిన ఇంట్రెస్ట్స్ దెబ్బతింటాయనే పద్ధతిలో ఆ చట్టం ఉంది. ఆ చట్టం పరిధి మేరకే, గవర్నమెంట్ వ్యవహరిస్తుంది. గవర్నమెంట్ ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కలలో కూడా చెయ్యదు. గవర్నమెంట్ కంపెనీ బాధ్యతగా పనిచేస్తుంది. బాధ్యతాయుతంగా మినరల్ ఎక్స్‌ప్లాయిట్ చేస్తుందనే ఉద్దేశ్యంతో , ట్రైబల్ కంపెనీలు లేవు కాబట్టి కనీసం గవర్నమెంట్ కంపెనీలైనా మైనింగ్ చెయ్యాలని ఆ విధంగా చేశారు. మైనింగ్ చేసిన తరువాత ఏమి చెయ్యాలి? వట్టి మైన్ తీసుకొని, మినరల్ ఎవరికో ఒకరికి అమ్మాలి కదా! మినరల్ అమ్మాలంటే రెండు రకాల పద్ధతులున్నాయి. డైరెక్ట్‌గా మినరల్‌ను ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యడం లేదా అంటే, value addedగా ఫ్యాక్టరీలు తీసుకురావడం.

అధ్యక్షా, తప్పనిసరి పరిస్థితులలో గవర్నమెంట్ కంపెనీలతో మైన్ చేయించాము. గవర్నమెంట్ కంపెనీలే మళ్లీ ఫ్యాక్టరీలు పెట్టాలంటే కష్టం కదా! కావలసిన పెట్టుబడులు గవర్నమెంట్‌కి లేవు. సరళీకృత ఆర్థిక విధానాల వల్ల ఏ ఒక్క చోటైనా గవర్నమెంట్ ఇటువంటి మేజర్ ఫ్యాక్టరీస్‌ను పెట్టించే నిర్ణయం తీసుకోవడం లేదు. రాష్ట్రప్రభుత్వానికున్న ఫైనాన్షియల్ కన్‌స్ట్రెయింట్స్ వల్ల అసలు అవకాశమే లేదు. కాబట్టి ఏ.పి.యం.డి.సి, మైన్ లో ఎక్స్‌ట్రాక్ట్ చేసిన మినరల్‌ను either బయట వారికి ఎవరికైనా అమ్మాలి లేదంటే ఎవరినో ఒకరిని తీసుకొచ్చి ఫ్యాక్టరీ పెట్టించే ఏర్పాటు చెయ్యాలి. ఫ్యాక్టరీ పెట్టడానికి ఎవరు ముందుకు వస్తారు? మేము ముప్పై, నలభై సంవత్సరాల దాకా continuousగా మినరల్ సప్లై చేస్తామని చెప్పక పోతే ఎవరు వస్తారు? APMDC మైన్ చేస్తుంది. ఒరిస్సాలో ఈ విధంగా జరుగుతుంది. గవర్నమెంట్ కంపెనీ మైన్ చేసినప్పుడు, ఆ మైన్ చేసిన కంపెనీ కాస్ట్ మొత్తం పెట్టుకొని, కాస్ట్ పైన రాయల్టీకి సమానమైన లాభమో లేక అయిదు శాతమో, పది శాతమో వేసుకుంటుంది. ఆ లాభం తప్పనిసరిగా వస్తుంది. గవర్నమెంట్ కంపెనీకి APMDC, ఈ ఫ్యాక్టరీకి ఎంత అయితే అవసరమో, ఆ ఫ్యాక్టరీకి కావలసినంత మినరల్‌ను ప్రతి సంవత్సరం ఇవ్వాలి. ఎప్పటికప్పుడు వాళ్ల అవసరం మేరకు ఇవ్వాలి. ఆ ఇచ్చే రేటు కూడా గవర్నమెంట్ కంపెనీ ఎంత అయితే రేటు ఖర్చుపెట్టి ఎక్స్‌ట్రాక్ట్ చేస్తుందో దాని పైన కొంత లాభం వేసుకుంటుంది. ఆ లాభం ఎంత అని డిసైడ్ చెయ్యడానికి ఒక కమిటీ ని కూడా ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నిర్ణయం మేరకు గవర్నమెంట్ కంపెనీ ఎట్టి పరిస్థితులలో నష్టపోకుండా, మార్కెట్‌లో ఉన్న ప్రాఫిట్స్‌ను గమనించి, మిగిలిన రాష్ట్రాలలో ఏ విధంగా జరుగుతుందని ఆలోచించి, ఆ ప్రకారం చెయ్యాలని నిర్ణయించాము. నానా కష్టాలు పడ్డాము. ఎవరెవరు ఈ కంపెనీలు పెడతారా అని చూసాము. ఒకొక్క ఫ్యాక్టరీ తొమ్మిది వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టగలుగుతుంది. ఆ విధంగా పెట్టుబడి పెట్టడానికి ఎవరు ముందుకు వస్తారు? ఆంధ్రప్రదేశ్ ఇన్వెస్ట్ అని ఒక కంపెనీని రాష్ట్రంలో ఏర్పాటు చేసాము. ఎక్కడెక్కడ ఎవరెవరు మేజర్ ఇండస్ట్రియలిస్ట్స్ ఉన్నారో చూసి వాళ్ల దగ్గరకు వెళ్లి, నాయనా, మా రాష్ట్రంలో ఇటువంటి రిసోర్సెస్ ఉన్నాయి, మీరు రండి అని చెప్పి పిలిచుకున్నాము. వాళ్లు వచ్చి MoU కుదుర్చుకుంటే ఏ విధంగా రాష్ట్రానికి నష్టం? ఇండస్ట్రియలిస్ట్స్‌ని రెడ్ కార్పెట్‌తో వెల్‌కం చేసి, వాళ్లకు కావలసిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేసాము.

అధ్యక్షా, గవర్నమెంట్‌లో ఒక పాలసీ ఉంది. ఎవరైనా వంద కోట్ల రూపాయలతో, రెండు వందల కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీలలో ఇన్వెస్ట్ చెయ్యడానికి ముందుకు వస్తే మెగా ప్రాజెక్ట్ స్టేటస్ దానికి ఇచ్చి, ఆ మెగా

ప్రాజెక్ట్‌కు కావలసిన విధంగా ఇన్సెంటీవ్స్ ఇచ్చే ఒక పద్ధతి ఉంది. It is a policy of the Government. Tailor-madeగా ఆ పర్టిక్యులర్ పెద్ద ఫ్యాక్టరీకి కావలసిన స్పెసిఫిక్ ఇన్సెంటీవ్స్ ఉంటే, అవి కూడా ఇవ్వాలని పాలసీలో ఉంటే ఆ ప్రకారం వీళ్లను తీసుకొచ్చాము. వీళ్లకు ఏమైనా స్పెషల్ ఇన్సెన్‌టీవ్స్ ఇచ్చామా అంటే అవి కూడా ఇవ్వలేదు. APMDC ఎక్స్‌ప్లాయిట్ చేసిన ఓర్‌ను, APMDC లాభాలను లెక్కవేసుకొని, ఆ లాభాలను ఛార్జ్ చేసి, వీళ్లకు ఓర్ సప్లై చేస్తామని చెప్పాము. 9 వేల కోట్ల రూపాయలతో రెండు పరిశ్రమలు వచ్చేటట్లు ఏర్పాటు చేసాము. ఒకటి జిందాల్ రెండవది రస్ అల్ ఖైమా. గవర్నమెంట్‌కి సంబంధించిన కంపెనీలు వస్తే, వాళ్లతో MOU కుదుర్చుకున్నాము. జిందాల్‌కు సంబంధించిన కంపెనీతో MOUకు ఎంటర్ అయ్యాము. ఇందులో ఏ ఒక్కరూ తప్పుపట్టడానికి అవకాశం లేదు. ప్రధాన ప్రతి పక్ష పార్టీకి ఒక విషయం కనబడుతుంది. మేము అధికారంలో తొమ్మిది, పది సంవత్సరాలున్నాము, ఒక్క మంచిపని కూడా అప్పుడు జరగలేదు. ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదు, ఈ నాలుగు సంవత్సరాలలో ఇన్ని పరిశ్రమలు వచ్చాయి, పెద్దఎత్తున రాష్ట్రానికి సంబంధించి ఆదాయవనరులు పెరుగుతున్నాయి, ఏది కావాలంటే అది చేస్తున్నారని వాళ్లకు ఉంది. రెండు రూపాయలకు కిలో బియ్యం అంటే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తారు, అలా ఇస్తే మా ఉనికికే ప్రమాదమని వాళ్లు భయపడుతున్నారు. వాళ్ల ఉనికి కోల్పోతారని మేము రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వొద్దా? ప్రజలకు ఎంత తక్కువ మేలు చేస్తే అంత మంచిది మాకు అని వాళ్లు అనుకుంటారు. షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తరగతులకు, వెనుకబడిన, మైనారిటీ వర్గాలకు సంబంధించి దాదాపు 1800 కోట్ల రూపాయల రుణాలు బాకీ ఉంటే అవన్నీ రద్దు చేసాము.

మ.1.00

ఈ సభలో రేపు ప్రకటన చేయాలని ఉంది కానీ, రేపు వీలుపడదు కావున ఎల్లుండి చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: వికలాంగుల గురించి ఒక మాట చెబితే వారికి కూడా ఊరట కలుగుతుంది. కేవలం రెండు కోట్ల రూపాయలు అందుకు ఖర్చు అవుతుంది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, వారు అధికారంలో ఉండగా కేవలం పద్దెనిమిది లక్షల మందికి యాభై, డెబ్బై అయిదు రూపాయల చొప్పున పెన్షన్లు ఇవ్వడానికి కష్టమయింది, అది కూడా మూడు నెలలకు, ఆరు నెలలకొకసారి ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం ప్రతి నెల సుమారు అరవై లక్షలమందికి ఒక్కొక్కరికి రెండు వందల రూపాయల చొప్పున పెన్షన్లు ఇస్తున్నాం . ప్రతి నెలా ఒకటవ తేదీన ప్రభుత్వోద్యోగులకు జీతం ఇచ్చినట్లుగా పెన్షనర్లకు కూడా ఖచ్చితంగా ఇస్తున్నాం. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం కావున మామీద బురదజల్లాలని ప్రయత్నం చేస్తున్నారు.

నోముల నర్సింహయ్యగారు వికలాంగుల విషయాన్ని ప్రస్తావించారు. వారు అడిగారు కాబట్టి ఇవ్వవద్దని మా పార్టీ సభ్యులు కోరుతున్నారు. కానీ మేం అట్లా అనుకోం. వారు అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కడు పేద రాష్ట్రం కావున అక్కడ లక్షా యాభై వేలమందికి మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారు. కానీ మన రాష్ట్రంలో అరవై లక్షలమందికి పెన్షన్లు ఇస్తున్నాం.

శ్రీ ఎం .ఏ.గఫూర్: అధ్యక్షా, అందుకే పశ్చిమ బెంగాల్‌లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ప్రతి ఎన్నికలలోనూ ఓడిస్తున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు మన రాష్ట్రంలో 55 లక్షలమందికి పెన్షన్లు ఇస్తున్నాం. Subject to correction. ఏప్రిల్, మే నెలల్లో ఈ సంఖ్య అరవై లేదా అరవై ఐదు లక్షలకు చేరుతుంది. నలభై ఎనిమిది లక్షల మందికి మాత్రమే పెన్షన్లు ఇస్తున్నామని మా మంత్రివర్గ సహచరుడు చిన్నారెడ్డిగారు చెబుతున్నారు. రోశయ్యగారు కూడా అరవై లక్షలకు చేరుతుందంటున్నారు. నేనైతే అరవై ఐదు లక్షలకు చేరుతుందనుకుంటున్నాను. నర్సింహయ్యగారు వికలాంగుల గురించి ప్రస్తావించారు. వికలాంగుల విషయంలో ఇంతకు ముందే ఒకటి గమనించాం. వికలాంగులందరికీ రెండు వందల రూపాయల చొప్పున ఇచ్చినచో కొంత మందికి ఇబ్బందిగా ఉందని మేం గమనించాం. కొంతమంది వికలాంగులు కదలలేరు, లేవలేరు, కేవలం తినడానికి మాత్రమే తప్ప దేనికీ పనికిరారు. అటువంటివారికి నూరు శాతం వైకల్యం ఉంటుంది. వారికీ రెండు వందల రూపాయలు, నలభై శాతం వైకల్యం ఉన్నవారికీ రెండు వందల రూపాయలు ఇస్తే తప్పు అవుతుందనే ఉద్దేశంతో నెల రోజుల క్రితం నేను అధికార్లతో మాట్లాడినపుడు ఆ శాఖామంత్రిగారు కూడా వికలాంగులకు పెన్షను మొత్తాన్ని పెంచాలని చాలా గట్టిగా కోరారు.

నలభై శాతం వైకల్యం ఉన్నవారికి రెండు వందల రూపాయలు ఇస్తూ, అరవై శాతం వైకల్యమున్నవారికి మూడు వందల రూపాయలు, ఎనభై శాతం వైకల్యం ఉన్నవారికి నాలుగు వందల రూపాయలు, నూరు శాతం వైకల్యమున్నవారికి అయిదు వందల రూపాయలకు పెంచాలని అనుకుని అందుకు అనుగుణంగా ఫైలు పెట్టమని అధికారులను ఆదేశించాను. కానీ ఆ శాఖామంత్రిగారు ఆ మొత్తం చాలదని ఒప్పుకోలేదు. మరలా నిన్న, మొన్న కూడా వారు చాలా గట్టిగా అడిగారు. అన్నా, నేను చాలా మందితో మాట్లాడుతున్నాను. మూడు, నాలుగు, ఐదు వందలు మంజూరుచేస్తే చాలదని వారు అందుకు ఒప్పుకోలేదు. దయచేసి కనీసం మరో రెండు వందలు పెంచి అరవై శాతం వైకల్యం ఉన్నవారికి అయిదు వందలు, ఎనభై శాతం వైకల్యమున్నవారికి ఆరు వందల రూపాయలు, నూరు శాతం వైకల్యమున్నవారికి ఏడు వందల రూపాయలకు పెంచమని చాలా గట్టిగా అడిగారు. నిన్న కూడా మరోసారి అడగడంతో నేను సరేనన్నాను. వారు కోరినమేరకు పెంచమని అధికారులకు ఆదేశాలిచ్చాను. ఎప్పుడైనా, ఎవరికైనా, ఏ విధమైన ఇబ్బంది ఉన్నా వెంటనే దానిని మనం పట్టించుకోకపోతే తప్పు అవుతుందనే భావన మాకుంది. ఇంతకు ముందు వికలాంగులకు ఏ తేదీన ఇచ్చేవారు? వారిచ్చే యాభై, డెబ్బై రూపాయలు కూడా పద్దెనిమిది సంవత్సరాలు నిండినవారికి మాత్రమే ఇచ్చేవారు. ఐదారు సంవత్సరాల వయసున్న పిల్లలు వైకల్యంతో బాధపడుతుంటే వారిని వారి తల్లిదండ్రులు మోసుకొని తీసుకెళ్లాలంటే చాలా కష్టమైన పని కావున మేం అధికారరలోకి వచ్చిన తరువాత అయిదు సంవత్సరాల వికలాంగులకు కూడా పెన్షన్లు ఇస్తున్నాం. మా దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా పట్టించుకోకుండా ఎప్పుడూ లేము.

మేం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో బహిరంగ సభద్వారా చిన్న పిల్లల హృద్రోగాల విషయం వెలుగులోకి వచ్చినపుడు, హృద్రోగ చికిత్స అత్యవసరమైన పన్నెండు సంవత్సరాలలోపు వారు సుమారు కొన్ని వేల మంది ఈ రాష్ట్రంలో ఉన్నారని మా దృష్టికి వచ్చిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, ఒక్కరోజు కూడా ఆలస్యం చేయకుండా రాష్ట్రంలోని హృద్రోగంతో బాధపడుతున్న బాలలందరికీ ఆపరేషన్లు చేయించే కార్యక్రమంలో వెనకడుగు వేయవద్దని చెప్పి, జిల్లాలలోని ప్రతి తాలూకాలో క్యాంపులు పెట్టి హృద్రోగంతో బాధపడుతున్నవారిని వెతికి మరీ గుర్తిస్తే సుమారు పందొమ్మిది వేల మంది ఉన్నారని తెలిసింది. వారందరికీ ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేశాం. 12 సంవత్సరాల వారికి గుండె ఆపరేషన్ల విషయం మేం

అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే అవసరమయ్యా? అంతకు ముందు వారు హృద్రోగంతో బాధపడడం లేదా? అంతకు ముందు అధికారంలో ఉన్నవారు ఆ విషయాన్ని అసలు పట్టించుకోలేదు. కనీసం పట్టించుకొందామనే ఆలోచన వారికి రాలేదు. రాజకీయపరమైన ఆలోచనలతో ఇటువంటి డిమాండ్లు పెట్టినపుడు మేం ఏమాత్రం వెనుకాడకుండా ప్రతి విషయంలోనూ స్పందిస్తున్నాం.

(విషయం పక్కదారి పడుతోందని శ్రీ ఎం ఎ. గఫూర్ అన్నారు)

గఫూర్‌గారూ, విషయం ఎక్కడా పక్కదారి పట్టలేదు. ఎందుకు పక్కదారి పడుతుంది? మమ్మల్ని దోచుకుంటున్నారని నిందించినవారు బయటికి వెళితే బాగుందా? మేం దోచుకోవడంలేదు. రాష్ట్ర ఖజానాలోని నయాపైసా, చిల్లిగవ్వ కూడా రాష్ట్రంలోని కడు బీదవాడికి ఖర్చుపెట్టడానికి మేం ఏమాత్రం వెనకాడమని చెబుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు చప్పట్లు కొట్టారు)

ముఖ్యమంత్రి సహాయ నిధి గురించి ఇంతకు ముందే ఈ సభలో చెప్పాను. తెలుగుదేశం సభ్యులు ఇప్పుడు సభలో లేరు. వారు సభలో ఉంటే వారు కూడా ఒప్పుకోవలసిందే. ఇప్పుడు సభలో వామపక్షాల సభ్యులు ఉన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి సహాయం చేయమని వస్తే మేం చేయమని చెప్పి , వెనక్కు పంపించిన సందర్భం ఒక్కటైనా ఉందా అని అడుగుతున్నాను. స్పెషల్ కేసుల విషయంలో ఎనభై, తొంభై శాతం కావాలని అడుగుతున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి లక్షల కొలది రూపాయలు మంజూరుచేశాం.

నిన్ననే సీపీఐ శాసనసభా పక్ష నాయకులు శ్రీ వెంకటరెడ్డిగారు చెప్పారు. గత సంవత్సరం వారి పార్టీకి చెందిన ఒక సీనియర్ నాయకునికి గుండెకు పేస్ మేకర్ అమర్చడం గురించి అనుకుంటాను. ఈ మధ్య కాలంలో మెడికల్ టెర్మినాలజీ చాలావరకు మర్చిపోయాను. నిమ్స్ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ చేస్తారు కానీ, పేస్ మేకర్ కొని, అమర్చడానికి నిమ్స్‌లో వీలు కానందున ప్రత్యేక కేసుగా పరిగణించి సుమారు డెబ్బై శాతం అయినా మంజూరుచేస్తే తప్ప వీలు కాదంటే మూడు లక్షల రూపాయలు మంజూరుచేశాం. నిన్న వెంకటరెడ్డిగారు కలిసినపుడు మీరు మంజూరుచేసిన మూడు లక్షల రూపాయలతో వారికి అమర్చిన పేస్ మేకర్ చక్కగా పనిచేస్తుందని, దాసరిగారు సంతోషంగా ఉన్నారని వారు చెప్పారు. ఇందులో స్వ,పర బేధాలు లేవు. ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి ఇదే స్ఫూర్తితో అంచనా వ్యయంలో నలభై, యాభై శాతం మంజూరుచేయడం జరుగుతున్నది. ఈ విధంగా ఒక రోజుకు మంజూరైన మొత్తం లెక్కిస్తే సగటున కోటి రూపాయలవరకు ఉంటుంది. కానీ మంజూరు చేసిన వానిలో కేవలం అరవై ఐదు నుంచి డెబ్బై శాతం మాత్రమే బ్యాంకుల నుంచి డ్రా చేస్తున్నట్లు తెలుస్తుంది.

మ.1.10

ఆపరేషన్‌కు లక్ష రూపాయలు, లక్షన్నర రూపాయలు ఖర్చు అయితే ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి సుమారు 40, 50 లేక 60 శాతం శాంక్షన్ చేసినా కూడా మిగిలిన డబ్బును వాళ్లు భరించలేక శాంక్షన్ చేసిన డబ్బును కూడా వాడుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలియడంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే ఆరోగ్య భీమాను తీసుకు వచ్చాము. ఇంతకు ముందు అధికారంలో ఉన్న వారు ఎప్పుడైనా ఇలాంటి ఆలోచన చేశారా అని నేను అడుగుతున్నాను. మేము అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కూడా కాలేదు. ఇంతకు ముందు వాళ్లు

9 సంవత్సరాలు, కరెక్ట్‌గా చెప్పాలంటే 8 సంవత్సరాల, 8 నెలల, 13 రోజులు వారు అధికారంలో ఉన్న వాళ్లు, అంతకు ముందు వారి పార్టీనే మరి కొన్ని మాసాలు అధికారంలో ఉన్నా వాళ్లు ఎప్పుడూ కూడా చేయలేని ఆలోచన మేము చేశామని వారికి విపరీతమైన కడుపులో క్షోభ, కడుపులో మంట, కడుపులో బాధ. వాళ్లకు బాధ ఉంటే మేము ఏమి చేయాలి?

(అంతరాయం)

నర్సింహయ్య గారూ, మీరు చెప్పండి. మూడు రాష్ట్రాల్లో మీ పార్టీ అధికారంలో ఉంది కదా, ఆ మూడు రాష్ట్రాల్లో కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా ఆరోగ్యశ్రీ ప్రోగ్రాము కాకపోయినా, దానిక దగ్గర లో ఉన్న ప్రోగ్రామ్ ఒక్కటైనా ఉందా? ముఖ్యమంత్రి రిలీఫ్‌కు సంబంధించిన దగ్గరి దగ్గరి ప్రోగ్రామ్ ఒక్కటైనా ఉందా? మీరు మూడు రాష్ట్రాలలో అధికారంలో ఉన్నారు కదా, కనీసం చిన్న పిల్లల ఆపరేషన్‌లు మీరు ఒక్క రాష్ట్రంలోనైనా చేయించగలుగుతున్నారా? అందులోనూ ఆ రాష్ట్రంలో 20 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్నారు. నిజంగా ఆ రాష్ట్రాల ప్రజల యొక్క ఓపికకు నేను చాలా అభినందిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : ఎర్రజెండా త్యాగం సార్, అది మా కమిట్‌మెంటు.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : స్టార్ కంపెనీలు మాకు వద్దు సార్.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : కమిట్‌మెంట్ అంటున్నారు, అది ఏమి కమిట్‌మెంటో నాకు తెలీదు. ఏ విధంగా మాటి మాటికీ ఎన్నికల్లో గెలుస్తున్నారో మాకు తెలీదు, కానీ మా అంత మేలు చేయలేకపోయినా గెలుస్తున్నారు. మీ కమిట్‌మెంట్ ఇంకో విధంగా ఉందేమో మాకు తెలీదు.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : మేము పేద వాళ్ల కోసం పని చేస్తున్నాం. మీరు పెద్ద, పెద్ద కంపెనీల కోసం, పెద్ద పెద్ద వాళ్ల కోసం పని చేస్తున్నారు. స్టార్ కంపెనీల కోసం మీరు పని చేస్తున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇప్పుడు బాస్కెట్ గురించి మాట్లాడుకుందాము సార్.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, నర్సింహయ్య గారు గానీ, మా గఫూర్ గారు గానీ దీని గురించి బాధపడ నవసరం లేదు. చైనాకేమో న్యూక్లియర్ ట్రీటీస్ ఉండాలి, ఇండియాకు న్యూక్లియర్ ట్రీటీస్ ఉండకూడదు. చైనా ఏమో సరళీకృత ఆర్థిక విధానాలలోకి పోవాలి, ఇంకొకరు పోకూడదు. జ్యోతిబసు గారు గానీ, బుద్ధదేవ్ గారు గానీ ఫ్యాక్టరీలు రావాలంటే ఎక్కడ నుంచి వస్తాయి? ఆకాశంలోనుంచి వస్తాయా? ఫ్యాక్టరీలు. ఫ్యాక్టరీలు రావాలంటే భూములు ఉండాలి కదా, భూములు ఇవ్వాలి కదా అని వారంటే అది తప్పు కాదు. మేము ఎక్కడైనా ఫ్యాక్టరీకి సంబంధించి 10 ఎకరాల భూమిని సేకరిస్తే అది తప్పు. ఇవన్నీ ఉంటాయి. ఇవన్నీ రాజకీయాల్లో మాట్లాడుతూనే ఉంటారు. వీటి గురించి నేను పెద్దగా పట్టించుకోను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : నేను మాట్లాడిన తరువాత తప్పకుండా మీరు మాట్లాడుదురు. తప్పకుండా అవకాశం వస్తుంది. నేను నందిగ్రామ్ జోలికో, ఇంకొక దాని జోలికో పోను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : కిరణ్‌కుమార్‌రెడ్డి గారికి ఏమీ తెలీదు, ఆయన చెబుతున్నారు, మీరు వింటున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : గఫూర్ గారూ, రేపు ఎలక్షన్స్‌లో మళ్లీ మనం కలిసి పోటీచేయవలసిన వాళ్లం. మేము కూడా పెద్దగా విమర్శించము, విమర్శించాలనే ఉద్దేశం మాకు లేదు. అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే బాక్సైట్‌కు సంబంధించి రెండు ఫ్యాక్టరీలు వస్తే దాదాపు రు.18000 కోట్ల పెట్టుబడులు మన రాష్ట్రానికి వస్తాయి. కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ప్రతి సంవత్సరం వద్దన్నా కూడా రు.1500 కోట్ల నుంచి రు.2000 కోట్ల దాకా టాక్సేషన్ వస్తుంది. రాష్ట్రానికి సంబంధించి లక్ష కోట్ల బడ్జెట్ పెట్టగలిగాము అంటే ఎలా పెట్టగలిగాము. ఈ రకమైన టాక్సేషన్‌లు పెరగాలి, బయెస్సీ పెరగాలి, ట్రేడ్ పెరగాలి, ఇండస్ట్రీ పెరగాలి. ఆ ఇండస్ట్రీ వల్ల వచ్చే పన్నులు పెరగాలి.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : సార్ మ. 1.30 గంటలు అవుతున్నది, తొందరగా ముగించండి.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మేము చేసిన పనులు అన్ని ఉన్నాయి కాబట్టి ఎంత చెప్పినా అయిపోదు. ఈ ఫ్యాక్టరీకి సంబంధించి గిరిజనులకు వచ్చే ప్రయోజనాలు ప్రత్యేకంగా చెప్పాలంటే చాలా ఉన్నాయి. గనులు మరియు పరిశ్రమల్లో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగాగానీ దాదాపు 20 వేలకు పైగా గిరిజనులకు ఇందులో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నేను హామీ ఇస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాకు సంబంధించిన ఈ ఫ్యాక్టరీ లో పని చేయడానికి సరిపోయే ఏ ఒక్క గిరిజనుడికైనా సరే ఈ ఫ్యాక్టరీలు రెండింటిలో ప్రొడక్షన్ మొదలయ్యే సరికి వాళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించ లేకపోతే ఎటువంటి గ్యారంటీ కావాలంటే ఆ విధమైన గ్యారంటీ ప్రభుత్వం తరపునుంచి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

అధ్యక్షా, ఇవాళ విశాఖపట్టణం అంత గొప్ప కేంద్రంగా తీర్చిదిద్దబడిందంటే కారణం చాలా పెద్దయెత్తున అక్కడ ఉన్న స్టీల్ ఫ్యాక్టరీయే. ఇండస్ట్రీ వస్తే దానికి అనుబంధంగా ఎన్నో చిన్న పరిశ్రమలు ఎన్ని వస్తాయి? అంత పెద్దయెత్తున ఇండస్ట్రియల్ రెవల్యూషన్ ట్రైబల్ ఏరియాలో వస్తున్నది, అవకాశాలు వస్తున్నాయి. లేకపోతే గిరిజనులను చూస్తే బాధ కలుగుతుంది. ఎంతసేపున్నా ఎక్కడో, పది ఇళ్లు, ఎక్కడో ఇరవై ఇళ్లు ఉంటాయి. ఆ పది ఇళ్లకు కరెంటు సరఫరా ఇవ్వాలన్నా పెద్ద సమస్యే, మంచి నీరు ఇవ్వాలన్నా పెద్ద సమస్యే. వాళ్లలో ఎవరికన్నా జబ్బులు వస్తే డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్లాలన్నా పెద్ద సమస్యే. ఆ విధంగా కాకుండా అక్కడ ఫ్యాక్టరీలు వస్తే, ఆ ఫ్యాక్టరీలలో వారికి ఉద్యోగాలు వస్తే, ఫ్యాక్టరీల దగ్గర టౌన్‌షిప్పులు వస్తే వారి జీవన స్థితిగతులు మారిపోతాయి. గిరిజనులంటే ఎప్పటికీ కొండల మీద, ఎక్కడో ఆకులో, అలములో తింటూ, అడవుల్లో తిరుగుతూ అలాగే ఉండాలా? వాళ్లు నాగరిక సమాజంలోకి రావలసిన అవసరం లేదా? ఆ ప్రాంతంలో ఏదైనా అభివృద్ధి జరుగుతూ ఉంటే, ఆ అభివృద్ధిని మనం అడ్డుకోవాలా? లేకపోతే అభివృద్ధిని ప్రోత్సాహించాలా?

శ్రీ నోముల నర్సింహయ్య : నాకు కొన్ని క్లారిఫికేషన్లు కావాలి సార్.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : తప్పకుండా, మీ క్లారిఫికేషన్లకు అవకాశం ఇస్తాము. గిరిజనులకు సంబంధించి ఇప్పటికే ప్రాజెక్టు రాకుండానే గిరిజనాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం నిర్ణయం ప్రకారం సుమారు రెండు సంవత్సరాల నుంచి రెండు వందల మంది గిరిజనులకు మైనింగ్‌లో ఖనిజాభివృద్ధి సంస్థ ట్రైనింగ్ ఇస్తున్నది. వారికి ట్రైనింగ్ పీరియడ్‌లోనే ఒక్కొక్కరికి నెలకు రు.4000/- జీతం, రోజుకు రు.75/- భోజనం తదితర సదుపాయాల నిమిత్తమై ఖనిజాభివృద్ధి సంస్థ ఖర్చు పెడుతోంది. అనగా సాలీనా సుమారు కోటి రూపాయలు రెండు వందల మంది గిరిజనులకు ట్రైనింగ్ కోసం ఖర్చు పెడుతోంది. రాయల్టీలో 25 శాతం స్థానిక గిరిజనాభివృద్ధికి కేటాయింపు. సుమారు ఈ రెండు కంపెనీల నుంచి దాదాపు రు.80 కోట్ల మేర రాయల్టీ వస్తే అందులో రు.20 కోట్ల కేటాయింపు ప్రత్యేకంగా జరుగుతుంది. రాయల్టీ రు.80 కోట్లు వస్తుందనుకుంటే అందులో రు.20 కోట్లు కేవలం స్థానికంగా గిరిజనాభివృద్ధికే ప్రత్యేకంగా ఖర్చు పెడతాం. అల్యూమినియం ఉత్పత్తి చేయు సంస్థలు సాలీనా చేయు టర్నోవర్‌లో 0.5 శాతం గిరిజనాభివృద్ధికి కేటాయింపులు చేయాలి. అనగా సంవత్సరానికి రు.10000 కోట్లు వారు టర్నోవర్ చేస్తే ఆ రు.10000 కోట్లలో అర శాతం అంటే రు.50 కోట్లు వస్తుంది. మా వాళ్ల లెక్కల ప్రకారం రెండు కంపెనీల నుంచి సుమారు రు.25 కోట్ల నుండి రు.30 కోట్ల వరకు వస్తుంది.

స్థానిక ప్రాంతాల్లో విద్యను పెంపొందించడానికి నాణ్యతతో కూడిన స్కూళ్లు, సాంకేతిక విద్యాలయాలు నెలకొల్పాలనే నిబంధన కూడా పెట్టడం జరిగింది. బాక్సైట్ ఎత్తైన కొండ ప్రాంతాల్లో ఉన్నందున అత్యాధునిక మైనింగ్ మెషినరీతో తవ్వకాలు చేపట్టడంలో స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అల్యూమినియం ఉత్పత్తి కేంద్రాలు ట్రైబల్ ఏరియాలలో కాకుండా పల్లపు ప్రాంతాల్లో నెలకొల్పడం జరుగుతుంది. అన్నీ విధాలుగా అక్కడ అన్నీ జాగ్రత్తలు తీసుకొంటున్నాము. చెట్లు పోతాయేమోనని కూడా చూశాము. అల్యూమినియం డిపాజిట్లు ఉన్న ఏరియాలో జనరల్‌గా వెజిటేషన్ ఉండదు. గడ్డి కూడా నిలవదు. అలాంటి ప్రాంతాల్లో మైనింగ్ చేసి, మళ్లీ కొత్తగా సాయిల్ నింపి, అక్కడ కొత్తగా ఎక్కడ ఖన్నిజాన్ని వెలికితీస్తున్నారో అక్కడ మళ్లీ మట్టితో నింపి చెట్లు, చేమలు పెంచుకోవడానికి అవకాశం వస్తుంది.
మ. 1.20

పర్యావరణానికి సంబంధించిన ఏవిధమైన ఇబ్బందులు రాకుండా, సమతుల్యాన్ని పూర్తిగా పాటించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపి మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ సంస్థ మైనింగ్ చేస్తోంది ఎవరికి ఇబ్బందులు లేకుండా వుండేట్లు గిరిజనులకు సంబంధించిన ప్రయోజనాలు కాపాడాలి, పర్యావరణానికి సంబంధించిన ప్రయోజనాలు కాపాడాలి, అప్పుడే ఆ ప్రాంతం యొక్క సర్వతోముఖాభివృద్ధికి అవకాశం వుంటుంది. ప్రభుత్వానికి ఈ ఫ్యాక్టరీలు చేసే టర్నోవర్ వల్ల సంవత్సరానికి వేల కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వచ్చే అవకాశం వుంటుంది. ఇంత win win situation వుంటే అధ్యక్షా, ఎవ్వరికీ భాధ లేకుండా ఒక్క ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన ప్రతిపక్షానికి మాత్రం తీవ్రమైన క్షోభ, తీవ్రమైన బాధ. మరి వారికి ఎంత బాధ వున్నా కూడా, మేమైతే ఇవన్నీ రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన అవసరం వుంది కాబట్టి చెబుతున్నాం. ఫారెస్ట్ రెగ్యులేషన్ యాక్టు ప్రకారంగా కూడా అన్ని విధాలా ఒక్క చిన్న పొల్లు తప్పు కూడా చేయకుండా, అందుకే గవర్నమెంట్ సంస్థ చేస్తోంది. ఎంతపెద్ద ప్రైవేట్ సంస్థ మైనింగ్ చేసినా కూడా సపోజ్ జిందాల్ సంస్థకి, ఆల్‌ఖైమా అనే విదేశాలకు సంబంధించిన కంపెనీకో, వీళ్లకు ఒకవేళ మైనింగ్ చేసే బాధ్యత కూడా ఇచ్చివుంటే, ఒకవేళ రూల్స్ పర్మిట్ చేసినా కూడా ... ఎంతైనా అవి ప్రైవేట్ కంపెనీలు, ఏ చిన్న పొరపాటు చేసినా కూడా అది మళ్లీ తప్పవుతుందనే వుద్దేశంతో, ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకుని, ఏపి మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్

అనే ప్రభుత్వ సంస్థతో ఈ మైనింగ్ యాక్టివిటీ అంతా చేయిస్తోంది. నేను మళ్ళా మనవి చేస్తున్నాను, ఆ ప్రాంతానికి సంబంధించిన గిరిజనుల యొక్క సంపూర్ణమైన, సమగ్రమైన అభివృద్ధి ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యత, ఎంత వేగమైనా సరే, ఎంత కష్టమైనా సరే తప్పని సరిగా ఆ బాధ్యతను నిర్వర్తిస్తాము. నేను మనవి చేస్తున్నాను, ఆ ప్రాంతానికి సంబంధించిన ఏ ఒక్క గిరిజన శాసన సభ్యుడైనా కూడా మీరు ఫలానా విధంగా ఈ గిరిజనులకు సహాయం చేయండి అని అడగండి, చెయ్యగలిగే ప్రయత్నం నూటికి నూరు పాళ్లు ఈ ప్రభుత్వం చేస్తుంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు )

ఇందులో ఏ ఒక్క చోట కూడా దోపిడీ గాని, ఏ ఒక్కచోట ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టడం గాని, పారదర్శకత లోపించి గాని, ఏ చిన్న పని ఇంతకుముందు చెయ్యలేదు. మేము ప్రభుత్వంలో అధికారంలో వున్నంతవరకూ కూడా ఏ ఒక్క చోటా, ఏ ఒక్క పొరపాటూ జరగదు. ఏ ఒక్కచోటైనా కూడా **major allegation** వస్తే ఎంక్వైరీ చేయడానికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుంటుంది. కానీ కేవలం నిందల కోసం నిందలు, నీలాపనిందలు వేసి, కేవలం బురదచల్లి బయటకు పోయే ప్రయత్నం చేయవద్దు అనేవిషయాన్ని మనవి చేస్తున్నాను. కానీ, ఎప్పుడైనా మీరు అలిగేషన్ చేయండి, మీరు అలిగేషన్‌చేసిన తరువాత మళ్లీ మేము రిప్లై చెప్పుకొనేటప్పుడు వినే ఓపిక మీకు వుండాలి కదా. మీరేమో అలిగేషన్ చేస్తారు, మేము రిప్లై చెప్పాలనుకుంటే మమ్మల్ని మాట్లాడనివ్వరు. ఎక్కడైనా సాంప్రదాయముందా? సభా నాయకుడిని మాట్లాడనియ్యకుండా వుండే ప్రతిపక్షము ఎక్కడైనా వుంటుందా?

(ఉంది కదా అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన ట్రెజరీ బెంచెస్ వైపు చూపిస్తూ, వామపక్షాలకు చెందిన గౌరవ సభ్యులు అన్నారు. )

మేమూ ఇంతకుముందు ప్రతిపక్షంలో వున్నాం కదా అధ్యక్షా. ఎప్పుడైనా చంద్రబాబు నాయుడు గారు ఆ రోజు ఇక్కడ వుండి మాట్లాడుతున్నప్పుడు మేము మాట్లాడకుండా అడ్డుపడ్డ సంఘటన ఒక్కటుందేమో చెప్పమనండి. చంద్ర బాబు నాయుడు గారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు కాబట్టి, ఒక్కరోజైనా ఆ రోజు ప్రతిపక్షం సస్పెన్షన్‌కు గురయ్యిందా? కాదు మేము సస్పెన్షన్‌కు ఇంకోచోట గురై వుంటాము గాని, సభా నాయకుడు సభలో మాట్లాడడానికి అవకాశం ప్రతిపక్షం ఇవ్వకుండా సస్పెన్షన్‌కు గురైన ఘటన ఒక్కటి కాకపోతే ఒక్కటి మచ్చుకు చెప్పమని చెబుతున్నాను. అధ్యాక్షా, ఏమైనా కూడా సభా నాయకుడు చెబుతుంటే కొంతైనా మర్యాద ఇవ్వాలి కదా. ఒకవేళ చంద్రబాబునాయుడు గారికి నేనంటే చాలా వ్యక్తిగతమైన కోపం వుండవచ్చు. కానీ సభానాయకుడిగా నేను వున్నప్పుడు, నాపైన ప్రేమ వున్నా లేకపోయినా సభా నాయకుడికి ఇచ్చే మర్యాదైనా ఇవ్వాల్సిందిగా ప్రతిపక్ష పార్టీలను ప్రత్యేకంగా కోరుతూ మళ్లీ మళ్లీ కూడా ఇటువంటి సంఘటనలు అసెంబ్లీలో జరగకుండా చూడాల్సిన బాధ్యత కూడా .....

(అంతరాయం )

మా వాళ్లు చెబుతున్నారు. రస్సల్ ఖైమా ప్రిన్స్ వచ్చి ఇక్కడ సంతకం పెట్టి పోయినాడు, ఆయన నా బంధువంటే. ఎప్పుడు బంధువో, ఏ కాలంలో బంధువో, ఏ జన్మలో బంధువో నాకెక్కడ తెలుస్తుంది?

(సభలో నవ్వులు )

కనీసం ఈ జన్మలో మటుకు నా బంధువులు గాని, నాకు గాని, ఈ జిందాల్ కంపెనీలో లేకపోతే రస్సుల్ ఖైమా కంపెనీలో, లేకపోతే ఇక్కడ బ్రాహ్మణి కంపెనీలో నాకేవిధమైన సంబంధం లేదని నిర్ద్వంద్వంగా ఈ సభ ద్వారా ప్రపంచానికి చెబుతున్నానని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : శ్రీ ఎం. సత్యనారాయణరావు గారు... ఒక్క నిమిషం.....

శ్రీ జి. కిషన్ రెడ్డి : వారు చాలా రోజుల తరువాత అసెంబ్లీకి వచ్చారు.

(కొంతమంది వామ పక్షాల నేతలు రాజీనామా చేస్తారా ఏమిటి అని అడిగారు)

శ్రీ ఎం. సత్యనారాయణ రావు(కరీంనగర్) : మీకు ఏవిధంగా కోరిక వుందో, నాకూ ఆ విధంగా కోరిక వుంది. అందుకోసమే లేచాను. ఇప్పుడు ఈ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత....

(అంతరాయం )

నేను నీలం సంజీవరెడ్డి గారి నుంచి మొదలుపెట్టి అందరు ముఖ్యమంత్రులను చూసాను. ఏ ముఖ్యమంత్రి కూడా ఇటువంటి పనులు చేసిన వ్యక్తి లేడు.....

(సభలో అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాలు )

ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు అంటే మీరు కూడా ఊహించలేదు, నేను కూడా ఊహించలేదు నా యాభై సంవత్సరాల రాజకీయ జీవితంలో నేను చూడలేదని చెప్పి చెబుతున్నాను.

(సభలో అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాలు )

కానీ..... ఇన్ని చేసుకుంటూ నేను కోరిన ఒక కోరిక మొన్ననే ఈనాడు పేపర్లో ఒక కార్టూన్ వచ్చింది. నరుడా నీది ఏమి కోరిక అంటే, ఆయ్యా నేనింకా తపస్సే మొదలుపెట్టలేదు, ఇంక కోరిక ఎక్కడ అని పేపర్లో వచ్చింది. నేను తపస్సు చేసి కోరింది ఆర్‌టిసి ని బ్రతికించమని.. మాకు రు. 1300 కోట్లు అప్పులున్నాయి, దానితో అవస్థ అవుతోంది, కొత్త బస్సులు కొనకుండా అయిపోతున్నాను, మీకు విజ్ఞప్తి చేసినాను. ఇంత మందికి ఇన్ని వరాలు ఇస్తున్నారు. మేమేం పాపం చేసినాము. ఆర్‌టిసి బీద ప్రజానీకానికే సేవ చేస్తున్నది, వికలాంగుల కోసమే సేవ చేస్తున్నది . నర్సన్నా... నీలాంటి వాడు కూడా బస్సే ఎక్కుతాడు. బస్సులు కావాలి, మీరు కూడా చెప్పండి. కావున మాకు కూడా కాస్త సహాయం చేయండి. ఇంత వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ప్రతి సెక్షన్‌కు మీరు అన్ని విధాలా సహాయం చేస్తూ వుంటే, ఈ ఆర్‌టిసి ని కూడా రక్షించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : క్లారిఫికేషన్ అండి. అన్నీ ఏందమ్మా అంటే ఎట్లా? ఒక రిప్లై ఇస్తామని లేచినప్పుడు ఇవ్వాలా వద్దా?

శ్రీ ఎం.ఎ. గఫూర్ : బాక్సైట్ మీద చర్చ జరుగుతుంది, దాని మీద అలౌవ్ చేయండి. ఎట్లా అమ్మా ఇది?

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఏం మాట్లాడరా మీరు? సంబంధిత అంశం మాత్రమే మాట్లాడుతున్నారా మీరు. ఏం మాట్లాడలేదా మీరు ఇంతకుముందు మాట్లాడిన సబ్జెక్టులో.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : కాదమ్మా, బాక్సైట్ మీద చర్చకు మాకు అవకాశం ఇవ్వమని కోరుతున్నాం.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః సరే, ఏదన్నా గానీ... పెద్ద మనిషి అడిగారు, నేను పర్మిషన్ ఇచ్చాను. సంబంధిత మంత్రిగారు చెబుతున్నారు, చెప్పనివ్వండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః మేడమ్ డిప్యూటీ స్పీకర్, చాలా సీనియర్ సభ్యులు సత్యనారాయణ రావు గారు....

(ఈ దశలో మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతుండగా సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణ రావు గారు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు )

సార్, ముఖ్యమంత్రి గారు ఆర్టిసి కోసం ఏం చేసారో మంత్రిగా ఈ హౌస్‌లో చెప్పవలసిన బాధ్యత నాకు వుంది.

(మేడమ్, మాకు అవకాశం ఇవ్వండి అంటూ వామపక్షాలకు చెందిన ఇతర గౌరవసభ్యులు అభ్యర్థించసాగారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః మేడమ్, ఇప్పుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు అయ్యేనాటికి అంటే 2004 నాటికి ఆర్టిసి సంవత్సరానికి రు. 225 కోట్ల నష్టంతో, రు. 1350 కోట్ల accumulated losses తో లిక్విడేషన్ స్టేజ్‌లో వుంది. ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతిపక్ష నాయకుడిగా అధికారంలోకి వస్తే ఈ ఆర్టిసిని సంరక్షిస్తానని చెప్పిన వ్యక్తిగా, అయన అధికారంలోకి రావడంతోనే మోటార్ వెహికల్ ట్యాక్స్‌ను తగ్గించుకుని 14 శాతం వున్న దానిని 7 1/2 శాతానికి, 10 శాతం వున్నదానిని 5 శాతానికి, దగ్గరదగ్గర సంవత్సరానికి రు. 180 కోట్ల దాకా ఆర్టిసికి బెనిఫిట్ అయ్యేలాగా, అలాగే 100 శాతం రీఎంబర్స్‌మెంట్, గత ప్రభుత్వం గవర్నమెంట్ ఇచ్చే కన్సెషన్‌లో 50 శాతం ఇస్తామని, ఏ రోజూ కూడా రు. 100 కోట్లకు మించి ఇచ్చిన పరిస్థితి కాదు. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నూటికి నూరు శాతం రీఇంబర్స్‌మెంట్ ఇవ్వాలని దగ్గరదగ్గరగా ఏడాదికి రు. 440 కోట్లు సంవత్సరానికి ఇచ్చాము. అలాగే 3,750 మంది కాజువల్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో కూడా చారిత్రాత్మక నిర్ణయం మేడమ్ రాజశేఖర్‌రెడ్డి గారు తప్ప ఇంక ఏ ముఖ్యమంత్రి కూడా ఆ నిర్ణయం చేయగలిగి వుంటారని నేనైతే అనుకోవడం లేదు, ఎందుకంటే యూనియన్స్‌కు కూడా నమ్మకం లేదు.

మ. 1.30

ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్.టి.సికి రు. 100కోట్ల రూపాయలు ఇచ్చి సపోర్టు చేసింది. సంవత్సరానికి ఆరు వందలకోట్ల రూపాయల దాకా రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు ఇవ్వబట్టే ఈ రోజు ఆర్.టి.సి తన సొంత కాళ్ల మీద నిలబడి లాభాలలో నడుస్తోంది. ఈ సంస్థకు గత సంవత్సరం దగ్గర దగ్గర రు. 42 కోట్ల రూపాయలు లాభం వచ్చింది. ఈ సంవత్సరం రు.185 కోట్ల రూపాయల దాకా లాభాలలోకి తీసుకువచ్చిన ఘనత డా. వై.యస్. రాజశేఖరరెడ్డి గారిదే. గౌరవ సభ్యులు సత్యనారాయణగారు అడుగుతున్నటు గా 2005 వ సంవత్సరంలో ఉన్నటువంటి రు.190 కోట్ల టాక్స్ బకాయిలను ఈక్విటీగా కన్వర్టు చెయ్యమని ప్రభుత్వ పరంగా కూడా ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేశాము. దానికి సంబంధించిన ఫైలు ముఖ్యమంత్రిగారి వద్ద పెండింగ్‌లో ఉన్నది. అంతకు ముందు ఉన్న టాక్స్ రు.500 కోట్ల రూపాయల దాకా ఉన్న పెనాల్టీ వేవర్ విషయం కూడా ముఖ్యమంత్రిగారి వద్ద పరిశీలనలో ఉన్నది. ఈ సంస్థను సంరక్షించాలనే ఉద్దేశ్యంతో రవాణా సంస్థకు ప్రభుత్వం సపోర్టు ఇచ్చిన ఘనత భారతదేశంలో ఏ ఇతర రాష్ట్రంలోనూ లేదు.

(శ్రీ నోముల నర్సింహయ్యగారు, శ్రీ గఫూర్ గారు లేచి నిలబడి తమకు బాక్సైట్ గనులపై మాట్లాడే అవకాశమిమ్మని డిప్యూడీ స్పీకర్‌గారిని కోరారు.)

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు : గఫూర్ గారు మధ్యలో మీరు రాకండి. మంత్రిగారు చెప్పేది సరిగా లేదు. కన్నా లక్ష్మీనారాయణగారు మీరు కాస్త శాంతంగా కూర్చోండి . ఏమనుకుంటున్నారు మీరు. పెద్దమనిషి అనుకుంటున్నారా?Afterall నువ్వు నా దగ్గర జనరల్ సెక్రటరీగా పని చేశావు.

( మైక్ కట్ చేశారు )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు కాసేపు వాదించుకుంటారా?

శీ ఎమ్. సత్యనారాయణ రావు: ఇప్పుడు మంత్రిగారు చెప్పినటువంటివి అన్నీ చేస్తున్నారు. కాదనడం లేదు. అయినప్పటికీ కూడా ఈ నాడు ఈ ఆర్‌టిసి సంస్థ రు. 1300 కోట్ల రూపాయలు అప్పుతో ఉన్నది. ఇవి తీర్చలేకపోతున్నాము. ఎవరడిగినా చాలా ఉదారంగా ముఖ్యమంత్రిగారు సహాయం చేస్తున్నారు. అందరికీ సహాయం చేస్తున్నప్పుడు ఇదికూడా బీద ప్రజానీకానికి సేవ చేసే సంస్థ కాబట్టి దీనిని కూడా మీరు దయతో కన్‌సిడర్ చెయ్యమని కోరుతున్నాను. ప్రభుత్వం వచ్చాక ఆర్‌టిసికి సహాయం చెయ్యలేదని నేనడంలేదు, కానీ ఈ సహాయం కూడా చెయ్యమని కోరుతున్నాను.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి : గఫూర్ గారు, నర్సింహయ్యగారు కొంచెం ఓపిక పట్టండి. వారికి సమాధానం చెప్పిన తరువాత తప్పకుండా మీ క్లారిఫికేషన్స్ కూడా వింటాము. మేడమ్ డిప్యూటీ స్పీకర్ గారు మీరు అవకాశం ఇవ్వాలని తరువాత మేము జవాబు చెప్పాలని కూడా కోరుకుంటున్నాము. సత్యనారాయణగారి విషయంలో మనకందరికీ ఒక్క పది నిముషాలు ఓపిక ఉండాలి. ఆయన చాలా సీనియర్ సభ్యుడు. ఆర్‌టిసి ని పూర్తిగా పట్టాలపైకి ఎక్కించాలన్నది ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క కృతనిశ్చయం . ఇందులో ఏ మాత్రం తేడా లేదు. గడచిన రెండు, మూడు సంవత్సరాలనుండి ఈ సంస్థకు మంచి మేలే చేశాము. కానీ పెద్దలు సత్యనారాయణ గారు ఇంకొక రు.1300 కోట్ల రూపాయలు అప్పులు ఉన్నాయి, వాటిని రైట్ ఆఫ్ చేసి, ఏదో విధంగా సంస్థను ఆదుకోమని అడుగుతున్నారు. సత్యనారాయణగారిని ఆర్‌టిసి సంస్థకు ఛైర్మన్ గా ఉండండి అని నేను పర్సనల్‌గా రిక్వెస్ట్ చేశాను. మీరు ఆ సంస్థకు సంబంధించిన విషయంలో బాగా అనుభవం ఉన్న వాళ్లు . సత్యనారాయణగారికున్న మంచి క్వాలిటీ ఏమిటంటే ఎక్కడైనా ఏదైనా ఒక సమస్య ఉందంటే దానిని కూలంకషంగా చర్చించి, చాలా డీప్‌గా వెళ్లే స్వభావం కలవారు. ఆయనకు ఆర్‌టిసి ఛైర్మన్ పదవి ఇంతకుముందు పదవులతో పోల్చుకుంటే చాలా చిన్నది కానీ ఆయనకు మొదటునుండి ఆ సంస్థ పట్ల ఆయనకు ప్రేమ ఎక్కువ. అంతకు ముందుకూడా ఆయనకు ఆర్‌టిసి ఛైర్మన్ గాచేసిన అనుభవం ఉంది. ఆర్‌టిసి కి సంబంధించిన ప్రయోజనాలను ఎక్కువగా కోరిన వ్యక్తులలో సత్యనారాయణగారు అగ్రగణ్యులు అని అందరూ అంటారు. అది దృష్టిలో పెట్టుకునే నేను మళ్లా ఆయనను ఆర్‌టిసి సంస్థకు ఛైర్మన్‌గా చెయ్యడం జరిగింది. ఉన్నట్టుండి రు.1300కోట్ల రూపాయలు అంత పెద్ద మొత్తాన్ని తీసివేయడం రాష్ట్రప్రభుత్వానికి కొంచెం ఇబ్బందిగా ఉంది. ఎస్.సి., ఎస్.టి., బి.సి కార్పొరేషన్ కు సంబంధించినఅప్పులైతే అందులో మెజారిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవి. అంటే 18 వందల కోట్ల రూపాయలుంటే అందులో రు.12, రు.13 వందల కోట్ల రూపాయలు కార్పొరేషన్ కు సంబంధించినవి. ఒకవేళ వాటిని రైట్ ఆఫ్ చేసినా రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే అవుట్

ఫ్లో ఉండదు, రాష్ట్ర ప్రభుత్వం కట్టవలసిన అవసరం ఉండదు. కానీ ఆర్‌టిసి సంస్థలకు సంబంధించివి మోస్ట్‌లీ బ్యాంకులకు సంబంధించిన అప్పులు. ఇప్పుడు ఈ అప్పులను లేకుండా చెయ్యాలంటే వాటిని రాష్ట్ర ప్రభుత్వం కట్టాలి. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కట్టేటువంటి పరిస్థితిలో లేదు. సత్యనారాయణగారు ఆర్‌టిసి ఛైర్మన్ గా ఉండగా ఎవ్వరినైనా ఇలాగే అంటారు. ఇవాళ మంత్రిగారినన్నారు రేపు నన్నైనా అంటారు అందులే ఏం తేడా లేదు. కానీ నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది ఆయన ఆ సంస్థకు ఛైర్మన్‌గా ఉన్నంత వరకు ఆర్‌టిసి కిఏ విధమైన ఇబ్బంది ఉండదు. ఆర్‌టిసి ప్రయోజనాలను కాపాడే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుందని హామీ ఇస్తున్నాను. మొత్తం రు.1300 కోట్లు తీసివెయ్యలేకపోయినా ఎక్కడెక్కడ ఏ విధమైన మేలు చెయ్యగలుగుతామో వాటిని తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఎట్టకేలకు మైక్ ఇచ్చినందుకు ధన్యవాదాలు. మా రోశయ్య గారు ఎందుకో మౌనవ్రతంలో ఉన్నారు. ఎందుకంటే ఆయనకు తెలుసు ఈ రోజు సంప్రదాయం మారింది. క్వశ్చన్ ఒకటే ఒకటి ముఖ్యమంత్రిగారు సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. మీ పారదర్శకతకు నిదర్శనం ఏమిటంటే విశాఖపట్టణం జిల్లాలో ప్రకటిత ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు అల్యూమినియం ఫ్యాక్టరీ ఏర్పాటు చెయ్యడానికి ప్రయివేటు రంగానికి చెందిన జిందాల్ కంపెనీకి, దుబాయికి చెందిన రస్ అల్ ఖైమా కంపెనీకి అనుమతి మంజూరు చేసిన విషయం వాస్తవమేనా అనేది ప్రశ్న . దానికి సమాధానం లేదండీ అని చెప్పారు. నేనదేమంటే అసలు ఈ ప్రశ్నకు సంబంధించి బాక్సైట్ కు సంబంధించి మైనింగ్ వాళ్లు చేసినా మైనింగ్ వాళ్లను అడ్డం పెట్టుకొని మిగతా వాళ్లు చేసినా ఎవరైతే ఏమయింది. మీరు తన్ని పడేస్తే ఏమైంది, పడేసి తన్నితే ఏమయింది?

మ.1.40

మైనింగ్ కార్పొరేషన్ మధ్యన ఆయన ఉన్నాడు. మేము అడిగేది ఏమంటే కనీసం సమాధానంలో ఆ మాట ఉండాలి కదా? మీ పారదర్శకత కు సంబంధించి చేప్పేదే వేరేకాదు. ముఖ్యమంత్రిగారు చాలా అంశాలు చెప్పారు, కొంత ఇవి ఉపయోగపడేవి అయినా, మా దగ్గర ఎప్పుడు చెబుతూ వుంటారు. ఊళ్లో ఇద్దరు తన్నుకొని ఆ ఊళ్లో ఉన్న పెద్ద మనుషుల పేర్లు అన్నీ బయట పెట్టారట, వారు అగ్రిమెంటు చేసి పోయినారు, మీరు చేస్తున్నారు అనేది కాదు ఇక్కడ సమస్య. ఈ బాక్సైట్‌కు సంబంధించి ఏ రకమైన అవస్థలు ఎదుర్కొంటున్నారో చెప్పడానికి వీలు లేనటువంటిది. ఇప్పుడు దేముడుగారు, రాజయ్యగారు చెప్పినారు అప్రకటిత కర్ఫ్యూలాగా పోలీసులు మొత్తం గ్రామాల మీద పడి వాళ్లు ఇష్టం వచ్చిన పద్ధతుల్లో వాళ్లు చేస్తున్నారనేది వాస్తవం కాదా? గిరిజన సలహా సంఘం ఏర్పాటు జరిగింది 2000 సంవత్సరంలో అంటున్నారు. అసలు గిరిజన సలహా సంఘాన్ని ఏర్పాటు చేసి ఏమైనా సమావేశం ఏర్పాటు చేశారా? రాజ్యాంగపరమైన , ఏజన్సీకి సంబంధించి కొన్ని హర్డిల్సు ఉన్నాయి. గ్రామ సభలను ఏర్పాటు చేశారా? గ్రామ సభలు ఏర్పాటు చేసే దానికోసం ఆ పని జరగలేదా? ఆల్ పార్టీస్‌ను అక్కడ కూర్చోపెట్టి మాట్లాడి వారికి ఏమి జరగకుండా చూస్తామని చెప్పి అన్నారు అది జరగ లేదు మరీ బాధాకరం ఏమంటే, మూడు కంపెనీలు వచ్చి వేల కోట్ల రూపాయలు పెట్టుబడిపెడుతున్నారని మంత్రిణిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. మా నవాబుది బోడిగుండు, నాది బోభగుండు అని కూర్చుంటే కాదు, ఈ రోజు గిరిజన ఏజన్సీలో విషజ్వరాలతో అల్లాడిపోతున్నారు. ఉపాధిలేక కాయలు, చెట్టు ఆకులు తినే పరిస్థితి, నాగరికతకు దూరంగా ఉన్న పరిస్థితి. వారి సంపద తీసుకునిపోయి 0.5 శాతం ఖర్చు పెడితే ఇది ఎంత కరెక్టు సర్? అడవిలో వేటాడి బయటకు తీసుకొని పోయి తింటున్నామని చెబితే, బయట కంపెనీ పెడుతున్నాము అంటే మాటికి నూరు శాతం వాళ్లకి రాజ్యాంగ

పరమైన హక్కులు సంక్రమించిన గిరిజనులకు అన్యాయం జరుగుతోంది. ఇవి అన్నీ మీరు ఒకసారి ఆలోచించండి. మేము బాక్సైట్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాము, గిరిజనుల హక్కులకు బాసటగా నిలపడతామని ఒరిస్సాలో మీ పార్టీ యువనేత రాహుల్ గాంధీగారు, పిల్లవాడైనా ప్రధాన కార్యదర్శిగా చెప్పినాడు. అక్కడ అడివిలో నిద్రచేసినాడు, పోరాటం చేస్తామన్నారు. మేము అనేది ఆల్ ఇండియా పార్టీ అయినా అక్కడ ఒక లైన్ వుంటుంది, ఇక్కడ మరొక లైన్ ఉండకూడదు కదా? అది గాక ఆల్ ఇండియా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శి చెప్పిన మాట ఏమి చేస్తారు? దీనికి ఏ రకంగా మీరు జవాబు చెప్పవలసిన అవసరం వుంది. అల్యూమినియం రేటు ఆ రోజు దానిని బట్టి నిర్ణయిస్తామని మంత్రిణిగారు చెప్పారు. ప్రయిసే బేసిక్‌గా తీసుకుంటారా? డిమాండ్ బేసిక్‌గా తీసుకుంటారా? మీ గనుల విభాగం నుంచి తెచ్చినటువంటి దానిని ఆ ముగ్గురే కొంటారని, ఇప్పుడు చూస్తున్నాము కదా ఐరన్‌ఓర్, మనది 10 శాతం, కర్నాటక 90 శాతం, మనకు కట్టే రాయల్టీ 27 రూపాయలు, 3 వేల రూపాయలు వస్తుంది, అది అంతా రావడంవల్ల మన రాష్ట్రానికి ప్రయోజనమే కదా? కాని అంతా మీ చేతుల్లో లేకపోవచ్చు , కర్నాటకకు 90 శాతం వుంది మనకు 10 శాతం వుంది, అది తెప్పించుకోవాలి కదా? దీనికి కూడా అదే పరిస్థితి ఏర్పడుతుంది కదా? ఏ బేస్ చేసుకొని మీరు దీని రేటు నిర్ణయిస్తారు? నిజానికి రుస్ అల్ ఖైమా, నిజంగానే గిరిజనుల అందరిని ఖైమాచేసే పరిస్థితి వుంది తప్ప గిరిజనులకు మేలు జరుగుతుంది అనుకుంటే, మేక, పులి రెండు మన ఇద్దరం ఏమి గొడవ చేయవద్దు అని సంధి చేసుకున్నట్టు వుంటుంది. ఒకరోజు పులికి అన్నం దొరకపోతే మేక క్రింద నీళ్లు త్రాగుతుంటే పులి పైన నీళ్లు త్రాగుతూ వుంది. నీ ఎంగిలి నేనేత్రాగాలనా అనిచెప్పి మేక మీద పడి కొట్టి తిన్నది అట, మీరు పెట్టినటువంటి ఈ బాక్సైట్ దుర్మార్గం , గిరిజనులను ఖచ్చితంగా నాశనం చేస్తుంది, నా కంటే ముందు ఉన్న రాఘవరెడ్డిగారు ఇక్కడ నుంచే డిమాండ్ చేసినాడు. ఆ రోజు ఏమి చెప్పినారు, గిరిజనులకు సంబంధించిన యాజమాన్యం, ప్రభుత్వం యాజమాన్యం క్రింద ఉండవలసిన పరిస్థితి ఉండాలని చెప్పి చెప్పినారు. దానిని వదిలి పెట్టి ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు రాముడుతోక కపివరండు ఇట్లు అనియె అని చెప్పేసి, రెండుకలిపి చెప్పినట్లుగా మీరు అప్పుడు చెప్పారు కదా, ఇప్పుడు వేరే చెబుతున్నారు అని చెప్పేపద్ధతుల్లో , ముఖ్యమంత్రిగారికి సలహాదారులు వెనుక నుంచి చెబుతున్నారు. అది వాస్తవం కాదా? మేము అప్పుడు చెప్పినా, ఇప్పుడు చెప్పినా గిరిజనులకు సంబంధించిన సంపద కొల్లగొట్టబడుతున్నది, గిరిజనుల హక్కులు నాశనం అవుతున్నాయి, రాజ్యాంగ పరమైన అన్ని రకాలుగా నష్టం జరుగుతున్నది. ఇవి చెప్పమని అంటే ముఖ్యమంత్రిగారు వికలాంగులు, వృద్ధులు, అన్ని కార్పొరేషన్ల గురించి చెప్పినారు. అది ఒక భాగం కాకపోతే నేను అనేది అసందర్భంగా ఇవి అన్నీ చెప్పినా దాని కంటే ఈ రోజు ప్రధాన ప్రతిపక్షం తప్పు చేసినా తప్పు చేయకపోయినా, వాళ్లది వాళ్లు మాట్లాడుతున్నారు, మీది మీరు మాట్లాడుతున్నారు. మేము సిద్ధంగా ఉన్నాము మావైపు నుంచి ఇవి అన్నీ చేసి పెడుతున్నాము అని చెప్పవలసిందిపోయి, మీరు ఎంతసేపు ఆత్మస్తుతి పరనింద అనే దానికి పోతే ప్రజలే అర్థం చేసుకుంటున్నారు. ఆ రకంగా ఇక్కడ ఉండడానికి వీలులేదని మేము చెబుతున్నాము. అది బెంగాల్, త్రిపుర అనేది కాదు. వాళ్ల గురించి ఇక్కడ అక్కరలేదు. మనం ఏమన్నా వాళ్లకి వకాల్తా చేయదల్చుకుంటే అక్కడికే పోండి, త్రిపురలో స్టంపింగ్ మెజారిటితో వచ్చింది. గిరిజనులు అన్ని సౌకర్యాలకు దూరం అవుతున్నారు. మీరు ఆల్ పార్టీ డెలిగేషన్‌లో ఆ గ్రామాలు సందర్శించలేదు, అసలు అవి భవిష్యత్తులో లేవు, గ్రామ సభలు లేవు. ఇది వదిలేసి పైపైన మేము అన్ని చేస్తున్నాము. మీకు పెద్ద రొట్టె చేయించి పెడుతున్నాము. ఆయన కంపెనీ వచ్చి దానిలో వచ్చే లాభాలలో 0.5 శాతం అంటే 20, 25, 30 కోట్ల రూపాయలతో ఇంత పొడుగు అవుతుంది అంటే, లక్షల కోట్ల రూపాయలు పెద్దలకా, 25, 30, 40 కోట్ల రూపాయలు గిరిజనులకా అంటే ఇది అత్యంత పెద్ద వాళ్లను పెద్దచేసి, గిరిజనులకు నాశనం చేసే విధంగా వుంది. కాబట్టి బాక్సైట్ విషయంలో దొంగలు, దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లుగా వుంది, గిరిజనులకు

అన్యాయం జరుగుతోంది. ఈ అంశాలను ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం వుంది అవునన్నా కాదన్నా టిఎసి మీంటింగ్స్ అయితే లేకుండా పోయినాయి. శాసన సభ అంటేనే ఒక్కటే ప్రశ్నతోటి ఇంతదాకా ఉన్నది. సాంప్రదాయం నిన్ననే రోశయ్యగారు చెప్పినారు. ఈ బాక్సైట్ విషయంలో గిరిజనులకు జరిగిన తీవ్రమైన అన్యాయం సిపిఎం పార్టీ ముందునుంచే పసిగడుతుంది. గిరిజనులను అన్నీ రకాలుగా ఇబ్బందులకు గురిచేసింది, నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని పదే, పదే చెప్పినా పట్టించుకోవడంలేదు. అందరికి ఇచ్చిన విధంగానే వాళ్లకి పెన్షన్సు ఇస్తున్నారు, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నారు. రుస్ అల్ఖైమాకు, జిందాల్కు మాత్రం వేల కోట్ల రూపాయలు ఇస్తున్నారు, ఇది ఏమి ప్రభుత్వం? ఇందిరమ్మ రాజ్యం అంటే వీళ్లకి వేల కోట్ల రూపాయలు, వాళ్లకి గింజలా, అందుకోసమా? గిరిజనులకు వచ్చేటటువంటి డబ్బులు, ప్రధానమైనటువంటివి, గిరిజన కార్పొరేషన్ ఉండాలి, గిరిజన పరిపాలనా సంస్థలు ఉండాలి తప్ప దీని మీద పై వారికి పెత్తనం ఇవ్వడం అత్యంత దయనీయమైన పరిస్థితి. ముఖ్యమంత్రిగారు చెప్పినా సరే, మీరు వెంటనే గ్రామ కమిటీలు వేయండి, ఆల్ పార్టీ మీటింగ్లు పెట్టండి. ఇవి ఏమి జరగకుండా పోలీసుల క్యాంపులు పెట్టినారు.ఈ బాక్సైట్ పేరుతోటి ముఖ్యంగా కర్ఫ్యూలాగా విధించి హింసలకు గురిచేస్తున్నారు. సిపిఎం పార్టీ ముందు నుంచి చెప్పింది. ఈ రోజు ఇంత సమయం అయినాసరే దీంట్లో క్లారిటి రాకపోయినందుకు సిపిఎం పార్టీ నిరసిస్తూ వాకౌట్ చేస్తుంది.

(సిపిఐ (ఎం) పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ జి.దేముడు: అధ్యక్షా, ఈ విషయం నా నియోజవర్గానికి సంబంధించినది. క్వశ్చన్ ఎలాగోఎలాగో పోయింది. బాక్సైట్ నా నియోజకవర్గంలో తవ్వుతున్నారు. ఈ ఇష్యూ మానివేసి అటు ప్రక్క ఇటు ప్రక్క , మీరు జి.ఒ.లు ఇచ్చారు, మీరు ఆర్డర్సు ఇచ్చారు, మీరు దోచుకున్నారు మీరు అంటే రెండు పార్టీల మధ్య గొడవ జరిగింది. అసలు విషయంలో పూర్తిగా గిరిజనులు ఏమి కోరుకుంటున్నారో ఆ సమాచారం రాలేదు. నా నియోజకవర్గంలో సిపిఐ పార్టీ ఎప్పటి నుంచో పోరాటం చేస్తుంది. సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం, కాంగ్రెస్, అన్ని పార్టీలు కూడా అక్కడ బాక్సైట్ త్రవ్వ వద్దు అని అక్కడ నిరంతరం ధర్నాలు చేస్తున్నారు. ఉద్యమాలు చేసిన వాళ్లపై పోలీసు బలగాలు.................................

మ. 1;50

అయితే ప్రత్యేకంగా సిపిఐ కార్యకర్తల మీద పోలీసులు ఏమో, నక్సలైట్లతో సంబంధం వుందని కేసులు పెడుతున్నారు. నేను తమ ద్వారా ముఖ్య మంత్రి గారిని అడుగుతున్నాను. అక్కడ బాక్సైట్ వెలికి తీయడం వల్ల 24 నదులు కనుమరుగైపోతాయని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. అక్కడ బాక్సైట్ వెలికి తీయడం వల్ల, మా జిల్లాకు త్రాగునీరు, సాగునీరు ఎవరికి ఉండదు. ఉద్యోగాల గురించి మాట్లాడుతూ, 200 ఉద్యోగాలకు ఎక్కడ ట్రైనింగ్ ఇస్తున్నారు? నాకు నియోజక వర్గం లేదా? గతంలో మీటింగ్లో కలెక్టరు గారిని అడిగాను. జిల్లా మంత్రి గారిని ఎక్కడ ట్రైనింగ్ ఇస్తున్నారని, నేను అడిగాను, కాని సమాధానం చెప్పలేదు. గిరిజనులకు ఏ ఉద్యోగాలు కల్పించడం లేదు. ముఖ్య మంత్రి గారు సుదీర్ఘంగా ప్రసంగంలో కూడా తప్పకుండా బ్రాస్కెట్ తవ్వకాలు చేస్తామని అన్నారు. అధ్యక్షా, నా నియోజక వర్గంలోని ప్రజలు కూడా బ్రాస్కెట్ తవ్వకాలు చేస్తామంటే ఒప్పుకోలేదు. అయినా సరే బాక్సైట్ తవ్వకాలు చేస్తామని ప్రభుత్వం తెలియజేసింది. గనుక, దానికి నిరసనంగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశార

శ్రీ కొణతాల రామకృష్ణః అధ్యక్షా, ఇదే కమ్యూనిస్టు పార్టీ నాయకులు గతంలో చాలా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. 1972వ సంవత్సరంలో బ్రహ్మానంద రెడ్డి గారు అనుకుంటా, అప్పుడు రష్యా నుంచి కంపెనీ రావడం, సర్వే చేయడం, అప్పుడు కూడా గిరిజన ప్రాంతంలో కెడి పేటలో పెట్టడానికి, ఇదే కమ్యూనిస్టు పార్టీ కావాలని పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. అందువల్ల వీళ్లు ఆందోళన అంటున్నారు. కావాలని ఆందోళన, కావద్దు అని ఆందోళన చేస్తున్నారా? అని స్పష్టం చేయవలసిన అవసరం వుంది. మొన్ననే భద్రాచలమునకు సంబంధించిన ఒక యంపి గారు, 2004వ సంవత్సరంలో అక్కడ బాక్సైట్ తవ్వకాలు కావాలని, అల్యూమినియం కర్మాగారము స్థాపించాలని, కేంద్ర ప్రభుత్వానికి ఒక ఉత్తరము వ్రాశారు. ఆ ఉత్తరము కూడా నా దగ్గర వుంది. ఆ ఉత్తరము కూడా మీకు పంపిస్తాను, చూడండి. అందువల్ల, ఇట్లా ద్వంద్వ ప్రమాణాలతో అక్కడ వున్న గిరిజనులకు భంగం కల్పించే కార్యక్రమం చేశారు. ఎంత కాలం వారిని అభివృద్ధికి దూరంగా ఉంచుతాము? వారికి కావల్సిన విద్య గాని, వైద్యం గాని, వారికి ఆదాయ మార్గాలు చూపించే అవసరం ప్రభుత్వం మీద వుంది. కాబట్టి అక్కడ నుంచి వచ్చిన ఖనిజ సంపదతో వచ్చిన ఆదాయంలో వారికి కూడా భాగం ఇవ్వాలి. వారు అభివృద్ధి చెందాలనేటువంటి ఆలోచనతోనే ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకున్నది. ఈ ఫ్యాక్టరీలు కూడా మైదాన ప్రాంతంలో పెడుతున్నాము. అంతేగాని, గిరిజన ప్రాంతంలో పెట్టడం లేదు. గిరిజన ప్రాంతంలో మాత్రం కేవలం ప్రభుత్వం రంగ సంస్థ మాత్రమే మైనింగ్ కార్యక్రమం చేస్తుంది. తప్పితే, అక్కడ ప్రైవేట్ వ్యక్తులకు ఏ మాత్రం సంబంధం లేదు. అంతేకాదు, ముఖ్య మంత్రి గారి చొరవతో, ఈ దేశంలోనే ఎక్కడ లేనటువంటి విధంగా అటవీ భూములను dwellers రెగ్యులరైజ్ చేసే చట్టాలు కూడా కేంద్ర ప్రభుత్వంలో అక్కడ రాజ్యాంగ సవరణ చేసి, సుమారుగా మన రాష్ట్రంలోనే 12 లక్షల ఎకరాలకు గిరిజనులకు అక్కడ వున్న అటవీ ప్రాంత భూములకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు, చట్ట సవరణ తీసుకొచ్చే కార్య క్రమాలు కూడా అవుతున్నాయి. మా జిల్లాలోనే 1,00000 నుంచి 1,50,000 ఎకరాలు గిరిజనులకు ఇచ్చే అవకాశం కలుగుతుంది. ఇన్ని రకాలుగా మేలు గిరిజనులకు జరుగుతుంటే, ఎందుకు వీళ్లు ఉలికిపాటు పడుతున్నారనేది అర్థం కావడం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇందులో ముఖ్య మంత్రి గారేమో, అసలు గ్రామాలకు పోవడం లేదన్నారు. అక్కడ వున్న ఒక మన్యం గ్రామం కూడా పోవడం లేదని మంత్రిగారు చెప్పారు. కాబట్టి ఈ రోజు ప్రభుత్వం, ఏ కంపెనీకి ఇవ్వడం లేదని అంటున్నారు. ప్రైవేట్ కంపెనీకి ఇస్తున్నారా లేదా అనేది సెకండ్ పార్ట్. ఈ రోజు కాగితం మీద ఏమి వుందని కాదు. అక్కడ గిరిజనుల సంస్కృతికి నష్టం జరుగతుందా లేదా? కల్చర్ దెబ్బతింటుందా లేదా? ఈ రోజు అక్కడ వున్న సీలేరు , శంబరి గతదితర నదులు, వాగులు దెబ్బతినే ప్రమాదం వున్నాదా లేదా? వన్య ప్రాణుల సంరకణ చట్టం, పర్యావరణ సంరక్షణ చట్టాలకు నష్టం కలిగిస్తుందా లేదా? సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సెంట్రల్ ఎంపవర్‌మెంట్ కమిటీ అనుమతులు వచ్చాయా? లేదా? ఇంతకు ముందు నర్సింహయ్య గారు చెప్పారు. వన్య ప్రాణులను సంరక్షించాలి. వాటిని చంపి తినకూడదని చట్టం వుంది. అయితే అడవిలోనే వన్య ప్రాణులను చంపి, వాటిని బయటికి తీసుకొని వచ్చి ఫ్రై చేసుకొని తింటమంటే చట్టం అంగీకరిస్తుందా? ఎంతవరకు చట్టంలో న్యాయం వుంది? మేము ఏపిఐడిసి ద్వారా ఈ రోజు మైనింగ్ చేస్తాము. ఫారెస్టు నుండి బయటికి తీసుకొని వెళ్లి అక్కడ మేము ఫ్యాక్టరీ పెట్టి, అక్కడ మేము అల్యూమినియం తయారు చేస్తామని చెప్పడం ఏదైతే వున్నదో, ఇది సరిగా దానికి వర్తిస్తుంది. నోరులేనటువంటి గిరిజనులు ఎవరైతే వున్నారో, వారికి అన్యాయం చేయడం నష్టం, ఇది గిరిజన ప్రాంతాలకు, గిరిజనులకు నష్టం కలిగేంచే చర్యలు తీసుకోకూడాదు. ఉదాహరణకు ఒరిస్సా రాష్ట్రంలో వున్న కాంగ్రెసు పార్టీ పెద్ద ఎత్తున ప్రభుత్వానికి

వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నది. అక్కడ వున్న గిరిజనులకు మద్దతు ప్రకటించారు. మద్దతు ప్రకటించడమే కాదు. ఈ రోజు కాంగ్రెసు పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ స్వయంగా వెళ్లి, ఆ గిరిజన ప్రాంతాలలో స్వయంగా రాత్రి బస చేసి, గిరిజన ప్రాంతాలలో ఖనిజాన్ని తవ్వడం ఏదయితే వ్యతిరేకిస్తున్నారో, ఆ గిరిజన ప్రాంతంలోకి వెళ్లి బస చేసి, వారికి తాము అండగా వున్నట్లుగా చెప్పారు. మీకు అన్యాయంగా ఏ ప్రభుత్వం చేయడానికి వీలు లేదు. మీ ఉద్యమానికి నేను మద్దతు ఇస్తున్నానని ప్రకటించారు రాహుల్ గాంధీ, ఈ రోజు ముఖ్య మంత్రి గారు దానికి పరస్పర విరుద్ధంగా, ఈ రాష్ట్రంలో ఎందుకు చేస్తున్నారో చెప్పవలసిన అవసరం వుంది? గిరిజనుల యొక్క మనోభావాలు ప్రకటించాలి. ఈ రోజు గిరిజనులకు సంబంధించిన సభను జరిపి వారి అంగీకారం తీసుకోవాలి. నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆ ప్రాంతంలో వున్న గిరిజనులకు సంబంధించి పూర్తి అభిప్రాయ సేకరణ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? వారి సంక్షేమం కావాలని అంటున్నారా? వద్దు అని అంటున్నారా? ఈ రోజు వారి ప్రజాభిప్రాయ సేకరణ చేయడం కోసం అఖిల పక్ష కమిటీ సమావేశం గాని, అవసరం అయితే ఓటింగ్ గాని జరపడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందా అని నేను అడుగుతున్నాను. ఈ రోజు బాక్సైట్ పరిశ్రమలకు గిరిజనుల అనుమతి తీసుకోవాలని, ఈ రోజు ఏపిఐడిసి గాని, ప్రైవేటు కంపెనీలు గాని ఖచ్చితంగా గిరిజనుల అనుమతి తీసుకోవాలి. నవంబర్ 21, 2007న హైదరాబాద్‌లో అంతర్జాతీయ అల్యూమినియం సదస్సు జరిగింది. ఆ సదస్సులో కేంద్ర మంత్రి సుబ్బిరామి రెడ్డి గారు స్టేట్‌మెంట్ చేశారు. మన్యంలో స్థానిక గిరిజనుల మనోభావాలను మేము గౌరవిస్తాము, వాళ్ల అనుమతి లేకుండా త్రవ్వకాలు ప్రారంభించమని, గిరిజన ప్రాంతంలో వున్న భూములలో మేము మైనింగ్ చేయమని, కేంద్ర మంత్రి సుబ్బిరామి రెడ్డి గారు ప్రకటించిన విషయం వాస్తవం కాదా? గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ప్రయత్నం చేస్తామని చెప్పిన విషయం వాస్తవం కాదా? ఆ రోజు కేంద్ర మంత్రి సుబ్బిరామి రెడ్డి గారు గిరిజనులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు, ఈ రోజు వన్య ప్రాణుల సంరక్షణ చట్టానికి వ్యతిరేకంగా, పర్యావరణ సంరక్షణ చట్టానికి వ్యతిరేకంగా, సుప్రీం కోర్టు ఎంఫోర్స్‌మెంట్ అనుమతులు ఇవ్వకుండానే, ఈ రోజు మీరు చేస్తున్న విషయం వాస్తవం కాదా? ఆ ప్రాంతంలో పూర్తిగా పోలీసు దిగ్బంధంలో పెట్టి, గిరిజన గ్రామాలలో పోలీసులను పెట్టి, గిరిజన ప్రజలను భయపెట్టించి, ఆ భూములను స్వాధీనం చేసుకుంటున్న విషయం వాస్తవం కాదా? ఈ రోజు గిరిజన గ్రామాలలో గ్రామ సభలు పెట్టి, గ్రామ సభల అనుమతి తీసుకున్నారా? లేదా? ఇది వాతావరణ కాలుష్యం కలిగిస్తుందా? లేదా? ఫారెస్టుకు సంబంధించిన చట్టాలను మీరు ఉల్లంఘిస్తున్నారా? లేదా? అధ్యక్షా, ఈ చట్టాలను రద్దు చేసి, మీరు చేయండి. ఈ రోజు గిరిజనుల సంక్షేమం కోసం 50 శాతం లాభం, 50 శాతం లాభం ఎక్కడ వస్తుంది? ఎప్పుడు 50 శాతం లాభం ఇస్తారు? వాళ్లకు పేపరుల మీద ఎప్పుడు చూపిస్తారు? గిరిజనులకు ఎప్పుడు 50 శాతం లాభం చేరుతుంది? ఇది పూర్తిగా పెట్టుబడి వర్గాలకు అనుకూలంగా, గిరిజన ప్రజలకు వ్యతిరేకంగా వున్న విధానం ఏదైతే వున్నదో, ఇది పూర్తిగా కేంద్ర, రాష్ట్రాలలో వున్న గిరిజనుల సంస్కృతి పరిరక్షించాలనేటువంటి, సుప్రీం కోర్టులో వున్న ఎమ్‌పవర్ కమిటీ ఏదైతే వున్నదో, ఆ కమిటీకి విరుద్ధంగా, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కాబట్టి, ఈ విధానానికి వ్యతిరేకంగా బిజెపి పార్టీ తరపున నేను నిరసన తెలిపి వాకౌట్ చేస్తున్నాను.

(బిజెపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

మ.2.00

శ్రీ ఎల్ రాజారావు (పాడేరు): అధ్యక్షా, బాక్సైట్ త్రవ్వకాలకు సంబంధించి, కొన్ని రాజ్యాంగ పరమైన అంశాలు ఉన్నాయి. బాక్సైట్ అడవులలో ఉంది. అడవులలో సహజసిద్ధమైన నీటి వనరులు ఉన్నాయి.

అడవులలో ఉన్న సహజ సిద్ధమైన నీటివనరుల నుంచి, సాగునీరు, త్రాగునీరు మైదాన ప్రాంతాలకు కూడా సరఫరా చేస్తున్నారు. బాక్సైట్ త్రవ్వకాల వలన సాగునీటికి, త్రాగునీటికి నష్టం కలిగే అవకాశం ఉందని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ తవ్వకాల వలన పర్యావరణపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయా? సహజంగా ఉండే నీటివనరులకు నష్టం కలుగుతుందా? బాక్సైట్ తవ్వకం వలన పర్యావరణ సమస్యలు ఎదురయితే దానివల్ల, వ్యవసాయానికి సంబంధించి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయా? ఇప్పటివరకు పర్యావరణానికి సంబంధించిన సర్వే ప్రభుత్వం చేయలేదు. వాటికి సంబంధించిన ఇబ్బందులు చెప్పలేదు. ప్రభుత్వం ఇప్పటివరకూ జరిపిన చర్చల సారాంశాన్ని పరిశీలించినట్లయితే, ప్రభుత్వం ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి బాక్సైట్ ఖనిజాలను, త్రవ్వకాల ద్వారా వెలికితీయాలనే ఆలోచనకు వచ్చినట్లు ఉంది. ఈ సమస్యలు ఇలా ఉంటే ప్రభుత్వ ఆధ్వర్యంలో కానీ, ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో కానీ, ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో గనుల త్రవ్వకాలకు సంబంధించి రాజ్యాంగం ఏం చెబుతోంది? విశాఖ జిల్లా అనంతగిరి మండలం నిమ్మలపాడు గనుల త్రవ్వకానికి సంబంధించి, సమతా కేసులో ప్రభుత్వాన్ని కూడా గిరిజనేతర వ్యక్తిగానే పరిగణించాలని సుప్రీంకోర్టు సూచించిందా? లేదా? దీనికి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన క్లారిఫికేషన్ ఇవ్వాలని నేను కోరుతున్నాను. సుప్రీంకోర్టు తీర్మానాన్ని ప్రభుత్వం పరిశీలించిందా? లేదా? షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గనుల త్రవ్వకానికి గిరిజన సలహా మండలి ఆమోదం అవసరం ఉందా? లేదా?

ఇదివరలో తెలుగుదేశం ప్రభుత్వం, ప్రైవేటు వ్యక్తుల ద్వారా నిమ్మలపాడు త్రవ్వకాలకు సంబంధించినటువంటి నిర్ణయాలు తీసుకొనే ముందు గిరిజన సలహా మండలి ఆమోదించి తీర్మానం చేసింది. దీనికి సంబంధించి సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని కూడా గిరిజనేతర వ్యక్తిగా పరిగణించాలని చెప్పినప్పుడు, ప్రభుత్వ ఆధ్వర్యంలో తవ్వకాలకు అనుమతి తీసుకోవలసిన అవసరం ఉంటుందా లేదా? క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. ఆ తర్వాత మైదాన ప్రాంతాలైన ట్రైబల్ ప్రాంతాలలో అభివృద్ధికి సంబంధించి, గనుల తవ్వకాలు చేస్తే వచ్చే ఆదాయంతో అభివృద్ధి చేస్తామంటున్నారు. మైదాన ప్రాంతాలలో వేలాది కోట్ల రూపాయిలు కేటాయించి, భారీ ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు. అక్కడ తవ్వినగనుల ద్వారా వచ్చిన ఆదాయంతో అక్కడ వేల కోట్లు కేటాయిస్తున్నారు. గనులు త్రవ్వితే కానీ గిరిజన ప్రాంతాల్లో నిధులు కేటాయించారా? అభివృద్ధి చేయరా? ఈ విషయాలను కూడా పరిశీలించి, అభివృద్ధి చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉద్యోగాలు ఇస్తామన్నారు. పేద ప్రజలు అడవి మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. రోజూ అడవి నుంచి కట్టెలు తెచ్చుకొని వాటినుండి వచ్చే ఆదాయంతో బ్రతుకుతున్నారు. చదువు రాని వారు గిరిజనులు. వారికి ఉద్యోగాలు ఇస్తారా? మైనింగ్ ఏ ప్రాంతాల్లో తవ్వకాలు చేస్తున్నారో ఆ ప్రాంతాలలో వారికే ఉద్యోగాలు ఇస్తారు. వీటి ద్వారా వచ్చే ఆదాయంతో అభివృద్ధిని చేస్తారు. కానీ ఈ గనుల తవ్వకాల మూలంగా ఆ ప్రాంతాలలో మాత్రమే నష్టం కాకుండా, మైదాన ప్రాంతాలకు, గిరిజన ప్రాంతాలకూ నష్టం జరుగుతుంది. దీని వలన నీటివనరులకు కూడా ఇబ్బందులు కలిగే ప్రమాదముంది. ఆ నష్టాన్ని ఏ విధంగా భర్తీ చేస్తారు? సాలీనా రూ.80 కోట్ల ఆదాయంలో రూ.21 కోట్లు కేటాయించామంటున్నారు. హెల్త్, రోడ్స్, ఎడ్యుకేషన్‌కు కూడా మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఖర్చు పెడతామంటున్నారు. మైనింగ్‌కు సంబంధించి మిగతా ప్రాంతాల్లో ఏం చేస్తారు? మిగతా ప్రాంతాలలో కూడా సర్వే జరపాలి. ఈ తవ్వకాల మూలంగా ఎదురయ్యే ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఏ మేరకు లాభ, నష్టాలు జరుగుతున్నాయి? ఆ లాభనష్టాలను అంచనా వేయకుండా, సర్వే జరగకుండా, ఈ నష్టాలను అంచనా వేయడానికి అవకాశం లేదు. కాబట్టి సమగ్రమైన సర్వే ముందు జరపండి. ఆ తర్వాత లాభనష్టాలను అంచనా వేయండి. ఆ తర్వాతే బాక్సైట్ తవ్వకాలు జరపాలి. గిరిజన సలహా మండలి ఆమోదం లేకుండా తవ్వకాలు జరపడానికి ప్రభుత్వానికి అధికారం లేదు. ప్రభుత్వం గిరిజన సలహా మండలి అమోదంతో

బాక్సైట్ తవ్వకాలు జరుపుతారా? లేక వారి ఆమోదం అవసరం లేకుండానే తవ్వకాలు జరుపుతారా? అనే విషయం కూడా అధికారులు క్లారిఫై చేయాలని కోరుతూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ. కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ బాక్సైట్ త్రవ్వకాల గురించి అనవసరమైన ఆరోపణలు, సబ్జెక్‌కు సంబంధించని విషయాలు మాట్లాడటమే కాకుండా, స్పీకర్ గారు సభను ఆర్డర్‌లో పెట్టడానికి ప్రయత్నించినప్పుడు, అనవసరమైన అలిగేషన్స్ చేయొద్దని చెప్పినప్పుడు వారు వివరించిన తీరూ, ముఖ్యమంత్రిగారు వారు మాట్లాడిన మాటలను రికార్డ్ ద్వారా వినడం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రిగారు ఇస్తున్న స్టేట్‌మెంట్ వలన వారు మాట్లాడిన మాటలు, ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ ద్వారా బయటపడతాయనే ఉద్దేశ్యంతో, పదే పదే అడ్డుకుంటూ వ్యవహరించిన తీరును నేను ఖండిస్తున్నాను. అఖిలపక్ష నాయకులతో ఓబులాపురం గనులను సందర్శించినప్పుడు, అన్ని పార్టీల వారూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అంగీకరించినా, తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యతిరేకించి, మధ్యలోనే కమిటీ నుంచి తిరిగి వచ్చి, తర్వాత మళ్లీ ఫైల్స్ గురించి, పట్టుబట్టి వారి ఆరోపణలను నిరూపించేందుకు కనీస ఆధారాలను కూడా చూపించలేకపోయారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి రావడం, ప్రధాన ప్రతిపక్షం జీర్ణించుకోలేకపోతోంది. ఈ రోజు సభలో ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిగారి ప్రసంగానికి పదే పదే అడ్డు తగలడాన్ని నేను ఖండిస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డిః అధ్యక్షా, ఇందాక నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాలలో అల్యూమినియం కంపెనీలు నిర్మిస్తున్నారా? అని ప్రశ్న వేస్తే, ప్రభుత్వం లేదని సమాధానం చెప్పడం జరిగిందని, సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. అల్యూమినియం ఫ్యాక్టరీ అరకు, పాడేరు ప్రాంతాలలో కాకుండా, విజయనగరం జిల్లాలోని శృంగవరపుకోట మండలంలో ఏర్పాటు చేయబోతున్నామనే విషయాన్ని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. సమతా కేస్‌లో, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారమే లీజ్‌ను మంజూరు చేయడం జరిగింది. ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకురావలని ఉదయం చాలాసార్లు ప్రయత్నం చేశాను. గత ప్రభుత్వం వారు ఈ గిరిజన చట్టాన్నే పూర్తిగా సవరణ చేసే ప్రయత్నం చేశారు. కానీ, మేము ఆ గిరిజన చట్టాన్ని గౌరవించి, ఆ చట్టానికి లోబడే, సుప్రీంకోర్టు తీర్పుకు లోబడే ఈ మైనింగ్ లీజ్‌లు ఇవ్వాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పటం జరిగింది. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ మీటింగ్‌లోనే ఆ రోజు తీర్మానం చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వొచ్చు, గిరిజనులకు ఇవ్వవలసిన అవసరం లేదు, ఈ ఏజెన్సీ ప్రాంతాలలోనే ఫ్యాక్టరీ పెట్టొచ్చని తీర్మానం చేశారు.

మ.2.10

కాని ఈ రోజు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలోని ప్రభుత్వం గిరిజనుల చట్టాన్ని అనుసరించి, చట్టానికి లోబడే ఈ మైనింగ్ లీజులు మంజూరు ఇవ్వడం జరిగింది. మైనింగ్ చేయడం వల్ల అక్కడ ఉన్న నదులకు గాని, గిరిజనులకు గాని ఇబ్బందులు వస్తాయని గౌ.సభ్యులు ఇంతకు ముందు చెప్పారు. ఇంతకు ముందు కూడా దీని గురించి సభ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. బాక్సైట్ నిల్వలు దాదాపు 600 నుండి 800 అడుగుల ఎత్తులో గల కొండలపైన ఉంటాయి. నదులు కింద ఉంటాయి. ఈ కొండ ప్రాంతాల్లో కూడా 15 నుండి 45 అడుగుల మందాన మాత్రమే ఈ బాక్సైట్ నిక్షేపాలు విస్తరించి ఉంటాయి. ఈ 15 నుండి 45 అడుగుల మందాన ఉన్న నిల్వలను బయటకు తీసిన తర్వాత, మళ్లీ

అక్కడ మనం అడవుల్ని, గ్రీనరీని డెవలప్ చేసుకోవచ్చు. కాబట్టి దీని వల్ల గిరిజనులకు, గిరిజన ప్రాంతాలకు ఎలాంటి హాని జరగదని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి మైనింగ్ లీజ్ అలాట్ చేయడం జరిగింది. ఈ మైనింగ్ లీజ్ వచ్చిన తరువాత, కేంద్ర ప్రభుత్వం నుండి ఇంకా పర్యావరణ అనుమతి రావాలి. అటవీ శాఖ అనుమతి రావాలి. కాబట్టి ఈ అనుమతులన్నీ వచ్చిన తరువాత మైనింగ్ ప్రారంభించడం జరుగుతుంది. ఇప్పుడే మైనింగ్ లీజు అనుమతి వచ్చింది. అసలు మైనింగ్ అక్కడ ఇంకా మొదలే పెట్టలేదు. కాని అక్కడ ఉన్న గిరిజనులను వేధిస్తున్నట్లుగా, పోలీసు సెక్యూరిటీ పెట్టినట్లుగా చెప్పడం అవాస్తవం. ఇంకా రెండు అనుమతుల కోసం వేచి చూస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం నుండి రావలసి ఉంది. అవి వచ్చిన వెంటనే మైనింగ్ లీజు ప్రారంభించడం జరుగుతుందని తమరి ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు విషయాలు చెప్పారు. అయితే ఇంతకు ముందు కొంత మంది గౌ.సభ్యులు రాహుల్ గాంధీగారి ప్రస్తావన తెచ్చారు. రాహుల్ గాంధీగారు ఒరిస్సాలో జరుపుతున్న బాక్సైట్ ఖనిజ త్రవ్వకాలకు సంబంధించి అక్కడి గిరిజనులకు అండగా నిలబడతానని చెపుతుంటే, ఇక్కడ మీరు ఏమిటి బాక్సైట్ త్రవ్వకాలు జరుపుతున్నారు, ఇదెక్కడి న్యాయమని అనడం జరిగింది. ఒరిస్సాలో మైనింగ్ చేస్తున్నది ప్రయివేట్ కంపెనీలు. మన రాష్ట్రంలో 1 / 70 చట్టం ఉంది. ఒరిస్సాలో అటువంటి చట్టం లేదు. అక్కడ వేదాంతం అనే ప్రయివేటు కంపెనీ ద్వారా మైనింగ్ జరుగుతోంది. ఆ ప్రయివేటు కంపెనీ గిరిజనులకు సంబంధించి రక్షణలోనూ, పర్యావరణానికి సంబంధించి రక్షణలోనూ తగు విధమైన వెల్ఫేర్ యాక్టివిటీస్ చేపట్టలేదు, తగు విధమైన జాగ్రత్తలు తీసుకోలేదని అక్కడి కంప్లయింట్. దానికి సంబంధించి రాహుల్ గాంధీగారు అక్కడి గిరిజనులకు అండగా నిలబడతానని, పోరాడుతానని చెప్పారు కాంగ్రెస్ పార్టీ తరఫున. There is nothing wrong in it. ఇక్కడ అటువంటి పరిస్థితులు ఏ ఒక్క రోజు కూడా తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ రాష్ట్రంలో 1 / 70 చట్టం ఉంది, దాని ప్రకారం గిరిజనులైనా చేయాలి, ప్రభుత్వం అయినా చేయాలి, లేకపోతే ప్రభుత్వ రంగ సంస్థలైనా చేయాలి. ఆ విధమైన చట్టం ఉంది కాబట్టి, ఆ చట్టాన్ని సవరించడానికి ఇంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేసింది. వారి ప్రయత్నం మేరకు అప్పటి ప్రభుత్వం ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్‌లో తీర్మానం పాస్ చేయించింది. అయితే చివరకు చట్టాన్ని సవరించేంత దూరం రాలేదు కాని ప్రయత్నం అయితే జరిగిందని మనవి చేస్తున్నాను. ఇంతలో ప్రభుత్వం మారింది కాబట్టి చట్టం సవరించబడలేదు. అంతకు ముందు ఉన్న చట్టం సవరించకుండానే ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి ఇది ఇవ్వకుండా, ప్రభుత్వ సంస్థ అయిన ఎ.పి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మటుకే మైనింగ్ చేస్తే ఏ ఒక్క చోట కూడా ఎవరికీ ఇబ్బంది ఉండకుండా ఉంటుందనే ఆలోచనను ఈ ప్రభుత్వం చేసింది.

అధ్యక్షా, కమ్యూనిస్టు సోదరులు ఇక్కడ పరిశ్రమ రాకూడదనే పద్ధతుల్లో ఇవ్వాళ మాట్లాడుతున్నారు. వారే ఇదే హౌజ్‌లో , ఇంతకు ముందు రామకృష్ణుడుగారు చెప్పారు 1972వ సం.లో స్థానికంగా ఉద్యమాలు చేశారు ఇక్కడ బాక్సైట్ పరిశ్రమ రావాలని, అల్యూమినియం నిక్షేపాలు వెలికితీయాలని చెప్పి. ఆయా ప్రాంతాల్లో గడిచిన మూడు, నాలుగు దశాబ్దాల్లో జరిగిన ఉద్యమాల గురించి చెప్పారు. 1994వ సం.లో ఇదే హౌజ్‌లో కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఎమ్.ఎల్.ఏ.లు దేశిని చినమల్లయ్య, *విఠల్‌రెడ్డిగారు ఎల్.ఏ.క్యూ కు సంబంధించిన* చర్చలో పాల్గొన్నారు. ఆ ప్రశ్నలు కూడా ఎలా ఉన్నాయి అంటే, “అరకు వ్యాలీలో రూ.2400 కోట్ల వ్యయంతో రెండు అల్యూమినియం ఫ్యాక్టరీలు నెలకొల్పుతున్న విషయం నిజమేనా? వాటిని ఎప్పుడు

ప్రారంభించడం జరుగుతుంది? సదరు ఫ్యాక్టరీలను ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతారా, ప్రయివేటు రంగంలోనా? " అంటే, వాళ్లు కూడా తొందరంగా ఈ ఫ్యాక్టరీని నెలకొల్పండి, వీలైనంత వరకు ప్రభుత్వ రంగంలోనే నెలకొల్పండి అని చెప్పారు. అంటే అప్పటి నుండి కూడా వారు ప్రయత్నం చేస్తూ వచ్చారు. అట్లాగే, 1999వ సంవత్సరంలో ఇప్పుడు గఫూర్‌గారు ఇదేదో తప్పు జరిగిపోతున్నట్లుగా మాట్లాడారే,ఆ గఫూర్‌గారి పేరుతోనే ఇదే హౌజ్‌లో మరో ప్రశ్న వచ్చింది. సిపిఎం పార్టీకి చెందిన ఎం.ఏ.గఫూర్, ఎన్. రాఘువరెడ్డి, పాటూరి రామయ్య, సిహెచ్.రాజిరెడ్డి, కె.రాములు అనే శాసనసభ్యులు ఆ ప్రశ్న వేశారు. అది కూడా ఎట్లా ఉందంటే, " మన రాష్ట్రంలో అల్యూమినియం ఖనిజ నిక్షేపాలు భారీగా ఉన్నట్లుగా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అయితే వాటి వివరాలేమిటి? అల్యూమినియం పరిశ్రమ స్థాపించేందుకు ఏదైనా ప్రయివేటు, ప్రభుత్వ కంపెనిలు ఆసక్తి కనబరిచాయా? అయితే వాటి వివరాలేమిటి? వాటిలో ఏ కంపెనీకీ ఆమోదం తెలపకపోవడానికి కారణాలేమిటి? రాష్ట్రంలో లభ్యంగా ఉన్న ఖనిజ నిక్షేపాలు వెలికితీసేందుకు తీసుకున్న చర్యలేమిటి? పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం ఇదివరకేతీసుకున్న మరియు తీసుకోదలచిన చర్యలేమిటి? "అని అడిగారు. అంటే మొత్తం మీద both the Communist parties expressed their concern. ఎంత తొందరగా ఇక్కడ ఫ్యాక్టరీ పెడితే అంత మంచిది అనే పద్ధతిలో ఇక్కడ మాట్లాడుతూ వచ్చారు, బయట మాట్లాడుతూ వచ్చారు. అదేమిటో నాకు తెలియదు, ఇప్పుడు ప్రభుత్వ రంగ సంస్థ ట్రైబల్ ఏరియాలో మైనింగ్ చేసే ఏర్పాటు చేస్తున్నది అంటే దీనికి అభ్యంతరం పెడుతున్నారు. అక్కడ 24 నదులున్నాయంట. మరి అన్ని నదులు ఎక్కడ నుండి వచ్చాయో నాకైతే తెలియదు. బ్రాహ్మణి స్టీల్స్ సైట్ దగ్గర సరస్సులు ఉన్నట్లుగానే ఉంటాయి.

తర్వాత, సమతా జడ్జిమెంట్ గురించి ఏదో చెప్పారు అధ్యక్షా. ప్రభుత్వానికి సంబంధించిన నిర్ణయాలన్నీ సమతా జడ్జిమెంట్‌కు లోబడే, సమతా జడ్జిమెంటు యొక్క పూర్వాపరాల్ని పూర్తిగా చూసిన తర్వాతనే చేయడం జరుగుతోంది. గవర్నమెంట్ కంపెనీ మైనింగ్ చేస్తున్నది కాబట్టి ఏ ఒక్క చోట కూడా తాగునీటికి కాని, పర్యావరణానికి గాని, వ్యవసాయానికి కాని ఏ విధమైన ఇబ్బంది లేకుండా ప్రయత్నం చేస్తున్నాము. గవర్నమెంట్ కంపెనీ ఎపిఎండిసి మటుకు ట్రైబల్ ఏరియాలో మైనింగ్ చేస్తుంది. మైనింగ్‌లో వచ్చిన ఓర్‌ను బయట ఫ్యాక్టరీలను పెట్టుకున్న వారికి సప్లయ్ చేసే అగ్రిమెంట్ ఉంటుంది. ఇక్కడ ఆల్ ఖైమా వచ్చి ట్రైబల్స్‌ను ఖైమా చేస్తోందని ప్రతిపక్ష సభ్యులు వ్యాఖ్యానించారు. ఆల్ ఖైమా అసలు ఇక్కడకు వచ్చే సమస్యనే లేదు. ట్రైబల్ ఏరియాలోకి ఆల్ ఖైమా సంస్థ వచ్చే స్కోపే లేదు. ఆల్ ఖైమా అనే కంపెనీ ఫ్యాక్టరీ పెట్టుకుంటే, ఆ ఫ్యాక్టరీకి ఓర్‌ను సప్లయ్ చేస్తుంది. That factory is located outside the Tribal area. కాబట్టి ఏ విధంగానూ ట్రైబల్స్‌కు ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మీద ఉంది. ఈ కార్పొరేషన్ నూటికి నూరు పాళ్లు గవర్నమెంట్ స్వంత సంస్థ. అధ్యక్షా, ఇంకా వేరే వాళ్లు ఎవరు వచ్చినా రమ్మనమని చెపుతున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెందిన NALCO (నాల్కో) తో మాట్లాడుతున్నాము. అది అల్యూమినియం ఉత్పత్తి చేసే సంస్థ. కాబట్టి నాల్కోను మీరు కూడా ఒక కంపెనీని పెట్టమని అడుగుతున్నాము.

అధ్యక్షా, ఏ ఒక్క చోట కూడా ఏ చిన్న *పొరపాటు కూడ జరగదని, ట్రైబల్స్ యొక్క సర్వతోముఖమైన అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలియచేస్తున్నాను. ఎపిఎండిసి ట్రైబల్ ఏరియాలో మైనింగ్ చేస్తే, ట్రైబల్ ఏరియాలో ఫ్యాక్టరీలు పెడితే, ట్రైబల్స్‌కు* మంచి ఉద్యోగావకాశాలు వస్తాయని, వారి యొక్క ఆర్థిక, సామాజిక, సాంఘిక ప్రగతి జరుగుతుందని భావిస్తున్నాము. అటువంటి ప్రయత్నమే ప్రభుత్వం చేస్తోంది. దాన్ని అందరూ అభినందించే ప్రయత్నం చేస్తే మంచిది. ఒకవేళ ప్రతిపక్షాలు కాబట్టి మేము అభినందించమంటే, కనీసం

ఊరుకోండి. మేము చేసే మంచి పని చూసైనా ఊరికే ఉండాలని మనవి చేస్తున్నాను. అక్కడి ట్రైబల్స్ by and large are welcoming. కాని రాజకీయ పార్టీలు వారికి సంబంధించిన రాజకీయ ఉనికి కోసం వ్యతిరేకిస్తున్నారు. నేనంటున్నాను ట్రైబల్స్‌కు ఏ విధమైన సమస్య అయినా ఉంటే మా దృష్టికి తీసుకుని రండి, I will assure every Member here that the A.P.Mining Development Corporation which is doing the mining ఎంత ఖర్చు అయినా సరే, అక్కడ ఇంత *పర్యావరణానికి సంబంధించిన* ఏ చిన్న ఇబ్బంది కాని, వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బంది కాని, లేదూ మంచి నీళ్లకు సంబంధించిన ఇబ్బంది గాని, నదుల నీటి ప్రవాహానికి సంబంధించిన సమస్య గాని ఏ ఒక్క ఇబ్బంది రానీయకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది, ఎ.పి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ది.

(అధికారపక్ష సభ్యుల నుండి హర్షాతిరేకం )

మ . 2 . 20

ఎంత ఖర్చయినా కూడా గవర్నమెంట్‌కు నష్టం రానే రాదు . మినరల్ వెలికితీతకు సంబంధించిన ఖర్చు దానికి వచ్చే లాభాల నుండి గవర్నమెంట్ భరిస్తుంది . ఇటువంటి సమస్యలు ఎక్కడ వచ్చినా కూడా దానిని తీర్చడానికి గవర్నమెంట్ ఎండిసి ద్వారానే ఖర్చు చేయించడం జరుగుతుంది . దానికి సంబంధించి ఖర్చు ఫ్యాక్టరీ భరిస్తుంది . మినరల్ వెలికితీతకు సంబంధించిన ఖర్చు దానికి వచ్చే లాభాలు గవర్నమెంట్ కంపెనీ తీసుకుని ఆ రేటుకు ఫ్యాక్టరీకి ఇస్తుంది కాబట్టి గవర్నమెంట్‌కు ఏ విధమైన ఇబ్బంది లేదు . గవర్నమెంట్ స్వంత ఖర్చుతో కాకుండా, ఎపిఎండిసి స్వంత ఖర్చుతో కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, I assure the MLAs especially the Tribal MLAs that we will do everything possible to see that the interests of Tribals will be protected . ఏ ఒక్కచోట ఇబ్బంది లేకుండా చూచే బాధ్యత మాది, ప్రభుత్వానిది, గవర్నమెంట్ కంపెనీది అని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

MADAM DEPUTY SPEAKER : The House is adjourned to meet again at 8.30 am tomorrow the 14th March, 2008.

(The House then adjourned at 2.22 pm to meet again at 8.30 am on thursday, the 14th March, 2008.)